ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారము, 16 ఆగష్టు, 2000

-- వాల్యూం --IV నంబరు --5

శకసంవత్సరము - 1922, శ్రావణం - 25

WEDNESDAY, THE 16TH AUGUST, 2000

-- VOL -- IV NO. --5

25 - Shravan, 1922 - S.E.


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# అధికార నివేదిక

( మూడవ సమావేశము ః ఐదవ రోజు )

బుధవారము, 16 ఆగస్టు, 2000

సభ ఉ. 8.30 గం .లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. ప్రకటన
   సభా కార్యక్రమ సలహా సమితి నిర్ణయాల గురించి
3. సభాసమక్షంలో ఉంచిన పత్రము
4. చర్చ
   రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి రంగం సంబంధిత అంశాల గురించి

( కొనసాగింపు )

------

## సభా కార్యక్రమము

( Hon'ble Members from Telugu Desam, Congress and BJP Parties were on their legs and started repeatedly requesting the Hon'ble Speaker to allow the Notices given by them for Privilege Motions)

శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట్) ః మేడమ్ స్పీకర్, మొన్న 14 వ తేదీన మన అసెంబ్లీ ప్రిమిసెస్‌లో మాక్ అసింబ్లీ అని, అసెంబ్లీకి వ్యతిరేకంగా పెట్టి డెరొగేటరీ డిమాండ్, స్పీకర్‌గారికి మోటివ్ యాట్రిబ్యూట్ చేస్తూ మాట్లాడారు . దానిపైన నేను ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను . అదేవిధంగా ఇంకొక ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను . 14వ తేదీన శ్రీ వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి డైరెక్టుగా స్పీకరుగారిని బ్లాక్‌మెయిల్ చేస్తూ మాట్లాడారు . ఇది సరైనది కాదు దీనిమీద మాట్లాడేందుకు మీరు పర్మిట్ చేయాలి .

( అంతరాయం )

మేడమ్, బయటగానీ, లోపల గానీ  అసెంబ్లీ అనేది  ఒక సంస్థ .  డెమొక్రటిక్ సిస్టంలో స్పీకర్ అనేది ఒక సంస్థ   .  మనం జుడీషియల్ సిస్టంలో గానీ, స్పీకర్ సిస్టంను గానీ  క్వశ్చన్ చేయడానికి గానీ, డెరొగేటరీ సిస్టంగా మాట్లాడడానికి గానీ  వీలులేదు   . ఇది డెమొక్రసీకి వ్యతిరేకం అని మనవిచేస్తున్నాను .

## ప్రకటన

## సభా కార్యక్రమ సలహా సమితి నిర్ణయాల గురించి

MADAM SPEAKER : I have an announcement to make. Let me read it first.

I am to announce to the House that the Business Advisory Committee in its meeting held on 14-8-2000 decided to discuss XI Finance Commission Recommendations at the evening sitting at 4-30 PM on Thursday, the 17th August 2000.

Consequent on merger of Demand No. XXVIII – Relief and Rehabilitation with Demand No.V - Revenue and Distrisct Administration and creation of 3 new demands for grants for 1) School Education 2) Higher Education and 3) Sports, Arts and Culture, it was decided that these Demands be discussed and voted on the dates mentioned against them.

| | | |
|---|---|---|
| 24-8-2000 | V - | REVENUE AND DIST. ADMINISTRATION |
| (Thursday) | VI - | STAMPS AND REGISTRATION |
| | VII - | EXCISE ADMINISTRATION |
| | VIII - | COMMERCIAL TAXES ADMINISTRATION |
| | XXIX - | RELIEF ON ACCOUNT OF NATURAL CALAMITIES |
| 25-8-2000 (Friday) | XXX - | ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS |
| | XLVI - | SURVEYS AND STATISTICS |

PRIVATE MEMBERS' BUSINESS - LAST 2 HOURS ON FRIDAY.

| | | |
|---|---|---|
| 5-9-2000 | XVIII - | SCHOOL EDUCATION |
| (TUESDAY) | XXVIII - | HIGHER EDUCATION |
| | XIX - | TECHNICAL EDUCATION |
| 6-9-2000 (WEDNESDAY) | LIV - | SPORTS, ARTS AND CULTURE |

All Papers, as posted in the Agenda, are deemed to have been laid on the Table of the House.

## సభాసమక్షంలో ఉంచిన పత్రము

A copy of the 8th Annual Report of A.P. Urban Development and Housing Corporation for the year 1996-97, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956.

# సభా కార్యక్రమము

(కొనసాగింపు)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి ః ఏమి జరిగిందో చెప్పనివ్వండి మేడం .

DR. M.V. MYSOORA REDDY ; Madam, I am on a Point of Order. What about my Privilege Motion ?.

శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డి ః మేడమ్, నేను ప్రివిలేజ్ మోషన్ఇచ్చాను .

MADAM SPEAKER : All the Privilege Motions are under my examination. First, all of you, please resume your seats.

.

శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డి ః మేడమ్, స్పీకర్‌కు, ఛైర్‌కు రెస్పెక్ట్ లేకుండా ఉంది . స్పీకర్‌ను బ్లాక్‌మెయిల్ చేయడం సరైనది కాదు దాని గురించి ప్రివిలేజ్ మోషన్ యాక్సెప్ట్ చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను .

( అంతరాయం )

MADAM SPEAKER : Please resume your seats.

శ్రీ ఇ. దయాకర రావు (వరదన్నపేట్) ః అసెంబ్లీలో స్పీకర్‌స్థానాన్ని కించపరిచే విధంగా . . .

( తెలుగుదేశం పార్టీసభ్యులు తమస్థానాల నుండి లేచి నిలబడి అభ్యంతరం చెప్పసాగారు )

డా. పి. శంకర రావు (షాద్‌నగర్) ః మేఢమ్ వారు సభను సజావుగా నడవనివ్వడంలేదు . వాళ్లను సస్పెండ్ చేయండి

.

( అంతరాయం)

మేడమ్ స్పీకర్ ః దయచేసి కూర్చోం డి . ప్లీజ్ ...

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ (డోర్నకల్)ః వాళ్లందరినీ సస్పెండ్ చేయండి మేడమ్.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : మేము ప్రివిలేజ్ మోషన్ ఇచ్చినదాని గురించి చెప్పండి మేడమ్.

MADAM SPEAKER : All the Privilege Motions are under my examination. Let me look into them.

ఉ.8.40

(తెలుగు దేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

నేను ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను, దాని గురించి మాట్లాడతాను.

(Interruptions)

MADAM SPEAKER: Dr.Ravindranath Garu, please continue your speech.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : నేను ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను

MADAM SPEAKER: It is under my examination, please resume your seat.

DR.M.V.MYSOORA REDDY: Madam Speaker, I am on a point of Order.

(తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం)

(కాంగ్రెస్ సభ్యులు డా. పి.శంకర రావు, శ్రీ జక్కంపూడి రామ్‌మోహనరావు లేచి నిలుచున్నారు)

మేడమ్ స్పీకర్ : మీరు నోటీసు ఇవ్వలేదు, దయచేసి కూర్చోండి.

డా. పి.శంకర రావు : అధ్యక్షా, గవర్నమెంట్ విప్‌లు సభను నడపడానికి వున్నారా, గొడవ చేయడానికి వున్నారా?

(తీవ్ర అంతరాయం)

శ్రీ ఇ.దయాకర రావు : మేడమ్, వారు స్పీకర్‌నే అవమానించారు

శ్రీ జక్కంపూడి రామ్‌మోహన రావు : అయ్యా, క్లింటన్ వచ్చినపుడు మీరు స్పీకర్‌కు ఎంత మర్యాద ఇచ్చారో అందరికీ తెలుసు. మేము ప్రజా హక్కుల గురించి పోరాడుతున్నాము.

శ్రీ ఆర్.వెంకట రెడ్డి : మేడమ్, కరెంట్ బిల్లులు చూసి, ఆత్మహత్యలు చేసుకున్నారు, ఈ దిన పత్రికను చూడండి.

MADAM SPEAKER: Please resume your seats. I am not allowing anybody.

(తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ డి.ఎస్. రె ్యనాయక్ ః కరెంట్ బిల్ షాక్‌తో గుండె పోటు వచ్చి అనేక మంది ఈ రాష్ట్రంలో చనిపోతున్నారు. దయచేసి మీరు మా రెస్క్యూకి రండి.

DR.M.V.MYSOORA REDDY: Madam Speaker, I am on a Point of Order.

MADAM SPEAKER: Tell me, under which rule, you want to raise the issue.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః రూల్ 148 క్రింద నేను మీకు ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను.

Madam Rule 148 says " A Member may with the consent of the Speaker raise the question involving Breach of Privilage.‘‘

నేను మీ పర్మిషన్ అడుగుతున్నాను మేడమ్, తప్పేమీ అనడం లేదు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ ః మీరు కూర్చోండి

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః మాట్లాడకుండానే కూర్చోండంటే ఎట్లా? మీరు శాంత స్వభావులుగా వుండాలి, మా రెస్క్యూకి రావాలి. నేను చెప్పకుండానే మీరు కోపపడితే ఎట్లా? మీరు ఉగ్రమూర్తి అయితే మేము తాళలేము.

మేడమ్ స్పీకర్ ః మైసూరా రెడ్డిగారూ, నాకు ఎవరిపైనా కోపం లేదు. దయచేసి కూర్చోండి.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః నేను ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాను, మీరు పర్మిషన్ ఇవ్వకుండా ఇంకొక రూల్ కోట్ చేస్తున్నారు.

మేడమ్ స్పీకర్ ః నన్ను దయచేసి చెప్పనివ్వండి. డా. ఎం.వి.మైసూరా రెడ్డి, డా. కె.లక్ష్మణ్ , శ్రీ గద్దె బాబూరావు, శ్రీమతి బి.శోభా నాగిరెడ్డి, డా. ఆర్.రవీంద్రనాథ్ రెడ్డి, ప్రివిలేజ్ నోటీసులను ఇవ్వడం జరిగింది. I will examine them.

DR.M.V.MYSOORA REDDY: Madam, please allow me. I am on a Point of Order.

ఉ.8..50

శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డి ః– ఈ అసెంబ్లీలో జరిగే ప్రొసీడింగ్సులో స్పీకరు గారు తీసుకున్న నిర్ణయాన్ని ఈవెన్ సుప్రీం కోర్టు కూడా ఇంటర్‌ఫియర్ కాకూడదని నారమ్స్ వున్నాయి . ఇక్కడ జరిగే చర్చల విషయంలో స్పీకరుగారు తీసుకున్న నిర్ణయాలను క్వశ్చన్ చేయడానికి అధికారం ఎవరికి లేదు డెమక్రటిక్ సిస్టమ్‌లో మన సంస్థను నాశనం చేయవద్దని గౌరవ సభ్యులకు చెప్పాలి . దీనికి ప్రి విలెజ్ మూవ్ చేయవలసిన అవసరం ఎంతై నా వుంది . దాని మీద చెప్పకుండా, మా ఇష్యూ మీద మాట్లాడకుండా యూ హౌసును -- అక్కడ వుండె స్పీకరు స్థానానికి గౌరవం లేకుండా మనం మాట్లాడింది ఎందుకండి? కాబట్టే, దాని గురించి చెప్పండి? ..

SRI Y.RAMAKRISHNUDU: I have a point of submission. ఈరోజు మూడు ప్రివిలెజ్ నోటిసెస్ వచ్చాయి . టోటల్‌గా నాలుగు వచ్చాయి . వాటిని తమరు చదివారు . రెండు ట్రెజరిస్ బెంచి తరఫున వచ్చాయి . శ్రీ రాజశేఖరరెడ్డిగారి మీద, శ్రీ ఎం వి . మైసూరారెడ్డిగారి మీద మూడు నోటీసులు వచ్చాయి . శ్రీ ఇంద్ర సేనారెడ్డిగారు, బిజెపి . శాసనసభ్యుడు రెండు నోటీసులు ఇచ్చారు . ఒకటి శ్రీ రాజశేఖరరెడ్డిగారి మీద, ఒకటి శ్రీ ఎం . వి . మైసూరారెడ్డిగారి మీద ఇచ్చారు . రికార్డు ప్రకారంగా వున్నాయి .

(అంతరాయం )

శ్రీ ఎన్. నర్సింహయ్య(నక్రెకల్) ;- అధ్యక్షా, .....

శ్రీ వై . రామకృష్ణుడు:- అదేవిధంగా, శ్రీ మైసూరారెడ్డిగారు, ఇంకా ప్రివిలెజ్ నోటిసు శ్రీ పి అశోకగజపతిరాజుగారిపై ఇచ్చారు . మొత్తం – దాదాపు 5 ప్రివిలెజ్ నోటిసెస్ తమరి దగ్గర వున్నాయి ... రూల్సు ప్రకారం ఎవరు అయినా ప్రివిలెజ్ నోటిసు ఇచ్చినట్లయితే, స్పీకరుగారు తీసుకుని వాటిని ఎగ్జామిన్ చేసిన తరువాత , వాటిని ఎడ్మిట్ చేయాలా లేదా అని ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది . రెండవ విషయం ఏమిటంటే , స్పీకరుగారు కన్‌సెంట్ ఇస్తే తప్ప ఎవరు కూడా దానిని రైజ్ చేయడానికి వీలు లేదు . నోటీసులు ఇచ్చారు –– తమరు స్పష్టంగా చెప్పారు, ఎగ్జామిన్ చేస్తామని చెప్పారు .

డా. ఎం . వి . మైసూరారెడ్డి (కమలాపురం):- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ .....

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- ప్లీజ్ రెస్యూ మ్ యువర్ సీట్స్ ...

డా .ఎం . వి . మైసూరారెడి : – మాట్లాడక ముందే కోపపడితే ఎలా? మా రెస్క్యూకు మీరు రావాలి . నేను లేవగానే చాల కోపడుతున్నారు మేడమ్ ... మా వాదన వినడానికి ఓపిక లేదు – ఓరిమి లేదు . మేము మాట్లాడడం ఇష్టం లేనట్లు వుంది మేడమ్ .

మేడమ్ స్పీకర్:- అది కరెక్టు కాదు . స్పీకర్‌పై దయచేసి, మోటీవ్స్ అట్రిబ్యూట్ చేయవద్దు .

డా . ఎం .వి. మైసూరారెడ్డి :- మీ కోపం చూస్తే నాకు భయం వేస్తోంది .

మే డ మ్ స్పీకర్ ;- నో ....

డా . ఎం .వి . మైసూరా రెడ్డి :- వారు యిచ్చిన నోటీసు వేరు .. మేము ఇచ్చిన నోటీసు వేరు .

శ్రీ కడియం శ్రీహరి :- ముందు పాయింటు ఆఫ్ ఆర్డర్‌కు రూలు చెప్పండి?

డా . ఎం .వి . మైసూరా రెడ్డి :- మా నోటీసు డిస్పోజ్ చేసి, వారి నోటీసును టేకప్ చేయండి? ఎవరు ముందు ఇస్తే వారిది ముందు డిస్పోజ్ చేయండి? రెండు రకాల ప్రివిలెజ్ నోటీసులున్నాయి . ఇంద్రసేనారెడ్డిగారు ఇచ్చినవి వున్నాయి, తెలుగుదేశం వైపు నుంచి ఇచ్చినవి కూడా వున్నాయి . ఎడ్మిసెబిలిటి వుందా లేదా ఎగ్జామిన్ చేయండి? మేము ఇచ్చిన ప్రివిలెజ్మోషన్ వేరు . శ్రీ అశోకగజపతిరాజు విద్యుత్ ఛార్జీలు పెరగవని శాసనసభలో – ఆగస్టు హౌసులో అన్నారు . The House expressed about the possible rise in electricity prices because of reforms. All over the world where the reforms have taken place viz., United Kingdom or anywhere else the real prices of power to the consumer have come down to a significant level. There is no reason to believe that our State will not reap the benefits of the reforms. నేను ఇచ్చిన ప్రివెలెజ్ నోటీసు వుంది, మీరు పర్మిషన్ ఇవ్వాలని అడుగుతున్నాను . రూలు 151 (2) " If objection to leave being granted is taken, the Speaker shall request those Members who are in favour of leave being granted to rise in their places, and if not less than twenty five Members rise accordingly, the Speaker shall declare that leave is granted. If less than twenty five Members rise, the Speaker shall inform the Member that he has not the leave of the House."మీరు చూడండి? నేను అడుగుతున్నాను . రూలు ప్రకారం అడుగుతుచున్నాను .

మేడమ్ స్పీకర్ :- మినిస్టర్ ఫర్ రెవిన్యూ ....

SRI P.ASHOK GAJAPATHI RAJU: I will not go into the merits like my good friend Dr.M.V.Mysoora Reddy.

I will first start from the Rule 150 which governs the privileges. I will read the three sub clauses because the Hon'ble Member is misleading the House.

DR.M.V.MYSOORA REDDY: I am not misleading the House.

SRI P.ASHOK GAJAPATHI RAJU: " The right to raise a question of privilege shall be governed by the following conditions, namely:

i} not more than one question shall be raised at the same sitting.
ii} the question shall be restricted to a specific matter of recent occurence; and
iii} the matter requires the intervention of the House."

Further, I submit few lines from Kaul and Shakdhar which is accepted as the authority on parliamentary practices in our country. I will quote from page 261 -- " Non implementation of an assurance given by a Minister on the Floor of the House is neither a breach of privilege nor a contempt of the House."

SRI ASADUDDIN OWAISI (Charminar): Madam Speaker, the Hon'ble Minister is usurping upon your rights.

( INTERRUPTIONS)

SRI P.ASHOK GAJAPATHI RAJU: I have not caste any reflections on anybody in this august House, much less on my good friend Dr.M.V.Mysoora Reddy. It is not that he does not know it. ఇది మంచి పద్ధతి కాదు అని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను . సభా సమయాన్ని వృధా చేయకూడదని కోరుతున్నాను .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి :- వారు ప్రివిలేజ్ నోటీసు ఇచ్చారు . వారిని మాట్లాడనిచ్చారు . మాకు ఇవ్వడం లేదు .....

మేడ మ్ స్పీకర్ :- మిమ్మల్ని కూడా ఎలౌ చేస్తాను .

డా . ఎం వి . మైసూరారెడ్డి :- సేమ్ కౌల్ అండ్ షక్దర్ లో వారుచెప్పిన పేజీలో క్రింద చూడండి?...

" In order to constitute a breach of privilege or contempt of the House, it has to be proved that the statement was not only wrong or misleading but it was made deliberately to mislead the House. A breach of privilege can arise only when a Member or Minister makes false statement or incorrect statement deliberately and knowingly. "

ఉ.9.00

పై పేరాగ్రాఫ్‌ని మీరు చూడండి. He has done it knowingly and deliberately. ఫిబ్రవరిలో 1999-2000 సంవత్సరపు బడ్జెటు ప్రసంగంలో చెప్పారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. నర్సింహయ్య :- అధ్యక్షా, మైసూరారెడ్డి గార్ని మాట్లడనివ్వండి.

మేడమ్ స్పీకర్ :- నర్శింహయ్య గారు మీరు నోటీసులు ఇవ్వలేదు. వారు మాట్లాడుతుంటే మీరెందుకు ఇంటరప్ట్ చేస్తున్నారు. దయచేసి మీ సీట్‌లో కూర్చోండి.

(అంతరాయం)

డా. ఎం.వి.మైసూరారెడ్డి :- అధ్యక్షా, వారు 1999 బడ్జెటు ప్రసంగంలో చేసిన వ్యాఖ్యల గురించి చెపుతున్నాను. వరల్డ్ బ్యాంకు అగ్రిమెంటు జనవరి 25, 1999లో చేసుకొన్నారు. ఒక మాసంలోనే ఈ బడ్జెటు ప్రసంగం క్యాబినెట్ అప్రువల్ పొంది సభలో పెట్టబడింది. మీరు డెలిబరేట్‌గా తెలిసే ఈ హౌజ్‌ని మిస్‌లీడ్ చేసారు. క్యాబినెట్ అప్రువల్ పొంది, ప్రపంచ బ్యాంకుతో ఈ ప్రభుత్వం ఒప్పందం చేసుకొంది. రీస్ట్రక్చరింగ్ ప్రాజక్టు, 1999 జనవరి లో లెజిస్లేషన్ చేయబడింది. ఇందులో డీటేల్స్ అన్ని ఉన్నాయి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- మైసూరారెడ్డి గారు, మీరు కూర్చోండి.

(అంతరాయం )

డా. ఎమ్.వి.మైసూరారెడ్డి :- వచ్చే సంవత్సరాలలో టారిఫ్ పెంచుతామని వారు వరల్డ్ బ్యాంకుకి అగ్రిమెంట్ ఇచ్చారు. క్యాబినెట్ అప్రువల్‌తో ఫిబ్రవరి నెలలో బడ్జెటు ప్రసంగం చేస్తే ఈ సభని మిస్‌లీడ్ చేసినట్లు కాదా ? డెలిబరేట్ గా సభని మిస్‌లీడ్ చేసారు.

MADAM SPEAKER: You see page No.177 of Kaul and Shakdhar. " Any thing said or done during the existence of the House cannot be raised as a privilege issue after the House has been dissolved. " Now, please resume your seats.

శ్రీ పి. అశోకగజపతి రాజు :- వారికివన్నీ తెలిసి ఉండి, ఈ తప్పులు చేయడం నాకు చాలా బాధగా ఉంది.

( అంతరాయం )

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- అప్పుడు ఇదే ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇదే క్యాబినెట్ ఉంది. అటువంటప్పుడు మిస్‌లీడ్ చేస్తున్నట్లు ఔనా, కాదా.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- మీరిచ్చిన నోటీసులపైన మాట్లాడడానికి మీకు అవకాశం ఇచ్చాను. సభ్యులు మధ్య మధ్య రన్నింగ్ కామెంటరీ తగ్గిస్తే మంచిది

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) :- 28.4.1998 శాసనసభ ప్రొసీడింగ్స్‌ని పరిశీలించండి. రేట్లు పెంచడం లేదని రైతాంగానికి ముందే చెప్పానని ఆయన బడ్జటులో ప్రసంగంలో ప్రస్తావించారు.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- మీరు ఏ రూల్ ప్రకారంగా చెపుతున్నారో చెప్పండి.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- కేవలం, ఒక టెక్నికాలిటీ ముసుగులో సంవత్సరం క్రితం ఇదే సభలో ఇచ్చిన హామీని హామీ కాదని ' ఆ హౌజ్ వేరే - ఈ హౌజ్ వేరే ' అని చెప్పే ప్రయత్నం చేస్తే ఎట్లా ? టెక్నికల్ ముసుగులో ఈ ప్రభుత్వం తలదాచుకొంటుంటే ఆ ప్రయత్నానికి మీరు పూర్తిగా మద్దతు పలుకుతున్న పద్ధతి ఏ మాత్రం బాగాలేదు.

MADAM SPEAKER: That is not correct.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :-అదే ప్రభుత్వం, అదే ముఖ్యమంత్రి నేడు ఉన్నారు. ఆయన పూర్తిగా మాట తప్పితే దానిని గురించి మీరు పట్టించుకోవడం లేదు. ఈ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుకు పూర్తిగా అమ్ముడు పోయింది. ప్రపంచ బ్యాంకు నిర్ధేశాల మేరకు నడుస్తున్నది.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I am not misusing the time of the House. I had not gone on technicalities. I had gone on Parliamentary practices. I stand by every word that I have said in the budget. But it is not to waste the time of the House that you hang a person before you talk about it which is against to even Principles of Natural Justices. This is what they are trying to do.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- ఇది మొత్తం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సంబంధించిన సమస్య.

MADAM SPEAKER: I called Sri Indrasena Reddy. నోటీస్ పైన మాట్లడడానికి మైసూరారెడ్డి గార్కి అవకాశం ఇచ్చాను. ఆయన మాట్లాడారు. ఇంకా మీకేం కావాలి ? మీరిట్లా గొడవ చేస్తే ఎట్లా ? మీరు చెప్పినట్లే నేను వినాలా ? ఇతర సభ్యులు చెప్పేది వినక్కరలేదా ?

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- వారి ఇష్టం వచ్చినట్లు వారు రేట్లు పెంచుకొంటూ పోతుంటే ఎట్లా ?

మేడమ్ స్పీకర్ :- మైసూరారెడ్డి గారు ఇచ్చిన నోటీసుపైన నేను ఆయనకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను. వారు ఎక్స్ప్లేన్ చేశారు. మీకింకేం కావాలి? దయచేసి సభ్యులు వారి వారి స్థానాల్లో కూర్చోండి.

(అంతరాయం)

డా.కె. లక్ష్మణ్(ముషీరాబాద్) :- బి.జె.పి. వారు మాట్లాడుతున్నప్పుడల్లా కాంగ్రేస్ పార్టీ వారు అడ్డుపడితే ఎట్లా ? కాంగ్రేస్ వారికి ఇది మంచి సాంప్రదాయం కాదు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- దయచేసి అందరూ కూర్చోండి. డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి గారూ మీరు మాట్లాడండి.

( అంతరాయం )

ఉ. 9.10

Dr. Y.S. RAJASEKHAR REDDY: Thanks a lot for giving me opportunity. మీకు అసలు వినే ఓపిక లేదు. ప్రతిపక్షాలు మాట్లాడకూడదు అనుకుంటే మేము వెళ్లిపోతాము. అంతేగానీ ఇలాచేయడం సబబుకాదు. మీకు వినడానికి కూడా ఓపిక లేదా? అధ్యక్షా, మాకు తెలుసు అస్యూరెన్స్ కమిటీలో 5 సంవత్సరాల క్రితము , 10 సంవత్సరాల క్రితము , 15, 20 సంవత్సరాల క్రితము హామీలు కూడా ఇంప్లిమెంట్ కాబడ్డాయా లేదా? ఆ ఆనవాయతీ వుందా లేదా? ఆవిధంగా ఇంప్లిమెంటు చేసే ఆనవాయతీ వుంది. ఆ కమిటీలు వున్నాయి. మొన్న ఎన్నికల కంటే ముందు జరిగిన ఆఖరి బడ్జెటు స్పీచ్లో క్యాటగారికల్గా కరెంటు ఛార్జీలు పెంచమనీ రీస్ట్రక్చరింగ్గానీ, రిఫార్మ్స్గానీ కేవలం ఉన్న చార్జీలు తగ్గించడం కోసమే ఇంగ్లండులో జరిగాయి, ఢిల్లీలో జరిగాయి, ఇప్పుడు కూడా తగ్గించడం కోసమేనని ఎన్నికలకంటే ముందు చాలా క్యాటగారికల్గా బడ్జెటు స్పీచ్లో వారు హామీ ఇచ్చారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారటీకి సంబంధించిన బిల్ మూవ్ చేసినప్పుడు ముఖ్యమంత్రిగారు హామీ కూడా ఇచ్చారు. 28.4.1998న రైతాంగానికి రేట్లు పెంచమని చెప్పారు. మళ్లీ ఒకసారి చెపుతున్నాను ఆనాడు రేట్లు పెంచమని చెప్పారు. దీనికి సంబంధించి గౌరవ సభ్యులు ఇప్పుడు, కౌల్ అండ్ షక్దర్ కోట్ చేస్తున్నారు. పేజ్ నెం . 160. Business pending before Parliamentary Committees or Lok Sabha lapses upon dissolution of the Lok Sabha. It means: పార్లమెంటరీ కమిటీల ముందు వున్న బిజినెస్ మాత్రమే లాప్స్ అవుతుంది. హామీలు ల్యాప్స్ కావు. క్యాబినెట్ అప్రూవల్తో తయారు అయిన బడ్జెటు స్పీచ్లో , ముఖ్యమంత్రిగారు స్వయంగా అసెంబ్లీలో

చెప్పిన మాటలు , ఇవన్నీకూడా కేవలం నీటిమూటలనే పద్ధతిలో మీరు మాట్లాడితే , అదేవిధంగా ఈ ప్రభుత్వం మాట్లాడితే మేము చేయగలిగింది ఏమీ లేదు. ఒక విషయం దయచేసి గమనించండి. ప్రజలకు ఎన్నికల ముందు ఎట్టి పరిస్థితులలోనూ కరెంటు రేట్లు పెంచమని చెప్పారు. గృహ వినియోగదారులపై లేక రైతులపైనగానీ పెంచమన్నారు. కానీ పెంచేశారు. మళ్లీ అశోక గజపతి రాజుగారు మాట్లాడుతూ , నేను మాట్లాడిన ప్రతిమాటకూ కట్టుబడి వుంటాను అంటున్నారు. మేము అనేది కూడా అదే, మీరు చెప్పిన మాటకు కట్టుబడి వుండండని. కావాలంటే మేము ప్రివిలేజ్ మోషన్‌ను విత్‌డ్రా చేసుకుంటాము. అందుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మీరయితే పెంచిన రేట్లను తగ్గించండి. మేము కోరుకునేది ఒక్కటే. మేము మా కోసం, మా హక్కుల కోసం పోరాడటం లేదు. 7, 8 కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజలకోసం , వారి హక్కులకోసం మేము పోరాడుతున్నాము. దయచేసి పెంచిన రేట్లను మీరు తగ్గించండి . మాకు మరో కోరిక లేదు. ఆవిధంగా మీరు చేస్తే, మీరు ఏవిధంగా కావాలంటే ఆవిధంగా మీకు కోపరేట్ చేయడానికి మేము సిద్ధంగా వున్నాము. ఆవిధంగా చేస్తే మీకు క్రెడిట్‌కూడా వుంటుంది. మీరు ఎన్నికల ముందు మాట ఇచ్చారు. ఎన్నికల తరువాత మరొకటి చేయడం ద్వారా , మీరు చేసిన వాగ్దానం తప్పినట్లు అవుతుంది . వాగ్దాన భంగం కానీయకండి.

(అంతరాయం)

MADAM SPEAKER: You are talking about Assurance. This is privilege. There is difference between the two.

ఉ.9.20

శ్రీ వై.రామకృష్ణుడు:అధ్యక్షా, ప్రివిలేజ్ నోటీసెస్ అన్ని పక్షాల నుంచి ఇచ్చారు. ఎవరికి అభ్యంతరం లేదు.తమరు ప్రధాన ప్రతిపక్షాన్నికి ప్రివిలేజి నోటీసు మీద మాట్లాడడానికి సమయం ఇచ్చారు. అదే విధంగా నోటీసులు ఇచ్చిన వారందరికి మాట్లాడడానికి సమయం ఇవ్వండి.ఒక్కటి సభ గుర్తుంచుకోవలసిన అవసరం వుంది. ఈ రోజున విద్యుచ్ఛక్తిమీద ముఖ్యమంత్రిగారు సమాధానం ఇస్తారు.మిగిలిన సభ్యులను కూడా ఒక్కటి రెండు గంటలు మాట్లాడనిస్తే బాగుంటుంది. మొన్న సమాధానం కావాలని బిజినెస్ ను కాంగ్రెస్ వారు స్టాల్ చేయడం జరిగింది.ఈరోజు ఏదోవంక మీద సభను స్టాల్ చేయడం మంచి పద్ధతి కాదు. ప్రివిలేజస్ నోటీస్ ఇచ్చిన వారు మాట్లాడతారు వినండి. తరువాత విద్యుచ్ఛక్తి మీద చర్చకు రావలసిందిగా కోరుతున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్): అధ్యక్షా, some aspersions were cast on the Speaker belittling the Chair. మొన్న 14వ తారీఖున......

(అంతరాయం )

మేడమ్ స్పీకర్: (కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి) మీ నోటీస్ పైన మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను. వారు ఇచ్చిన నోటీస్ పైన మాట్లాడడానికి అవకాశం ఇవ్వవద్దా?

(అంతరాయం)

డా. ఆర్.రవీంద్రనాథ్ రెడ్డి: చైర్‌ను తక్కువ చేస్తూ మాట్లాడారు.

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మా ప్రివిలేజ్‌స్‌కు సంబంధించిన చర్చ పూర్తి కానీయండి.దాని తరువాత ఎవరికి ఇచ్చినా మాకు అభ్యంతరం లేదు.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈరోజు రెండు ప్రివిలేజస్ మోషన్సు ఇచ్చాము.మొన్న 14వ తారీఖున ఈ యొక్క అసెంబ్లీ ప్రెమిసెస్‌లో మాక్ పార్లమెంటు కండక్టుచేసి స్పీకర్‌గారు తీసుకొన్న నిర్ణయాలకు వ్యతిరేకంగా మోటివ్స్ ట్రిబ్యూట్ చేస్తూ మైసూరారెడ్డిగారు, వారి యొక్క సభ్యులు మాట్లాడినారు.

(అంతరాయం)

ఇది కేవలం స్పీకర్‌ను బ్లాక్ మెయిల్ చేసేటటువంటి ట్యాక్టీస్ తప్ప ఇంకోటి కాదు.ఈ రకమైన పద్ధతి ఈయొక్క డెమొక్రటిక్ సిస్టమ్‌లో ఎక్కడా లేదు. గత 50 సంవత్సరాలలో పార్లమెంటులో కాని ఈ రాష్ట్ర శాసన సభలో స్పీకర్‌ను గురించి ఎప్పుడు కూడా ఈ రకంగా మాట్లాడలేదు. ఇది సరైనటువంటి పద్ధతి కాదు. ఈ రోజు స్పీకర్ అంటే ఇండివిడ్యువల్ ప్రతిభా భారతి కాదు. ఈ రోజు స్పీకర్ అంటే ఇటీజ్ డెమోక్రటిక్ ఇన్‌స్టూ్యషన్ . .....

(అంతరాయం)

కాంగ్రేస్ వారు అరవడం అలవాటు చేసుకొన్నారు. దబాయించడం అలవాటు చేసుకొన్నారు . మీరు మాకు చెప్పనవసరంలేదు. డెమోక్రటిక్ సిస్టమ్ మాకు తెలుసు.

(అంతరాయం)

ఈయొక్క ఇన్‌స్టూ్యషన్‌ను బ్లాక్‌మెయిల్ చేస్తున్న వాళ్ల మీద చర్య తీసుకోవలసిన అవసరం వుంది. మొత్త ం 50 సంవత్సరాలలో ఎప్పుడు కూడా ఈ రకంగా మాట్లాడారా? ఈ రోజు స్పీకర్‌గారు తీసుకొన్న నిర్ణయాన్ని ఎవరు క్వొశ్చన్ చేసే పరిస్థితి లేదు . ఈవెన్ సుప్రీం కోర్టులో కూడా స్పీకర్ తీసుకొన్న నిర్ణయాల్ని వేటిని కూడా క్వొశ్చన్ చేసేటటువంటి పరిధి వాళ్లకి లేదు.మన వరకు మనమే సుపీరియర్సు కాబట్టి స్పీకర్ స్థానాన్ని అగౌరవపర్చే దానిలో ఉన్నారు కాబట్టి వాళ్ల మీద మేము ఇచ్చిన ప్రివిలేజి మోషన్ తీసుకోవాలి. వాళ్ల నాయకులు రాజశేఖరరెడ్డిగారు ప్రెస్‌కాన్ఫరెన్సు పెట్టి మోటివ్స్ ఎట్రిబ్యూట్‌చేస్తూ బ్లాక్‌మెయిల్ చేసి అడ్వాంటేజ్ తీసుకోవాలని చెప్పి వాళ్లు మాట్లాడుతున్నారు.They deserve punishment. కాబట్టి వెంటనే ప్రివిలేజి కమిటికి పంపించండి, అప్పుడు ఈయొక్క విషయాల్లో వాస్తవం ఉన్నదో లేదో తెలుస్తుంది. కాంగ్రేస్ వాళ్లకి అలవాటు అయిపోయింది.

(అంతరాయం)

వాళ్లకి రూల్సు అక్కరలేదు. ఇక్కడ ఉండేటటువంటిది ఒకే ఒక సెక్షన్, అదే దబాయింపు సెక్షన్ అంటారు. దబాయింపు సెక్షన్ ద్వారా ఈరోజు హౌస్ మొత్తా న్ని , రోలు చేయాలని బుల్‌డోజర్ పెట్టి మొత్తం టైము నాశనం చేయాలనే పద్ధతి సరైనటువంటిది

కాదు.ఈ అసెంబ్లీ మొత్తం 7కోట్ల ప్రజుకు సంబంధించినటువంటి విషయాన్ని చర్చించడానికి కాకుండా బ్లాక్ మెయిల్ చేస్తూ తీసుకొని వెళుతున్నారు. రెండు ప్రివిలేజి మోషన్సును ప్రివిలేజి కమిటికి పంపించవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

(డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి, డా. మైసూరారెడ్డి తప్ప మిగతా కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోనికి వచ్చారు . సి.పి.ఐ.(ఎం) సభ్యులు, మరియు శ్రీ గుమ్మడి నరసయ్య కూడా వెల్ లోనికి వచ్చారు.)

మేడమ్ స్పీకర్:మైసూరారెడ్డిగారు మాట్లాడారు. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడారు. ఇది మంచి పద్ధతి కాదు .దయచేసి కూర్చొండి. మీరు ఎందుకు వచ్చారు?

( అంతరాయం)

మీరు పోడియం దగ్గరకు ఎందుకు వస్తున్నారు? స్పీకర్‌ని త్రెటన్ చేస్తారా? What do you want to do? వారికి మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను, మీరు ఎందుకు పోడియం దగ్గరకు వస్తున్నారు.

(అంతరాయం)

ఉ.9.30

**( ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యుల నుండి ''పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి'' మరియు ''We demand roll back''అని నినాదాలు )**

Please resume your seats.

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అపోజిషన్ పార్టీలవారిని కూర్చోమని రిక్వెస్ట్ చేస్తున్నాను. మొన్న వారే రిప్లై కావాలన్నారు. ఇప్పుడైనా సరే, లేకపోతే రవీంద్రరెడ్డిగారు మాట్లాడిన తరువాతైనా సరే నేను రిప్లై ఇస్తాను. రాజశేఖర్‌రెడ్డిగారు రెండున్నర గంటలు మాట్లాడారు, మైసూరారెడ్డిగారు గంటన్నర మాట్లాడారు, అదేవిధంగా మరో కాంగ్రెస్ సభ్యుడు ఒక గంట మాట్లాడారు. అంతా కలిపి సుమారు 5 గంటలు మీరే మాట్లాడి కనీసం ఇప్పుడు రిప్లై కూడా ఇవ్వనీయకుండాచేయటం సబబు కాదు. కాంగ్రెస్ సభ్యులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను, ఇప్పుడే రిప్లై ఇవ్వమన్నా నేను ఇస్తాను. మూడు రోజులుగా నేను రిప్లై ఇవ్వటానికి సిద్ధంగా ఉంటే కాంగ్రెస్ సభ్యులు ఈవిధంగా రిప్లైను కూడా అడ్డుకోవటం మంచిది కాదు. నావైపు నుండైతే నేను రిప్లై ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నా నని తెలియచేస్తున్నాను.

( అంతరాయం )

**( ఈ సందర్భంగా కాంగ్రెస్ మరియు సి.పి.ఐ.(యం) సభ్యుల నుండి ''ప్రపంచబ్యాంక్ షరతులను సభలో పెట్టాలి'', ''పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించాలి'' మరియు ''We demand roll back''అని నినాదాలు)**

మేడమ్ స్పీకర్: ప్లీజ్, దయచేసి సభ్యులు కూర్చోవలసిందిగా కోరుతున్నాను.

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నేను మీ ద్వారా ప్రతిపక్ష నాయకులను వారికి రిప్లై కావాలా, వద్దా అని అడుగుతున్నాను. నేను రిప్లై ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాను. ఇప్పుడే కావాలన్నా రిప్లై ఇస్తాను. రిప్లై వద్దు, మేము గొడవే చేస్తాము, అసెంబ్లీని స్తంభింపచేస్తాము అంటే ఆ విషయం వారికే వదిలిపెడుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహయ్య: మమ్మల్ని మాట్లాడనీయండి, మా గొంతు నొక్కుతున్నారు. మాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

**( ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు మరియు సి.పి.ఐ.(యం) సభ్యులు పోడియంను వదిలి తమతమ సీట్లలో ఆసీనులయ్యారు )**

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: మేడమ్ స్పీకర్, మా రవీంద్రరెడ్డిగారు మాట్లాడుతుంటే మధ్యలోనే ఆపేశారు. రెండు, మూడు నిమిషాలు టైమ్ ఇచ్చి మా సభ్యులు మాట్లాడటం పూర్తి అయిన తరువాత ముఖ్యమంత్రిగారిని రిప్లై ఇవ్వమనండి.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: స్పీకర్‌గారూ, ఒక్క నిమిషం. ముఖ్యమంత్రిగారు రిప్లై ఇస్తామని చెప్పారు, చాలా సంతోషం.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా,...............

(అంతరాయం)

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు (కడియం): మీరు మాకు మాట్లాడటానికి అవకాశం ఇస్తున్నారు, మధ్యలో వీరెవరు? ఎందుకు వీరు లేచి మాట్లాడుతున్నారు? గవర్నమెంట్ విప్‌లే ఇట్లా చేస్తే ఎట్లా? మొట్టమొదట విప్‌లను సస్పెండ్ చేయండి.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: అధ్యక్షా, మీరు నాకు అవకాశం ఇచ్చిన తరువాత నోరు తెరవకముందే విప్‌లు, మంత్రులు ఏవిధంగా రియాక్ట్ అవుతున్నారో చూస్తూనే ఉన్నారు. సభా సాంప్రదాయాలగురించి మీరు మాకు చెప్పాలో, వారికి చెప్పాలో ముందు మీరు తెలుసుకోండి. బి.ఎ.సి.లో మేము పెరిగిన ధరల విషయంగురించి మాట్లాడదామని అడిగిన విషయం మీకు తెలుసు. కాని వారు డిస్కషన్‌లోకి తీసుకువచ్చింది ' discussion on power sector and related issues in Andhra Pradesh ' . అయినా కూడా మేము కోఆపరేట్ చేశాము. కాంగ్రెస్‌పార్టీవారు 4, 5 గంటలు మాట్లాడారని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారిని 14 గంటలు మాట్లాడమని చెప్పండి, మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. కాని మాకు కావలసినది మాత్రం పెరిగిన విద్యుత్ ధరల విషయం మాత్రమే.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: గౌరవసభ్యులు సర్‌కాస్టిక్‌గా స్టార్ట్ చేశారు. ఏది సీరియస్, ఏది సర్‌కాసిక్ అనేది చెప్పాలి.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: పెరిగిన విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తారా, లేదా అనే మాట ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి, మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. ఈ ప్రభుత్వంయొక్క మాట, ముఖ్యమంత్రిగారి మాట వారు నిలుపుకుంటారా, లేదా అనేది ఒక్క మాటలో చెప్పమనండి. పెరిగిన విద్యుత్ ధరలు ఉపసంహరించమనండి, ఆ తరువాత 10 గంటలు కాదు, 14 గంటలు జవాబు చెప్పమనండి, మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. ఆడిన మాట నిలబెట్టుకోండని మేము కోరుతున్నాము. వారు ఆ మాట నిలబెట్టుకున్న తరువాత నేను ఎక్కడైనా మాక్ అసెంబ్లీనో, మరో విధంగానో హౌస్‌ను ఉద్దేశించిగాని, మిమ్మల్ని (మేడమ్ స్పీకర్‌ను) ఉద్దేశించిగాని డెరొగేటివ్‌గా మాట్లాడినట్లయితే మమ్మల్ని ఉరితీయండి, మాకు అభ్యంతరం లేదు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకై ఉరికంబం ఎక్కడానికైనా మేము సిద్ధమే, మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. మేము అడిగేదల్లా పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించండి. మా నడ్డి విరగ్గొట్టకండి, మేము భరాయించలేము. మేము ఆ ఒక్కటే ఒక్కటి అడుగుతున్నాము, ఆ మాటకు జవాబు చెప్పమనండి. ముఖ్యమంత్రిగారికి త్రీఛీర్స్ చెప్పటానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.
ఉ 9.40

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, నేను మొన్న మాట్లాడినపుడు కూడా చెప్పాను, బి.ఎ.సి.లోగాని, ఈ హౌస్‌లోగాని మాట్లాడినపుడు అది సీరియస్‌గా ఉండాలి, ఇపుడు రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడింది, సీరియసా, నాన్‌సీరియసా, లేక సర్‌కాస్టిక్‌గా మట్లాడారా? దీనిగురించి చెప్పాలి. రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు 14 గంటలు మాట్లాడవచ్చు, మీరు పర్మిషన్ యివ్వవచ్చని అన్నారు.

(అంతరాయం)

ఈవిధంగా మాట్లాడడం సర్‌కాస్టిక్ కాదా? Is it a serious comment or a sarcastic comment? మా సభ్యులు మాట్లాడడానికి అవకాశం యివ్వాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు 14 గంటలు మాట్లాడవచ్చని అంటే, ఈ హౌస్‌లో మీరిద్దరేనా ఉన్నది? మీరే మాట్లాడుతారా? మమ్ములను మాట్లాడనీయరా? మిగాతా సభ్యులలో కూడా మాట్లాడేవారున్నారు. వాళ్లు(కాంగ్రెస్‌పార్టీ) ఎపుడు లేచినా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటారు, అదే విషయంపై మాట్లాడతారు, మావాళ్లకు ఐదు నిమిషాలు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వరు. ఈ హౌస్‌లో ఏది మాట్లాడినా చాలా సీరియస్‌గా చెప్పాలి . మేము పేపర్లలో చూశాం, బయటనే డిసైడ్ చేసుకుని వచ్చారు, అసెంబ్లీని స్తంభింప చేయాలనే ప్రెజుడీస్ తో వచ్చారు . ఈరోజు హౌస్‌లో ఆంధ్రప్రజానీకానికి సంబంధించిన విషయాలు, ఏడు వేల కోట్ల బడ్జెట్‌కు సంబంధించిన విషయాలు డిస్‌కస్ చేయవలసిన అవసరం ఉంది. రోజూ క్వశ్చన్ అవర్ లూజ్ అవుతున్నాం. ముందుగానే నిర్ణయించుకొని, అసెంబ్లీని స్టాల్ చేయాలనే ప్రెజుడీస్‌తో వచ్చారు, ఇది దౌర్జన్యం కాక మరొకటి కాదని మనవి చేస్తూ, మాసభ్యులు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. నర్సింహయ్య:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్‌కు ఒక నిమిషం అవకాశం యివ్వాలి.

(ఈదశలో సి.పి.ఎం మరియు సి.పి.ఐ.ఎంఎల్ సభ్యులు పోడియం ముందుకు వచ్చి నిలబడ్డారు.)

మేము ఈ హౌస్‌లో ఎందుకున్నాం, మాకు అవకాశం యివ్వండి, మా గొంతులను నొక్కేస్తున్నారు, అక్కడివాళ్లను మాట్లాడనిస్తారు, ఇక్కడి వాళ్లను మాట్లాడనిస్తారు. కాని మాకు అవకాశం ఇవ్వరు, మాకు కూడా మాట్లాడడానికి అవకాశం యివ్వాలి, వుయ్ వాంట్ పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ .

మేడమ్ స్పీకర్:- దయచేసి మీరు సీట్లలో కూర్చోండి, మీకు కూడా మాట్లాడడానికి అవకాశం ఇస్తాను.

(సభాపతి ఆదేశాల మేరకు సి.పి.ఎం మరియు సి.పి.ఎంఎల్ సభ్యులు తమతమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

శ్రీ ఎన్. నర్సింహయ్య:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు విద్యుత్‌కు సంబంధించినటువంటి, మరియు అనేక సమస్యల గురించి చర్చల్లో చెబుతామని అన్నారు . తమరి ద్వారా ప్రభుత్వాన్ని ఒక క్లారిఫికేషన్ అడగదలుచుకున్నాను. విద్యుత్ ఛార్జీల సమస్యపై రెండు రోజుల నుంచి చర్చ జరుగుతోంది, అసలు విద్యుత్ ఛార్జీలు పెరగడానికి కారణమేమిటి? ప్రపంచబ్యాంక్ కండిషన్స్ మేరకు విద్యుత్ ఛార్జీలు పెంచారా? ఆ కండిషనాలిటీస్‌ను ఎందుకు బయటపెట్టరు? ఈ విద్యుత్ ఛార్జీలపై ఏమి నిర్ణయం తీసుకుంటారోనని ఒకవైపు ఆంధ్ర ప్రజానీకమంతా ఆతృతతో ఎదురుచూస్తున్నారు, జనవరిలో రోల్‌బ్యాక్ చేస్తామని చెబుతున్నారు, అపుడు ఏవిధంగా చేస్తారు, ఇపుడు ఎందుకు చేయలేకపోతున్నారు? మేము అడిగిన దానికి క్లారిఫికేషన్ లేకుండా చేస్తున్నారు. అధ్యక్షా, ఈరోజు ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇంతకుముందు కూడా సభను మిస్‌లీడ్ చేశారు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- మీరు క్లారిఫికేషన్ అడుగుతున్నారా? లేక స్పీచ్ ఇస్తున్నారా?

శ్రీ ఎన్. నర్సింహయ్య:- మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ మేడమ్, మాగొంతులను నొక్కేస్తున్నారు, మేము మాట్లాడిన తర్వాత వాళ్లకు అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్:- నర్సింహయ్యగారూ, దయచేసి కూర్చోండి, సి.ఎం .గారూ, మీరు మట్లాడండి.

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు ఒకటి చెప్పారు, అసెంబ్లీ సమావేశాలు మొదలైనపుడు, బి.ఎ.సి. మీటింగపుడు కూడా మీదృష్టికి తీసుకొచ్చాం .ఫస్ట్ బి.ఎ.సి. మీటింగుకు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, వారి డెప్యూటీ లీడర్ కూడా వచ్చారు, మేము చెప్పిందే మీరు వినాలనే యాటిట్యూడ్ వుంటే మేము ఏమీ చేయలేము. స్పీకర్‌గారికి కుడా నేను అప్పీల్ చేస్తున్నాను.

(అంతరాయం)

మావాళ్లంతా కంట్రోల్‌లో వున్నారు, ముందు మీవాళ్లను కంట్రోల్ చేయండి. ఆరోజు జరిగినటువంటి మీటింగులో మీరున్నారు, ఫ్లోర్ లీడర్స్ కూడా ఉన్నారు, విద్యుత్‌పై చర్చ కావాలన్నారు, ఇమీడియేట్‌గా మేము కూడా ఒప్పుకున్నాం, మీరు చర్చను ప్రారంభించమన్నారు, క్వశ్చన్ అవర్ గురించి కుడా అడుగుతున్నారు, దానికి కుడా ఒప్పుకున్నాం . హౌస్‌లో ప్రతిపక్షనాయకులు రెండున్నర గంటలు మాట్లాడినపుడు, ఏఏ విషయాలపై మాట్లాడారో రికార్డుల్లో వుంది, శాసనసభ ఎన్నికల గురించి, తర్వాత అన్ని విషయాల గురించి మాట్లాడారు, రెండున్నర గంటల సేపు విన్నాం, మైసూరారెడ్డిగారు గంటన్నర మాట్లాడారు. మరొకరు కూడా మాట్లాడారు, సగం టైం తీసుకుని మాట్లాడినా, మేము విన్నాం, ఆవిధంగా విన్నప్పటికీ వారు ఈరోజు మేము చెబుతున్నది వినడం లేదు, డిబేట్ జరుగుతున్నంతసేపూ, నాలుగు రోజుల నుంచీ ఎపుడైనా సమాధానం చెప్పడానికి ప్రిపేర్ అయి ఒక నిమిషం కూడా

బయటకు వెళ్లకుండా ఇక్కడే కూర్చుంటున్నాను, నేను ఎపుడైనా సమాధానం యివ్వడానికి సిద్ధంగా వున్నాను, నేను చెప్పబోయే సమాధానం వినడానికి వారికి ఓపికలేదు, రోల్ బ్యాక్ ఒక్కటే మాకు కావాలన్నది చాలా అన్యాయం.

అదేవిధంగా సి పి ఎం వాళ్లు మాట్లాడుతూ, ప్రజలందరూ మోసపోతున్నారు, ప్రజలు ఇదంతా విన్న తర్వాత కన్విన్స్ అయిపోతారని చెప్పారు, మీ అభిప్రాయం కూడా అదే అయితే, నేను చెప్పే రిప్లై అవసరం లేదు, సభా సాంప్రదాయాలు అవసరం లేదు, మేము చెప్పేదే జరగాలన్న పద్ధతి మంచిది కాదు. అయిదు గంటలపాటు కాంగ్రెసు వాళ్లు మాట్లాడారు, అదేవిధంగా వేరే వాళ్లు కూడా మాట్లాడారు, నన్ను కుడా రిప్లై ఇవ్వనీయండి, నేను చెప్పబోయేది వినండి, తర్వాత మీ ఇష్టం, అసెంబ్లీ సమావేశాలకు అడ్డుపడి, సభను స్తంభింపచేయడం మంచిది కాదని విజ్ఞప్తి చేస్తూ, నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను, ఆవిషయం స్పీకర్‌గారికే వదలేస్తున్నాను, స్పీకర్‌గారు ఏవిధంగా డైరెక్షన్ ఇస్తే ఆ విధంగా చేయడం జరుగుతుంది, హౌస్‌లో అందరూ కోరుకునేది కూడా అదే. ఈరోజే, ఇపుడే సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను, నేను చెప్పే సమాధానాన్ని వినవలసిందిగా కోరుతూ, ఈ సభాసాంప్రదాయాలను గౌరవించాలని ప్రతిపక్షనాయకులకు విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్ .రాజశేఖర్‌రెడ్డిః- అధ్యక్షా, మీకు కూడా గుర్తుండే ఉంటుందనుకుంటున్నాను, ఈ నెల 9వ తారీఖున జరిగిన బి.ఎ.సి .మీటింగులో పెరిగిన విద్యుత్ ఛార్జీలపై చర్చ కావాలన్నాం, రైట్ . కాని మీరైతే **discussion on the power sector and related issues in A.P.** ను చర్చకు తీసుకొచ్చారు. **Still we cooperated,** మేము మాట్లాడాం, తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు మాట్లాడారు, అయితే వాళ్లు శాసనసభ్యులుగా కాకుండా, ప్రభుత్వం తరఫునో, లేక మంత్రుల తరఫునో మాట్లాడినట్లు మాట్లాడారు. ఓ .కె., అయినా ఫర్వాలేదు.

ఉ. 9.50

.

మేము బిఎసిలో మీ దగ్గర అడిగిన విషయమైనా, ప్రివిలేజ్ రూపంలో తీసుకువచ్చిన విషయమైనా మేము అడిగేది ఈ ఆగస్టు హౌస్‌కు, ఎనిమిది కోట్ల ఆంధ్రులకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోండి అని అడుగుతున్నాము .

(అంతరాయం )

ఈ ఎజెండాలో ఉన్న చర్చ ఇప్పుడు చెబుతున్నాము . మరల చెబుతున్నాము . ఇంద్రసేనా రెడ్డిగారు ఏమి అంటున్నారంటే, నేను నాలుగు గంటలు కాదు, పద్నాలుగు గంటలు ముఖ్యమంత్రిగారిని నిజంగా అన్నానా, మోకరీగా అంటున్నానా క్లారిఫికేషన్ కావాలంటున్నారు. ఆయన మాట్లాడితే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు . ఆయన వాక్చాతుర్యాన్ని చొప్పించి, మొన్న ఎన్నికల ముందు చెప్పిన విషయాలు కూడా నేను మరల ప్రతేకంగా చెప్పవలసిన అవసరం లేదు .

మేడమ్ స్పీకర్ః అతి ప్రధానమైన చర్చ ఉంది .

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః చెప్పిన వాగ్దానాన్ని నిలబెట్టుకోమని ఒకే ఒక్కటి అడుగుతున్నాను . ఒకవైపు ఎవరికీ తెలయకుండా ప్రపంచబ్యాంకుకు అగ్రిమెంటు వ్రాసి ఇచ్చారు . ఆ కాపీలు ఎవరికీ అందకుండా చేశారు . రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి అగ్రిమెంటు కాపీ పారదర్శకంగా అందరికీ అందుబాటులో ఉంచే అవసరం ఎంతైనా ఉంది . ఇంకొకవైపు ఇక్కడ అసెంబ్లీలోనూ, బైట మాట్లాడిన ప్రతిచోటా కరెంటు రేట్లు పెంచే సమస్యే లేదని అన్నారు . పెంచిన రేట్ల వల్ల కొందరికి హార్ట్ అటాక్‌లు వస్తున్నాయి . కొందరికి ప్రాణాలు పోతున్నాయి . ఇల్లందులో ఎడ్లఓబేదులో మొ న్న ఒక ఘటన కూడా జరిగింది .

ఇప్పటి నుండి మరో నాలుగు గంటల తరువాత ముఖ్యమంత్రిగారు రోల్‌బ్యాక్ చేసినా మరో ఇద్దరి లేక నలుగురి ప్రాణాలుపోవచ్చు . దయచేసి మాకు ఒక్క మాట చెప్పమనండి . నాలుగు గంటలు కాదు, పద్నాలుగు గంటలు మాట్లాడినా మాకెటువంటి అభ్యంతరం లేదు . ఎంతసేపు మాట్లాడినా మేము కూడా శ్రద్ధగానే వింటాము .

డా .రవీంద్రనాధ్‌రెడ్డిః అధ్యక్షా, .........

(అంతరాయం )

డా .వై .ఎస్ .రాజశేఖర్‌రెడ్డిః స్పీకరుగారు ఈ విషయాన్ని కంక్లూజన్‌కు తీసుకురావలసిందిగా కోరుతున్నాను . విషయాన్ని మరో చోటుకు తీసుకుపోతున్నారు . మేము అడిగిన దానికి రెస్పాండ్ కానివ్వండి . ముఖ్యమంత్రిగారిని జవాబు చెప్పనివ్వండి .

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డిః మా సభ్యుడు మాట్లాడిన తరువాత రిప్లై ఇవ్వమనండి . మా సభ్యుడు మాట్లాడకుండా రిప్లై ఎలా ఇస్తారు? తొందరగా పూర్తి చేయమని మేము కూడా చెప్పాము .

( అంతరాయం)

మేడమ్ స్పీకర్ః పవర్ పైన చర్చ కొనసాగించవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ ఎన్ .జనార్దన్ రెడ్డిః కూర్చోండి .

(కాంగ్రెసు సభ్యులు పోడియం దగ్గరకు వచ్చారు . )

మేడమ్ స్పీకర్ః పోడియం దగ్గరకు వచ్చి గలబా చేయవద్దు . మీరు వెళ్లి కూర్చోండి .
ఉ.10 .00

(అంతరాయం)

( ''ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం -- దోపిడి రాజ్యం , దొంగల రాజ్యం''. ''వుయ్ వాంట్ రోల్ బ్యాక్'' '' పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి'' . అంటూ నినాదాలు చేస్తూ కాంగ్రెసు సభ్యులు, సిపిఐ, సిపిఐ ఎంఎల్ సభ్యులు వేల్‌లో నిలిచి వున్నారు . )

మేడమ్ స్పీకర్ :- ప్లీజ్ టేక్ యువర్ సీట్స్ ....

( ''వి డిమండ్ రోల్ బాక్'' - ''పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలి'' . అని కూడా నినాదాలు )

శ్రీ వై . రామకృష్ణుడు :- రిప్లయి ఇవ్వడానికి ముఖ్యమంత్రి గారు సిద్ధంగా ఉన్నారు . ఈ విధంగా వెల్ లోకి వచ్చి గొడవ చేయడం సమంజసం కాదు . రిప్లయి ఇవ్వనీయకుండా చేయడం బాగా లేదు . రిప్లయి ఇవ్వనీయండి?

ఉ.10.10

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మేడమ్ స్పీకర్ . . . .

(అంతరాయం)

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి, సి.పి.ఎమ్ పార్టీ సభ్యుల నుంచి వుయ్ వాంట్ రోల్ బ్యాక్, పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి, పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించాలి అన్న నినాదాలు)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః వన్ సజెషన్ మేడమ్. ---- ----

మేడమ్ స్పీకర్ః రవీంద్రనాథ్ రెడ్డి గారు ఐదు నిముషాలు మాట్లాడి ముగించిన తరువాత ముఖ్యమంత్రి గారు రిప్లయ్ ఇస్తారు. రిప్లయ్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ముఖ్యమంత్రి గారు రిప్లయ్ ఇస్తాము అంటున్నారు. రవీంద్రనాథ్ రెడ్డి గారిని కన్‌క్లూడ్ చేయనివ్వండి.

(అంతరాయం)

ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

(పోడియం వద్ద వున్న కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి ''వుయ్ వాంట్ రోల్ బ్యాక్'' అన్న సి. పి.ఎమ్ శాసన సభ్యుల నుంచి ''ప్రపంచ బ్యాంకు షరతులను సభలో ఉంచాలి'' అన్న నినాదాలు.)

(అంతరాయం)

రవీంద్రనాథ్ రెడ్డి గారూ, మీరు కన్‌క్లూడ్ చేస్తే ముఖ్యమంత్రి గారు రిప్లయ్ ఇస్తారు.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డిః పోడియం వద్ద సభ్యుల నినాదాలు ఉన్నాయి.. హౌస్ ఆర్డర్‌లో లేదు.
హౌస్ ఆర్డర్‌లో పెట్టండి మేడమ్.

(అంతరాయం)

అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ------

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ తమ స్థానాలకు తిరిగి వెళ్లారు.)

(పోడియంలోవున్న సి.పి.ఎం . సభ్యుల నుండి ''వుయ్ డిమాండ్ రో బ్యాక్'', ''ప్రపంచబ్యాంక్ షరతులను సభ ముందు ఉంచాలి'' అని నినాదాలు)

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి: మీ ఎనర్జీని వేస్ట్ చేసుకోవద్దు. మీ గొంతులు ఎండిపోతాయి.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: మా సభ్యులను మాట్లాడనివ్వకపోతే మిమ్ములను ఒక్క ఇష్యూలో కూడ మాట్లాడనివ్వం .

మేడమ్ స్పీకర్: ఇటీజ్ నాట్ కరక్ట్. ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.

(సి.పి.ఎమ్ సభ్యుల నుంచి ''పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనేఉపసంహరించాలి'' – ''ప్రపంచ బ్యాంకు షరతులను సభ ముందు ఉంచాలి'' అన్న నినాదాలు)

మేడమ్ స్పీకర్: ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: నర్సింహయ్యా, ఇది మంచి పద్ధతి కాదు. మీరు ఈ రకంగా చేసినట్లయితే మిమ్ములను ఒక్క ఇష్యూలో కూడ మాట్లాడనివ్వం .

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: నర్సింహయ్య గారూ, దయచేసి మీ మీ సీట్లకు వెళ్లి కూర్చోండి.

శ్రీ ఎన్. నరసింహయ్య: – హౌస్ అడ్జర్న్ చేసి మమ్ములను మాటాడనివ్వండి

మేడమ్ స్పీకర్: హౌస్ అడ్జర్న్ చేస్తే మీరెలా మాట్లాడతారు?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: సి.పి.ఎమ్ డౌన్ డౌన్ – మీరు మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు తిరిగి పోడియం వద్దకు వచ్చారు. ''వుయ్ వాంట్ రోల్ బ్యాక్'', ''పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి'' అంటూ నినాదాలు)

ఉ.10.20

(అధికారపక్షం నుంచి ''వుయ్ వాంట్ కాంగ్రెస్ గో బ్యాక్'' అన్న నినాదాలు)

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి ''దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం నశించాలి'' అన్న నినాదాలు)

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నేను మరొకసారి అప్పీల్ చేస్తున్నాను. నేను జవాబు చెప్పడానికి సిద్ధంగా వున్నాను. నేను ఇమీడియట్‌గా జవాబు ఇస్తాను. కాబట్టి దయచేసి సహకరించవలసినదిగా కోరుతున్నాను. నేను జవాబు చెప్పడానికి సిద్ధంగా వున్నాను. ఈ రోజు వారందరు గంటల తరబడి మాట్లాడారు. మేము కూడా గంటల తరబడి అన్నీ విన్నాము. నన్ను జవాబు యివ్వనీయండి. నేను జవాబు ఇచ్చిన తరువాత ఒక పొలిటికల్ పార్టీగా వారు ఏమి చేయవలెనో అది చేసుకోవచ్చు. జవాబును అడ్డుకోవడం మంచి పద్ధతి కాదు. దయచేసి సహకరించవలసినదిగా కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్:- దయచేసి మీరందరు మీ మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

( గౌరవ సభ్యులందరు వారి,వారి స్థానాలలో కూర్చున్నారు)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- మేడమ్ స్పీకర్, ముఖ్యమంత్రిగారు వెంటనే జవాబు ఇవ్వడానికి ఒప్పుకున్నందుకు చాలా సంతోషం . అంతకంటే ముందు బి. జె.పి. సభ్యుడు మధ్యలో వున్నందువలన 5 నిమిషాలు వారి స్పీచ్‌ని పూర్తి చేయించి , తరువాత వెంటనే ముఖ్యమంత్రిగారి జవాబు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా కోరుతున్నాను. మేము మరల వారిని కోరేది ఏమిటంటే ముఖ్యమంత్రిగారి జవాబు వారి వాక్ చాతుర్యంతో గాకుండా రోల్ బ్యాక్ చేసే కార్యక్రమం గురించి మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- నేను కూడా అదే చెప్పాను. రవీంద్రనాథరెడ్డిగారు కన్‌క్లూడ్ చేసిన వెంటనే ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పడానికి రడీగా వున్నారు.

## చర్చ

## రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి రంగం , సంబందిత అంశాల గురించి

(కొనసాగింపు)

డా. ఆర్ రవీంద్రనాథరెడ్డి:- అధ్యక్షా, ఈ హౌస్‌లో వున్న సభ్యులకు ఎంతయితే తపన, బాధ వున్నదో మాకు కూడా అంతే తపన, బాధ వున్నది. ఈ బాధను వారు ఒక రకంగా, మేము ఒక రకంగా బయటపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. కానీ దురదృష్టం కొద్దీ మాకు అడ్డము తగులుతున్నారు. నాది వంద మీటర్ల పరుగు నుంచి మారథాన్ వరకు వచ్చేసిందని మనవిచేస్తున్నాను. అసలు విషయానికి వస్తే నేను మాట్లాడడం వారికి ఇష్టం వున్నట్లు లేదు. కనుక త్వరగా ముగించి ముఖ్యమంత్రిగారి జవాబు కొరకు అందరం వేచి వుందాము. నేను ఇచ్చే కొన్ని సజషన్స్‌ను ఖచ్చితంగా పాటించి ఆ ప్రకారంగా ధరల పెరుగుదల విషయంలో ఆలోచన చేయమని గట్టిగా కోరుతున్నాను. ఈ ప్రభుత్వం మొట్టమొదటిగా వ్యవసాయ రంగాన్ని విలన్‌గా చిత్రీకరించింది. అదే విధంగా విద్యుత్ బోర్డును కూడా చిత్రీకరించింది. 41 శాతం మీటరింగ్ కరెంటు అవుతుంది. 59 శాతం ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ అవుతాయి. ఇవన్నీ కలిపి అగ్రికల్చర్ సెక్టారుకు డంప్ చేశారు. అంటే 59 శాతం రైతులు వాడుకున్నారు, గనుక రైతులను మెయిన్ విలన్స్‌గా చెబుతున్న దానిని నిర్ధ్వంధంగా నేను ఖండిస్తున్నాను. ఈనాడు రైతులను ఆదుకోవలసిన అవసరం ఎంతయినా వున్నది. కంజ్యూమర్ మిక్స్ అని పెనాల్టీ వేస్తున్నారో, లేకపోతే ధరలు పెంచుతున్న దాని విషయం ఆలోచించండి. హై టెన్షన్, లో టెన్షన్ కరెంటు వాడుతున్న ఇద్దరికీ సమానంగా ధరలు పెంచండి .

అలా గాకుండా ఓన్లీ  ఎల్. టి కంజ్యూమర్స్ మీద మాత్రమే భారం మోపి హెచ్. టి. కంజ్యూమర్స్‌ను వదలి వేయడం న్యాయం కాదని నేనుమరొకసారి మనవిచేసుకుంటున్నాను.

ఉ. 10. 30

ఈయొక్క విద్యుత్ రిఫార్మ్స్‌కు సంబంధించి ఒక సబ్ కమిటీని మంత్రులతో ఏర్పాటు చేశారు. ఆ కమిటీ వారు 47 శాతం విద్యుత్తు వ్యవసాయ రంగానికి పోతోందని నిర్ధారణ చేశారు . దీనికి సంబంధించి కూడా ఏవిధంగా డిస్క్రిపెన్సీ వుందో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఎపియస్ఇబి వారి ఎనర్జీ ఆడిట్ 1988 సెప్టెంబర్ 3 న జరిగింది . ఆ ఆడిట్ ప్రకారం 30 . 6 శాతం ఎగ్రికల్చర్ సెక్టార్‌కు వాడబడుతున్నట్లు చెప్పారు. సబ్ కమిటీ వారు చెప్పిన 47 శాతం యిక్కడ 30 . 6 శాతానికి తగ్గింది . సెంట్రల్ అథారిటీ అధికారి యస్ . యన్ . రాయ్ లెక్క ప్రకారం 35 శాతం విద్యుత్తు మాత్రమే ఎగ్రికల్చర్ రంగానికి వాడబడుతున్నట్లు చెప్పారు. వీటన్నింటిని బట్టి ఆలోచిస్తే ఏది వాస్తవం, ఏది అవాస్తవం అనేది అనుమానం కలుగుతుంది . 41 శాతం మీటర్ అవుతుంది , 59 శాతం మీటర్ కావడం లేదని అంటున్నారు . 59 శాతం ట్రాన్స్‌మిషన్, 38 శాతం డిస్ట్రిబ్యూషన్ లాసెస్ అంటున్నారు . 59 శాతం నుండి 38 శాతానికి వచ్చిందనుకుంటే వ్యవసాయరంగానికి 28 శాతం మాత్రమే ఖర్చవుతుంది. ఏ ఆధారంగా వారు ఈ ఎస్టిమేషన్‌కు వచ్చారు? ఈ రాష్ట్రంలో 20 లక్షల పంప్‌సెట్స్ వున్నాయి. వాటికి ఎంత విద్యుత్ ఖర్చవుతోందనేది ప్రభుత్వం చెప్పడం జరిగింది. కానీ వాస్తవాలను లెక్కలోకి తీసుకోండి . ఉన్న బావుల్లో 30 శాతం బావులు ఎండిపోయాయి . రోజుకు తొమ్మిది గంటలు కరెంట్ యిస్తున్నట్లు చెబుతున్నది కరెక్టు కాదు . అలాగే ఎన్నో బావులకు కరెంట్ డిస్కనెక్ట్ అయింది . వీటన్నింటినీ లెక్కలోకి తీసుకోకుండా నింద వ్యవసాయం మీద వేస్తే ఎవరూ చలించరు అని మనవి చేస్తున్నాను . భవిష్యత్తులో రైతాంగం మిమ్ములను క్షమించరు అని మనవి చేస్తున్నాను .

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి చప్పట్లు )

మీరు వ్యవసాయ రంగానికి, పారిశ్రామిక రంగానికి ముడి వేశారు . వ్యవసాయం రెండింతలు, మూడింతలు, ఐదింతలు పెరిగింది . పారిశ్రామికరంగం పెరగడం లేదని కాకి లెక్కలు చెప్పారు . 1985 – 86 లో 2569 మిలియన్ యూనిట్స్ మాత్రమే వ్యవసాయ రంగానికి వాడబడింది . అదే పారిశ్రామిక రంగంలో 5485 మిలియన్ యూనిట్స్ వాడడం జరిగింది . 1996–97 సంవత్సరం నాటికి 12,583 మిలియన్ యూనిట్స్ వ్యవసాయ రంగానికి , 7476 మిలియన్ యూనిట్స్ పారిశ్రామిక రంగానికి వెచ్చించబడిందని చెప్పారు . పది సంవత్సరాల కాలంలో వ్యవసాయ రంగంలో ఎంతో అభివృద్ధి సాధించబడింది . పారిశ్రామిక రంగంలో సాధించిన అభివృద్ధి కంటే వ్యవసాయ రంగంలో ఐదింతలు అభివృద్ధి వుందని చెప్పారు . వ్యవసాయ రంగంలో ఐదింతలు పెరుగితే, పారిశ్రామిక రంగంలో పదింతలు, 15 ఇంతలు పెరుగుదల వుంది. వేలిడిటీ ఎక్కడ వుందని అడుగుతున్నాను . మెట్ట ప్రాంతాల లోని బావుల గురించి ఖచ్చితంగా మరొకసారి మాట్లాడదలచుకున్నాను . మెట్ట ప్రాంతాల ప్రజలను ఆదుకోవలసిన అవసరం వుంది . కంజూమర్ మిక్స్, కంజూమర్ సబ్సిడీ, క్రాప్ సబ్సిడీ యివ్వవలసిన అవసరం వుంది . మెట్ట ప్రాంతాల ప్రజలు లక్ష రూపాయలో, లక్షన్నర రూపాయలో పెట్టి బావితవ్వి, మోటర్ కొని, మీరు పెంచిన విద్యుత్ ఛార్జీలను కట్టడం మొదలు పెడితే వారు భూమిని ఏమాత్రం మిగుల్చుకోలేరు. లీజుకు యివ్వడమో, అమ్ముకొని పట్టణాలకు పోవడమో జరుగుతుంది . మొత్తం వ్యవసాయ బావుల్లో 70 శాతం బావులు తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో వున్నాయి . ప్రభుత్వం కరెంట్ ఛార్జెస్ పెంచడం వల్ల గ్రామాల్లో వారికి గిట్టుబాటు కాక భూములు అమ్ముకొని పట్టణాలకు పోవడమో , లేక ఎక్స్‌ట్రీమిజానికి దారి తీయడమో, లేక అభివృద్ధి కుంటుపడడమో జరిగే ప్రమాదం వుంది . అందువల్ల ఆలోచన చేయండి . గతంలో ఇప్పుడు వున్న ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, ట్రాక్టర్ రేట్లు, వ్యవసాయ పనిముట్ల రేట్లను పోల్చండి . అప్పటికి, ఇప్పటికి ఎన్నోరెట్లు రేట్లు పెరిగాయి . రైతు మీద అధిక భారం పడుతోంది . వ్యవసాయోత్పత్తుల మద్దతు ధరలను కూడా ఒకసారి చూడవలసిందిగా కోరుతున్నాను . అందులో మార్జినల్‌గా

యింక్రీజ్ వుంది . విద్యుత్ ఛార్జీలను ప్రభుత్వం పెంచదలచుకున్నప్పుడు, వ్యవసాయోత్పత్తుల ధరలను కూడా దృష్టిలో వుంచుకొని పెంచవలసిన అవసరం వుంది . విద్యుత్ ఛార్జీల పెంపుదల విషయంలో పునరాలోచన చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . వ్యవసాయ రంగానికి సంబంధించి మీకు వచ్చే టారిఫ్ రు . 450 కోట్లు మాత్రమే . ఆయకట్టు ప్రాంతాలలో ఫ్లో యిరిగేషన్ వున్న చోట్ల , రు . 220 మాత్రమే రెండు పంటలకు వసూలు చేస్తున్నారు . లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి ప్రాజెక్టులు కట్టించి , ఫ్లో యిరిగేషన్ యిచ్చి నామమాత్రంగా పన్ను వసూలు చేస్తూ, మెట్ట ప్రాంతంలో వారు తమ స్వంత ఖర్చుతో మోటర్ పెట్టుకొని, బోర్‌వెల్ త్రవ్వుకుని, విద్యుత్ కనెక్షన్ కొరకు నాలుగైదు సంవత్సరాలు పడిగాపులు పడుతూ వుంటే, అటువంటి వారిపైన మాత్రం అధిక భారం వేస్తున్నారు . మెట్ట ప్రాంత రైతులను ఒక రకంగా ఆయకట్టు రైతులను మరొక రకంగా చూస్తూ డిస్క్రిమినేషన్ చూపడమనేది చాలా అన్యాయం . మెట్ట ప్రాంత రైతులకు పూర్తిగా వెసులుబాటు కల్పించాలి . వీరికి కరెంట్ సబ్సిడీ యివ్వాలి . అవసరమైతే కరెంట్‌ఛార్జీలను మాఫీ చేయాలి .

( కాం గ్రెస్ పార్టీ సభ్యుల నుండిచప్పట్లు )

పంటలో 46 శాతం పంటను మెట్ట ప్రాంతాల రైతులు పండిస్తున్నారు . మిగతా పంట ఫ్లో యిరిగేషన్ క్రింద పండుతోంది వ్యవసాయ రంగం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరం వుంది . డిపిఎపి, కరువు ప్రాంతాలను దృష్టిలో వుంచుకొని వాటికి మాత్రం రు. 50 తగ్గించడం సరియగు పద్ధతి కాదు . దానిలో రేషనల్ లేదని మనవి చేస్తున్నాను . ' హ్యావ్స్ విల్ మేక్ హే, హ్యావ్ నాట్స్ విల్ మేక్ వే ' అన్నట్లు ఫ్లో యిరిగేషన్ రైతులకు సంబంధించి దె ఆర్ మేకింగ్ హే, వేర్ యాజ్ డ్రై యిరిగేషన్ ఏదయితే వుందో దె ఆర్ మేకింగ్ వే . దీని విషయం జాగ్రత్తగా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను . దీని వల్ల ప్రాంతీయ అసమానతలు తలెత్తే ప్రమాదం కూడా వుంది . కానీ అందుకు ఇది కారణమైతే క్షమించవలసిన అవసరం లేదు . జాగ్రత్తగా ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను . అధ్యక్షా, ముగించే ముందుగా కొన్ని సజెషన్స్ యివ్వదలచుకున్నాను . ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ విషయం ప్రస్తావించదలచుకున్నాను . వాటికి సంబంధించి నేషనల్ ఏవరేజ్ 21. 8 శాతం వుంది . మన రాష్ట్రం ఏవరేజ్ 38 శాతం వుంది . ఇంటర్‌నేషనల్ స్టాండర్డ్ 9 నుండి 12 శాతం వరకు వుంది . ప్రతి ఒక శాతం మిగులుకు రు. 62 కోట్లు ఆదా చేయగలం . దానివల్ల రు. 1500 కోట్లు సేవ్ చేయగలం . ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ మీద కాన్‌సెన్‌ట్రేట్ చేసి వాటిని తగ్గించండి . అందువల్ల ఏమాత్రం ప్రైస్ హైక్ లేకుండానే రైతులను ఆదుకోగలుగుతాము . ప్రజలు మెచ్చుకుంటారు, ప్రభుత్వానికి పేరు వస్తుంది . ప్రభుత్వానికి గుర్తింపు వస్తుంది. ఇంతవరకు ఉద్యమాలు చేసిన ప్రతిపక్షాల వారు నీరుకారిపోతారు . ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ తగ్గించడానికి కొన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పారు . 1997లో దీని మీద వైట్ పేపర్ యిచ్చారు. దీనికి సంబంధించి రు . 1700 కోట్లు ఖర్చు చేస్తే ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ నేషనల్ లెవెల్‌కు రావచ్చునని చెప్పారు . 1996 – 97 సంవత్సరం నుండి 1998 – 99 సంవత్సరం వరకు రు .2182 కోట్లు ఖర్చు చేయడం జరిగినా ఒక్క శాతం కూడా ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ తగ్గలేదని మనవి చేస్తున్నాను . ఎంత ఖర్చు చేసినప్పటికీ నష్టాలను మాత్రం తగ్గించలేకపోతున్నాము . దీని విషయం ఒకసారి ఆలోచించాలని మనవి చేస్తున్నాను . పవర్ ఎగ్రిమెంట్‌లో ట్రాన్స్‌పరెన్సీ వుంచవలసిన అవసరం వుంది . పవర్ ప్రాజెక్ట్స్ ఐపిపి కి మనం గ్యారంటీ యిచ్చాము . వాళ్ల యిన్‌వెస్ట్‌మెంట్ మీద 16 శాతం రిటర్న్ యిస్తామని గ్యారంటీ యివ్వడం జరిగింది . పియల్‌యఫ్ 65 శాతంమాత్రమే మనం చెప్పాము . అంటే ఆశ్చర్యకరంగా 35 శాతం చేసినా చేయకపోయినా, 65 శాతం రిటర్న్స్ వచ్చే విధంగా చేస్తున్నాము . ఆఎగ్రిమెంట్ వల్ల ఈ ప్రమాదం వుంది .. దీనివల్ల కంజూమర్‌మీద భారం పడుతుందని మనవి చేస్తున్నాను ఈనాడు చేసుకున్న ఎగ్రిమెంట్ వల్ల ప్రైవేట్ కంపెనీలకు, ఇక్కడి కంపెనీలకు విద్యుత్తును అమ్ముకోవడానికి సౌలభ్యం కల్గించారు . ఈనాడు హెచ్‌టి లాసెస్ 12 శాతం వరకు వుంటే ప్రైవేట్ కంపెనీల నుండి ఛార్జ్ చేసేది 2 శాతం మాత్రమే . మిగతా 10 శాతం లాసెస్ ఎవరు భరించాలి? ఎలక్ట్రిసిటీ బోర్డ్ భరించాలా, లేక కంజూమర్ భరించాలా? అది చెప్పవలసిన అవసరం వుంది . ఇలాంటి తప్పుడు ఎగ్రిమెంట్స్ ఏవయితే వున్నాయో వాటిని రెవ్యూ చేసి సరిచేయవలసిందిగా

మనవి చేస్తున్నాను . మోడ్రనైజేషన్ విషయం కూడా ప్రస్తావించదలచాను . ఎగ్జిస్టింగ్ ప్లాంట్స్ ఎన్నో వున్నాయి . వాటిని మోడ్రనైజ్ చేయండి . పియల్‌యఫ్ తగ్గుతూ వున్న వాటిని పెంచడానికి ప్రయత్నం చేయండి . క్రొత్త ప్లాంట్స్‌ను స్థాపించడం కంటే పాతవాటిని మోడ్రనైజ్ చేయడం వల్ల డబ్బు ఆదా కావడమే కాకుండా కరెంట్ ఉ త్పత్తి మెరుగై ఎక్కువ కరెంట్ ఉత్పత్తి కావడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను . అదేవిధంగా పర్సెంటేజ్ ఆఫ్ మీటరింగ్ ఆఫ్ బిల్స్ పెంచవలసిన అవసరం వుంది. అది 41 శాతం నుండి 51 శాతం వరకు పెరుగుతే కొంత ఎకౌంటబిలిటీ , ట్రాన్స్‌ప రెన్సీ పెరుగుతుందని మనవి చేస్తున్నాను . ప్రైవెటైజేషన్ ఆఫ్ పవర్ డిస్ట్రిబ్యూషన్ ఏదయితే వుందో అది చాలా యింపార్టెంట్ . 33 కెవి సబ్ స్టేషన్ నుండి క్రింది స్థాయి వరకు ప్రైవెటైజ్ చేయండి . వారికి అప్పచెబితే వారు చక్కగా మేనేజ్ చేసుకోగలరు . వారు డిస్ట్రిబ్యూషన్ చేయగలరు, రెవిన్యూ వసూలు చేయగలరు .

ఉ.10.40

కాస్టు సబ్సిడీ గురించి మళ్లీ చెబుతున్నాను. కన్స్యూమర్ మిక్స్‌కి రావలసిన అవసరం ఉంది. (మానిటరింగ్ ఆఫ్ ద పవర్ యూనిట్సు) చాలా అవసరం . ఎంత ఉత్పత్తి అవుతోంది, ఎంత పోతోంది అనే వాటిమీద బోర్డుకు సరైన మానిటరింగ్ లేకపోవడం వల్ల ఎంత ఉత్పత్తి అవుతోందో, ఎంత సప్లయి అవుతోందో తెలియడం లేదు. ఎఫెక్టివ్ మానిటరింగ్ విషయంలో సరైన చర్యలు తీసుకుంటే, సరైన పద్ధతిలో నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది. Judicial mix up of power is also important. There must be order of priority. హైడ్రో ఎలక్ట్రిసిటీ చీపెస్ట్ పవర్. అయినా 'నాఫ్తా' కు వెడుతున్నాం . చిన్న చిన్న హైడల్ పవర్ ప్రాజెక్టులు కృష్ణా వంటి నదుల మీద కట్టుకోడానికి చొరవ తీసుకోవాలి. అలాగే గ్యాస్‌కి అవకాశం ఇవ్వండి. థర్మల్‌కు అవకాశం ఇవ్వండి. (నాన్ కన్వెన్షనల్ పవర్)కు కృషి చేయండి. ఎక్స్‌పెరిమెంట్స్ చేయండి. కన్స్యూమర్సుకు తక్కువ ధరకు పవర్ ఇవ్వండి. సభ అంతా నావైపే దృష్టి మళ్లించి చూస్తున్నారు, కనుక ...

(అంతరాయం)

ముఖ్యమంత్రి గారు సభలోకి తిరిగి వచ్చేంత వరకూ నన్ను కొనసాగించమని కొందరు అంటున్నారు .... అధ్యక్షా , నన్ను డిస్టర్బు చేస్తున్నారు, నేను చెప్పనిది నా నోట్లో పెడుతున్నారు. ప్లీజ్, మెంబర్సును రిక్వెస్టు చేస్తున్నాను. చివరగా ప్రభుత్వానికి ఇచ్చే సలహా ఏమిటంటే, 59 శాతం కరెంటు వృధాగా, మీటర్ కాకుండా నష్టం జరుగుతోంది. ఆ 59 శాతం సరైన మీటరింగ్ చేయించండి. ఇవన్నీ సరి చేశాక, అప్పటికీ డెఫిసిట్ ఉంటే, అన్ని పార్టీల వారిని పిలిచి, ట్రాన్స్‌పరెంట్‌గా మాట్లాడి వారి ముందు పెట్టండి. అప్పుడు తప్పకుండా ఒప్పుకుంటారు. ప్రజలకు ట్రాన్స్‌పరెంట్‌గా చూపించండి. ఆ విధంగా మోడరేట్‌గా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

( డా.ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఈ రోజు ఎంతో ముఖ్యమైన సబ్జెక్టు పవర్ మీద మాట్లాడుకుంటున్నాం . ఈ పవర్ అనేది అన్ని రంగాలకు, రాష్ట్ర భవిష్యత్తుకు చాలా ప్రధానమైనది, ఆధారమైనది. అలాంటి ముఖ్యమైన సబ్జెక్టు మీద చాలామంది మాట్లాడేటప్పుడు కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. ఒక్కొక్కసారి కొంత సమయం వృధా అయినప్పటికీ, ఉదయం నుంచి 2 గంటల సమయం వృధా అయినప్పటికీ, ఈ రోజు మనం ఆలోచిస్తే ఈ సబ్జెక్టు మీద బాగా డిస్కస్ చేసి, వాల్యూబుల్ సజెషన్స్ ఇస్తే మనం వాటిని ఇంప్లిమెంటు చేయడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు రవీంద్రనాథ్‌రెడ్డి గారు కొన్ని సజెషన్సు ఇచ్చారు. కొంతమంది నుంచి తప్ప, పెద్దగా సజెషన్సు రాలేదు. అయితే గవర్నమెంటు ఆబ్జెక్టు ఆలోచిస్తే, ఈరోజు ఓవరాల్‌గా జీవనప్రమాణాలు ఏ విధంగా పెంచాలి, పేదరికాన్ని ఏ విధంగా తొలగించాలి,ఆర్థికాభివృద్ధి ఏ విధంగా చేయాలి అనేవి

ప్రభుత్వం ప్రయారిటీగా పెట్టుకుని, ఆబ్జెక్టివ్స్‌గా పెట్టుకుని ముందుకు పోతున్నాం . అందుకని ఈరోజు మనం ఆలోచిస్తే, భారతదేశంలోనే కాకుండా ఎక్కడెక్కడ మంచి ఆలోచనలు వచ్చినా, అక్కడ నుంచి ఆ ఆలోచనలను తీసుకోవడం, అదే మాదిరిగా రిఫారమ్సులో కూడా ఏలాంటి రాజీ లేని పోరాటం చేస్తూ ముందుకు పోతున్నామని మీకు తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా చూస్తే, రిఫారమ్సు అన్నీ కేంద్రంలో 1991లో ప్రారంభమైతే 6-7 సంవత్సరాల తర్వాత రాష్ట్రాలలో ఈ రిఫారమ్సు స్టార్టు చేయడం జరిగింది. అందులో కూడా మన ఆంధ్రరాష్ట్రం ప్రజలు ముందుకు పోతున్నాం. ఆ విధంగా ఈరోజు చాలా రాష్ట్రాలు రిఫా మ్సుకి పోతున్నాయి. ఈ రిఫామ్సు విషయంలో ప్రజలు నమ్మకం పెట్టుకుని, దాని వల్ల లాభం జరుగుతుందని నమ్మి, చాలా స్పష్టంగా, క్లియర్‌గా మొన్న ఎన్నికలలో మాన్‌డేట్ ఇచ్చారని మీకు తెలియజేసుకుంటున్నాను. ఇదే హౌసులో రిఫామ్సుకు వ్యతిరేకంగా కొందరు మాట్లాడేరు, అవి పనిచేయవని చెప్పి ఊరూరికీ తీసుకుపోయి చెప్పినప్పటికీ, ప్రజలు నమ్మకుండా ప్రభుత రిఫారమ్సు మంచి ఫలితాలు వస్తాయని, ఆరోజు ఓట్లు వేయడం జరిగింది. క్లియర్ మాన్‌డేట్ ఇచ్చారు. రిఫా మ్సు ద్వారా ఒక్కసారిగా రిజల్ట్సు వస్తాయని కాదు. కొన్ని సంవత్సరాలు ఫేస్ చేసినా, ఈ ప్రపంచానికి రిఫా మ్సు తప్ప వేరే మార్గం లేదని, అందరూ ముందుకు పోతున్నారని మీకు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా, ప్రభుత్వాన్ని ట్రెడిషనల్‌గా రన్ చేయకుండా, ఇన్నోవేటివ్‌గా కార్యక్రమాలు తీసుకోవడం, ఆ విధంగా ప్రజలను భాగస్వాములను చేసి, నూతన విధానాలతో ముందుకు పోతున్నాం . అలాంటప్పుడు కొన్ని హార్డ్ డెసిషన్సు తీసుకోవడం తప్పలేదు. ఆ విధంగా హార్డు డెసిషన్సు తీసుకున్నాం. పోయిన 5 సంవత్సరాలలో సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు బ్యాలన్సు చేస్తూ, పేదవారిని అన్ని విధాలా ఆదుకుంటూ, తాత్కాలిక ప్రయోజనాలే ప్రధానంగా కాకుండా దీర్ఘకాలికంగా, ఈ రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడానికి ముందుకు పోతున్నాం .ఆ విధంగా పోతూ, పవర్ రిఫామ్సును చాలా ముఖ్యంగా గుర్తించడం జరిగింది . ఈ సందర్భంగా చూస్తే, according to the labour leader, Paul Keating, Australian Prime Minister from 1991 to 1996, leadership is not about being nice; it is about being right and being strong. That is what he said and exactly that is what we are doing in Andhra Pradesh. ఏవో హామీలు చేయడం కాకుండా, ఏదైతే చేయగలుగుతామో, ఏదైతే చేస్తామని అనుకుంటామో అది చేస్తున్నాము. ఏదైతే చేయలేమో దానిని నిర్మొహమాటంగా చెప్పాము. ఆ విధంగా ప్రజలలో కూడా ...

(ప్రతి పక్షాల నుంచి అంతరాయం)

చెప్పేటప్పుడు ఓపిక ఉండాలి. అవర్స్ టుగెదర్ మీరు మాట్లాడితే నేను గమ్మున కూర్చుని, అన్నీ విన్నాను, ఇప్పుడు మీకు ఓపిక లేకపోతే ఎలా?

ఉ. 10 .50

నేను మీకు ఏదయితే చెప్పానో అదే చేశాను . మీరు కూడా ఎన్నికలలో అంతా చెప్పారు . ఉచితంగా కరంటు ఇస్తామని మీరు కూ డా చెప్పారు మీకు ఎక్కడ నుండి ఏమీ రాలేదు . అందుకనే ఓడించారు, మీమాటల మీద నమ్మకం లేక మీకు వోటువేస్తే ఉన్న కరంటు కూడా పోతుందని మీకు వోటు వేయకుండా మాకు వోటు వేశారు . వినండి . ఏన్నో చెప్పారు ఎన్నికలలో . నేను చెప్పాను ఉచితంగా కరంటు ఇవ్వలేననీ, తప్పకుండా కరంటు చార్జీలు పెరిగే అవకాశం ఉంది . మీకు ఇష్టమయితే వేయండన్నప్పుడు, కాంగ్రెస్ చెప్పినట్లు ఉచితంగా కరంటు ఇస్తామని అంటూ, రేపటినుండి కరంటు రాకపోతే ఇబ్బంది అవుతుందని మేము కాంగ్రెస్‌ను నమ్మము, వారు ఎప్పుడు సరిగా కరంటు ఇవ్వలేదని చెప్పారు . అక్కడ చెప్పడం కాదు, దానికి ప్రత్యేక కారణాలు వున్నాయి . ప్రత్యేక సమస్యలు వున్నాయి , నేను ప్రజలతో ఈ మాటే చెప్పాను ఇందులో ఎక్కడా దాపరికం లేదు ఈరోజు ఏనో చెప్పి రేపు మరొకటి చెప్పడం కాదు నేను చేయలేనిది చెప్పను . నేను ఏ విధంగాచెబుతానో అదేచేస్తాను . ప్రజల సమక్షంలో రెండు నెలలు ఎన్ని కలు జరిగాయి . రేపు కూడా మళ్లీ ఎ న్నికలు జరుగుతున్నాయి . నాకేమీ బాధలేదు . నేను మిమ్ములను నమ్మలేదు, ప్రజలను నమ్మాను . వారు ఏ నిర్ణయం చేసినా బాధ లేదు . మీమాదిరిగా మోసపూరితమయిన మాటలు చెప్పడానికి సిద్ధంగా లేను . చెప్పబోను . ఎప్పుడూ రాజకీయాలలో . . .

( అంతరాయం )

అధ్యక్షా, నేను సిద్ధంగా వున్నాను , నేను ఎప్పుడూ ప్రజలతో వున్నాను వుంటాను ప్రజల సమక్షంలో వున్నాను . ఇందులో ఎటువంటి అనుమానం అవసరం లేదు, మీరేమి చేసినా ప్రయోజనం లేదు .

( అంతరాయం )

వినండి . నేను మాట్లాడిన తరువాత చెప్పండి . దయచేసి మీరు అర్థం చేసుకోవాలి 37 మంది నుండి ఇద్దరికి వచ్చారు ప్రపంచబ్యాంకు గురించి చెప్పారు రకరకాలుగా గ్రామగ్రామానికి వెళ్లి చెప్పారు మీ మాట ఎవరూ వినే పరిస్థితి లేదు .

( అంతరాయం )

మీరు కూర్చోండి . భరించతేకపోతే ఎట్లా ? వాస్తవాలను డైజెస్ట్ చేసుకొనే పరిస్థితిలోలేరు. వినే పరిస్థితిలో లేరు . కూర్చోండి .

( అంతరాయం )

అధ్యక్షా, ఈ రోజు ఏదయితే విద్యుత్ విషయానికి సంబంధించి ప్రపంచం మొత్తం అభివృద్ధికి మూలకారణం అది పవర్ లేకపోతే అభివృద్ధి లేదు. ఆ విధంగా ఎలక్ట్రిసిటీ ఓవరాల్ అభివృద్ధి కోసం, ఓవరాల్ డెవలప్‌మెంట్ కోసం, మనం ఆర్థికంగా డెవలప్ కావాలన్నా, ఇండస్ట్రీలు కావాలన్నా, వ్యవసాయం జరగాలన్నా సర్వీసు సెక్టారు అభివృద్ధి కావాలంటే పవర్ లేకపోతే ఏమి జరగదు అని తెలియజేస్తున్నాను . ఆవిధంగా ఆలోచిస్తే . . .

(అంతరాయం )

వినే ఓపిక లేకపోతే ఎట్లా ? ఓపిక వుండాలి . ఆ విధంగా చెప్పాలంటే ప్రపంచదేశాల అభివృద్ధి ఆ రాష్ట్రాల అభివృద్ధి ముఖ్యంగా విద్యుత్ ఎంత ఉపయోగిస్తారో దానినిబట్టి కొలమానంగా వుంటుందని తెలియజేస్తున్నాను. ఈరోజు ప్రపంచవ్యాప్తగా చూస్తే, అభివృద్ధి చెందినదేశాలు, చెందుతున్న దేశాలు వాడుతున్న పవర్ గమనించినపుడు కెనడా 17,347 కెవి, యుఎస్ఏ 12,305 కెవి, అక్కడి ప్రజలు 1784 కెవి, సౌత్‌కొరియాలో 1649 కెవి, ఈ రకంగా వాడడం జరుగుతోంది . మన దేశంలో చూస్తే ఈరోజు మిత్రులు చాలా మాట్లాడుతున్నారు . భారతదేశంలో అన్నింటికంటే లోయెస్ట్ కరంటు వాడేది వెస్ట్‌బెంగాల్ . వీరు కేవలం 197 కెవి మాత్రమే వాడుతున్నారు . అదే కనుక అభివృద్ధి అయితే . . .

( అంతరాయం )

ఇంకా చాలా వున్నాయి . కూర్చోండి . భరించలేకపోతే ఎట్లా ? భరించాలి . వాస్తవాలు వినడానికి కఠినంగా వుంటాయి . కఠోరంగా వుంటాయి . భయంకరంగా వుంటాయి . విని వాటిని డైజెస్ట్ చేసుకొనే ఓపిక ఉండాలి . రాజస్థాన్‌లో 295 కెవి, కర్ణాటకలో 332 కెవి, మధ్యప్రదేశ్‌లో 365 కెవి, ఒరిస్సాలో 447 కెవి, తమిళనాడులో 449 కె వి, హర్యానాలో 508 కెవి,

మహారాష్ట్రలో 557 కె వి, గుజరాత్‌లో 686 కెవి, పంజాబ్‌లో 790 కెవి, కేరళలో కూడా చెబుతాను . ఆంధ్రప్రదేశ్ అయితే 480 కెవి .

( అంతరాయం )

వెస్ట్ బెంగాల్, కేరళలో ఏ విధంగా వుందో ఎన్నిరోజులు చెప్పించుకున్నా తీరేది కాదు . కేరళలో 1996-97 లెక్కల ప్రకారం 241 కెవి కరంటు వాడుతున్నారు వారికి వ్యవసాయం లేదు, పరిశ్రమలు లేవు హైడల్ జనరేషన్ ఇండ్లకు వాడడం తప్ప దేనికీ వాడే పరిస్థితి లేదు . కేరళ, వెస్ట్ బెంగాల్‌లో ఇండస్ట్రీలు పెట్టాలంటే ఎవరూ అడుగు కూడా పెట్టరు . ఆ బాధ లేదు . భయపడవద్దు . వినాలి .

( అంతరాయం )

అధ్యక్షా, 1994 కంటే ముందు పి . ఎల్.. ఎఫ్.. థర్మల్ లోడ్ స్టేషన్ల కెపాసిటీ చూచినపుడు, ఇంకా కొంచెం క్లారిటీ కావాలంటే 93.94 లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వున్నపుడు 345 కెవి ఉండగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ అయిదు సంవత్సరాలలో దీనిని 480 కి పెంచాము. 135 యూనిట్లు పర్ క్యాపిటా కన్‌జప్షన్ పెంచడం జరిగింది

ఉ.11.00

**(శ్రీ ఎన్.నరసింహయ్య చే అంతరాయం)**

నరసింహయ్యా, వినాలి, మీకు ఓపిక వుండాలి. నీకు ఓపిక లేదని నాకు తెలుసు. నువ్వు వినలేవు. అధ్యక్షా, పాపం సి.పి.ఎం.మిత్రులకు ఏదో అక్కడ కోచింగ్ ఇస్తారు, ఆ ఒక్క మాటా తప్ప వేరే మాటే తెలియదు వారికి. నాకు అసలు అర్థం కాదు కాని, వారు అక్కడ ఏమి చెప్పారో అదే మాట తప్ప వేరే మాట లేదు. నేను చెప్పేది విన్నాక, అవసరమైతే అడగండి. అనవసరంగా అడ్డు పడితే సమయం వృధా అవడం తప్ప లాభం వుండదు.

**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)**

శ్రీ ఎన్.నరసింహయ్య ః అయ్యా, నేను పార్టీ చెప్పిందే వింటున్నాను, కాని మీరు ప్రపంచ బ్యాంకు చెప్పింది వింటున్నారు. మీరే చెబుతున్నారు, 'ప్రజలంతా తిడుతున్నారు, జనవరిలో తగ్గిస్తామని'. అసలు విద్యుత్ చార్జీలు తగ్గిస్తారా లేదా అనేది ముందర చెప్పండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, పాపం ఎవరో బయట నుంచి చీట్లు పంపిస్తూంటే వీరు మాట్లాడుతూ వుంటారు. ఎవరూ లేకపోతే మైసూరారెడ్డిగారు వెళ్లి ప్రాంప్టింగ్ ఇస్తే మాట్లాడుతున్నారు.

శ్రీ ఎన్.నరసింహయ్య ః మీకు క్లింటన్ గారు వున్నట్లుగానా?

శ్రీఎన్.చంద్రబాబు నాయుడు ః మీకు మైసూరారెడ్డిగారే క్లింటన్ అయినట్లున్నారు.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : వారికి ప్రాంప్టింగ్ చేసేటటువంటి శక్తి సామర్ధ్యాలు నాకు లేవు కాని, వారు మాత్రం మిమ్మల్ని ప్రాంప్ట్ చేసే పరిస్థితి లభించదు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : 1994 కంటె ముందు పవర్ సెక్టార్‌ను నెగ్లెక్ట్ చేయడం ...............

(ఈ దశలో శ్రీ ఎస్.నరసింహయ్య, శ్రీ గుమ్మడి నరసయ్య **''వుయ్ వాంట్ రోల్ బ్యాక్''** అని నినాదాలిస్తూ 'వెల్' లోకి వచ్చారు.)

MADAM SPEAKER: First, let the Chief Minister complete his answer. Later, I will cetrainly give you a chance to ask for clarifications.

శ్రీ ఎన్.నరసింహయ్య : వారు అవాస్తవమైన విషయాలు చెబుతున్నారు. అనవసరంగా ఇతర రాష్ట్రాలతో పోల్చి చెబుతున్నారు. వీటన్నిటికంటె ముందు ముఖ్యంగా రేట్స్ 'రోల్ బ్యాక్' చేస్తారా లేదా అనేది చెప్పండి.

మేడమ్ స్పీకర్ : వారు రిప్లయ్ చెప్పిన తరువాత మీకు క్లారిఫికేషన్‌కు అవకాశం ఇస్తాను. ముందర సి.ఎం.రిప్లయ్ కానివ్వండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సభకు నేను అపీల్ చేస్తున్నాను. కమ్యూనిస్ట్ పార్టీకి, ఇతర పార్టీలకు అందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాన్ను. నేను చెప్పేది వినమనండి, విన్న తరువాత వారు చెప్పిన దానికి నేను సమాధానం చెబుతాను. వారు చెప్పింది నేను విన్నాను., వీరు చెప్పిందీ నేను విన్నాను. మరి నేను చెప్పింది కూడా మీరు వినాలి కదా?

మేడమ్ స్పీకర్ : వారు రిప్లయ్ చెప్పడం పూర్తి కానివ్వండి.

శ్రీ ఎన్.నరసింహయ్య : ప్రజలు రోల్ బ్యాక్ అడుగుతున్నారు, అది చెప్పమనండి. వారు అది చెప్పకుండా ఈ రాష్ట్రాన్ని, ఆ రాష్ట్రాన్ని పోల్చి చెప్పడం సరికాదు.

MADAM SPEAKER:Later, I will certainly give you an oppurtunity to ask for clarifications. Now, you please resume your seat. Let the Chief Minister complete his answer.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని రిప్లయ్ చెప్పమని అన్నారు గౌరవ ప్రతిపక్ష నాయకులు. వారిని రిప్లయ్ చెప్పనివ్వండి. రిప్లయ్ చెప్పిన తరువాత క్లారిఫికేషన్స్‌లో కాని, డిమాండ్ చేయడం కాని చేయవచ్చు. అలా కాకుండా రిప్లయ్ చెబుతూ వుంటే, గౌరవ సభ్యులు ఇద్దరు వెల్‌లోకి, పోడియం వద్దకు రావడం, రిప్లయ్ చెప్పకుండా అడ్డుకోవడం మంచిది కాదు. కమ్యూనిస్టులు మంచి సాంప్రదాయాలతో ప్రవర్తిస్తారని అంటారు. కాని వారే ఇలా చేయడం మంచిదిం కాదు. వారికి సభ ద్వారాను, మీ ద్వారాను అపీల్ చేస్తున్నాను. రిప్లయ్ అయిన తరువాత అడగవచ్చు.

(శ్రీ ఎన్.నరసింహయ్య, శ్రీ గుమ్మడి నరసయ్య, 'వెల్' నుంచి తమ స్థానాలకు వెళ్లిపోయారు)

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని మీద్వారా నేను కోరుతున్నాను. ప్రొవోక్ చేయవద్దు. మన రాష్ట్రానికి సంబంధించిన విషయాలను చెప్పండి. ఈ రాష్ట్రంలో మీరు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకుంటున్నారా లేదా అనేది

చెప్పండి. అంతే కాని వెస్ట్ బెంగాల్‌లో అట్లా వుంది, ఇట్లా వుందంటే ఈ రాష్ట్ర ప్రజలు ఓట్లు వేసింది, ఎన్నుకున్నది ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని. ఈ రాష్ట్ర ప్రభుత్వం పెర్‌ఫార్మెన్స్ ఎట్లా వుందని అడుగుతున్నారు. ఇంతకు ముందుకంటె మేలైన పెర్‌ఫార్మెన్స్ ఇస్తుందా అని ఆలోచన చేస్తున్నారు. దయచేసి ప్రొవోక్ చేయకుండా వున్న విషయాలను చెప్పమనండి. వీటన్నిటికంటె ముఖ్యంగా, పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరిస్తారా లేదా అనేది చెప్పమనండి. ఎందుకు అనవసరమైన విషయాలన్నీ?

శ్రీ వై.రామకృష్ణుడు : మేము రిప్లయ్ ఎట్లా చెప్పాలో వారే మాకు చెప్పి, మళ్లీ ఆ విధంగా చెప్పండి అని చెప్పడం సమంజసం కాదు. రిప్లయ్ చెప్పే హక్కు ప్రభుత్వానికి వుంది. అంతే కాదు, రాజశేఖర రెడ్డిగారు చెప్పినట్లుగా, ఈ స్టేట్ యొక్క పెర్‌ఫార్మెన్స్ ఎట్లా వుందో తెలియాలంటే, comparative statement is very important. That is why the Chief Minister is comparing our State with other States, so that we know the performance of our State.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : ప్రతిపక్ష నాయకులు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. మనం భారత దేశంలో అంతర్భాగమై వున్నాము. ఇంతకు ముందు మాట్లాడుతూ ........

(కాంగ్రెస్ బెంచెస్ వైపు నుంచి 'ఓహో' అని వినవచ్చింది)

ఆహో, ఓహో ఏమిటి? చెప్పేది వినండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : ఇటలీతో కంపేర్ చేయలేదని వారి బాధ.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : ఇటలీ అంత డవలప్ కాలేదు కాబట్టి ప్రస్తుతానికి ఇండియాతో ఆపి, ఇతర రాష్ట్రాలతో కంపేర్ చేస్తాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, it is not Italy but the Chief Minister has to compare with Nagpur, where the RSS Head Quarters are situated.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : ఒవైసీ గారూ, నాగపూరు కూడా మహారాష్ట్రలో భాగం.
అక్కడ కాంగ్రెస్ పార్టీ వుంది. అక్కడ వారితో కూడా కంపేర్ చేస్తాను. అక్కడ ఇంకా బి.జె.పి., శివసేన పార్టీలు వున్నాయనుకుని ఆయన ఆనంద పడిపోతున్నారు.

ఉ.11.10

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :కం:

1994కన్నా ముందు చూసినట్లయితే ప్లాంట్ లోడ్ ఫాక్టర్ 68.7శాతం ఉండింది. అలోకేషన్ కరెక్ట్‌గా ఇవ్వడంలేదు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ 1986 మేలో ప్రారంభించబడింది. అంతకుముందే పర్మిషన్స్ అన్నీ ముందే తీసుకోవడం ఆ విధంగా ఈ ప్రాజెక్ట్ అంతా సరయిన పద్ధతిలో పెట్టలేనందున ఈనాడు ఆ ప్రాజెక్ట్ రివర్సబుల్ పంప్స్ పెట్టి, కొన్ని వేల కోట్లు పెట్టి ఈ ఇన్వెస్ట్‌మెంట్స్ అంతాపోయి అప్పులు మిగిలాయి. ఈనాడు పీక్ అవర్స్‌కే ఆఫీస్ మేనేజ్‌మెంట్ పనికొస్తొంది. ఇంకోదానికి కాదు. దానికే ఆరోపణ పెట్టారు. ఇక్కడ నుండి ఒక హౌస్ కమిటిని అక్కడికి పోయిన అసెంబ్లీలో పంపించాను. ఆ విధంగా విధి లేని పరిస్థితిలో ఆ ప్రాజెక్ట్‌ని కంటిన్యూ చేసే పరిస్థితికి వచ్చాము. ఈనాడు నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌ని చూసినట్లయితే అది సరయిన పర్మిషన్స్ లేకుండా పెండింగ్‌లో ఉండడంవల్ల మనం అనుకొన్న అభివృద్ధి చేయలేదు. టోటల్‌గా చాల పూర్ ప్లానింగ్. ఆ విధంగా ఫండ్స్

సరిగ్గా పెట్టకపోవడం, తక్కువ ఇన్వెస్ట్‌మెంట్స్ పెట్టడం అంటే 1994-95కి రు. 940 కోట్లు పెట్టడంవల్ల లో వోల్టేజ్ రావడం, మిషన్ కాలిపోవడం, ఫ్రీక్వెంట్ పవర్ ఫెయిల్యూర్ కావడం, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వారాల తరబడి ఎక్కడికక్కడ రిపేర్స్ చేయకుండా 10 రోజులు, వారం రోజులు, రెండు వారాలు రిపేర్లు చేయని పరిస్థితి ఆనాడు ఉండింది. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత పవర్ కట్ వచ్చిందని మాట్లాడుతున్నారు. అందరూ గ్రామాల నుండి వచ్చారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పవర్ కట్ ఎక్కువగా ఉండింది. ఎప్పుడు పవర్ వస్తుందో, ఎప్పుడు పవర్ పోతుందో తెలిసేది కాదు. అప్పుడు అసెంబ్లీ జరిగే సమయంలో సగం రోజులు లో వోల్టేజ్ మీద, పవర్ కట్ మీద రాష్ట్రంలో యాజిటేషన్స్ చేసిన పరిస్థితి ఉండింది. తెలుగు దేశం పార్టి ప్రభుత్వంలో ఎన్నో పనులు జరిగాయి. గత 5 సంవత్సరాల్లో క్వాలిటి ఇంప్రూవ్ చేయడం కోసం క్వాంటిటి పెంచడం కోసం రియలబుల్ పవర్ ఇవ్వడం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. ఈ 5 సంవత్సరాల్లో 1943 మెగావాట్ల పవర్ ఉత్పత్తి మన రాష్ట్రంలో జరిగింది. భారతదేశంలోని ఇది అత్యధిక ఉత్పత్తి. ఇది ఆంధ్ర రాష్ట్రానికే దక్కిందని సగర్వంగా చెబుతున్నాను. ఫాక్ట్స్ అండ్ ఫిగర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పబ్లిష్ చేయడం జరిగింది. ఈవిషయంలో ఎవరికి బేధాభిప్రాయాలు ఉండరాదు. ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌ని 68.7 శాతం నుండి 85.4 శాతానికి పెంచాము. యావరేజ్‌గా ఆల్ ఇండియా లెవెల్‌లో ఎన్.టి.పి.సి కన్నా వేరే ఎలక్ట్రిసిటి బోర్డ్స్‌కన్నా రాష్ట్రంలో ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాము. ఈ సంవత్సరం 92 శాతం యావరేజ్‌గా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ ఉందని తెలియచేస్తున్నాను. ఈ 5 సంవత్సరాల్లో రు.7,000కోట్లు ఈ సెక్టార్ మీద ఖర్చు పెట్టాము. 400 కెవి ట్రాన్స్‌మిషన్ లైన్స్ మొదటిసారిగా ఇంట్రడ్యూజ్ చేసాము. స్టేట్ సెక్టార్ క్రింద తీసుకువచ్చాము. ఈనాడు సబ్‌స్టేషన్స్ 1545 నుండి 2012కి పెంచాము.

డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ 1,31,692 నుండి 1,92,507 అంటే మేము 35 శాతం డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ పెంచాము. కన్‌జూమర్స్ కోటికన్నా పెరిగారు. అగ్రికల్చర్‌లో 16 లక్షల నుండి 21,07,000లకు రీచ్ అయ్యింది. ఆ విధంగా 5 లక్షల అగ్రికల్చరల్ కనెక్షన్స్ పెరిగాయి. ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ క్రింద రు.1400 కోట్లు రెండు సంవత్సరాలలో ఖర్చు పెట్టారు. ఆ విధంగా స్టెబిలైజ్ చేసాము. 1999-2000కి కూడా 30 శాతం అడిషనల్‌గా పవర్‌ని ట్రాన్స్‌మిట్ చెయగలిగాము. ఆ విధంగా 30 శాతం సప్లయి చేశాము. ఈనాడు అగ్రికల్చర్ ప్రొడక్షన్ చూసినట్లయితే, పోయిన సంవత్సరం కరువు వచ్చింది. 689 మండలాలకి కరువువస్తే రు.388 కోట్లు ఈ కరువు నివారణ క్రింద ఇవ్వడం జరిగింది. అయినప్పటికి ఈ సంవత్సరం 132 లక్షల మెట్రిక్ టన్నుల ఫుడ్ గ్రెయిన్స్ ప్రొడక్షన్ చేశాము. 1998-99లో ఫుడ్ గ్రెయిన్స్ ఉత్పత్తి బాగా ఉండగా 149 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేశాము. ఈ సంవత్సరం కరువు ఉన్నా 139 లక్షల మెట్రిక్ టన్నులు చేయగలిగాము. ఈ సంవత్సరం 164 లక్షల మెట్రిక్ టన్నుల ఫుడ్ గ్రెయిన్స్ ఉత్పత్తి చెయాలని టార్గెట్ పెట్టుకున్నాము. ఇవన్నీ ఏ విధంగా వచ్చాయి. ఇరిగేషన్ డెవలప్ చేయకుండా, పవర్ ఇవ్వకుండా ఉంటే ఇదంతా ఏ విధంగా జరిగింది. ఆలోచించాలి. పవర్ హ్యాండ్లింగ్‌కి సంబంధించి మాట్లాడుతున్నారు. 1994 నుండి 2000 వరకు ఈ విషయంలో చూసినట్లయితే, 40.52 శాతం ఎక్కువగా వచ్చాము. ఈనాడు వ్యవసాయానికి, పరిశ్రమలకు, ఇళ్లకు పవర్ ఇవ్వకుండా ఉండేట్లయితే ఎక్కడా కొనే అవసరం లేదు. ఉన్నదానితోనే అడ్జస్ట్ అయ్యేవారము. ఆ విధంగా ముందుకు పోయేవారము. మేము ఎన్నడూ మా బాధ్యత నుండి వెనుకకు పోలేదు. వేరే రాష్ట్రాల నుండి కొన్నాము. ఇతర రాష్ట్రాల సంగతి చూసినట్లయితే, కర్ణాటక 5 సంవత్సరాలలో 10.50 శాతం అడిషనల్ పవర్‌ని హ్యాండిల్ చేశారు. మహారాష్ట్ర 20.67 శాతం, పశ్చిమ బెంగాల్ 10.11 శాతం అంటే 10శాతం కూడా కాదు. మధ్యప్రదేశ్ 23శాతం. ఈ విధంగా చూస్తే, మొత్తం దేశం అంతా చూసినట్లయితే ఈ హైయస్ట్ పవర్ హ్యాండ్లింగ్ పి.ఎల్.ఎఫ్ పెంచాము. కొద్ది జనరేషన్ చేశాము. చాలకపోతే వేరే రాష్ట్రాల నుండి కొన్నాము. 5సంవత్సరాల్లో ఒక్క ఎకరం పంట కూడా ఎండిపోకుండా చేశాము.

( అంతరాయం)

మేడమ్ స్పీకర్ః రిప్లయి అయిన తరువాత క్లారిఫికేషన్స్ ఉంటాయి.అప్పుడు అవకాశం ఇస్తాను.

డా.వై. ఎస్. రాజశేఖరరెడ్డిః చిన్న సబ్‌మిషన్ చేయదలచాను. నేను చేయనా? నేను ఇంతకుముందే ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేశాను. ప్లీజ్ డోంట్ ప్రొవోక్ అని అన్నాను. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు 13 గంటలు పవర్ ఇస్తూ ఉంటే ఇదే శాసనసభలో అపోజిషన్ పార్టీలో ఉన్న చంద్రబాబునాయుడుగారు 18 గంటలు ఎందుకు ఇవ్వలేదని చాలా గట్టిగా అడిగిన విషయం అవాస్తవమా?

ఉ.11.20

అధ్యక్షా, అసెంబ్లీ స్టాల్ చేసే పద్ధతికి వెళ్లారు. గడచిన 5,6 సంవత్సరాలుగా 9 గంటల అన్ ఇంటరప్టెడ్ కరెంట్ ఇచ్చిన పరిస్థితి ఏ ఒక్కరోజైనా ఉందా అని అడుగుతున్నాను. గడచిన నాలుగైదు సంవత్సరాలలో రాష్ట్రములో జరిగినన్ని ఆత్మహత్యలు ఎక్కడైనా, ఏ ఇతర రాష్ట్రములో అయినా జరిగాయా ? వీరు రైతుల గురించి మాట్లాడుతున్నారు. నేనందుకే చెపుతున్నాను ప్రొవోక్ చేయవద్దని. మీరు చెప్పిన మాటలను నిలబెట్టుకోండి. పెంచిన విద్యుత్ ధరలను ఉపసంహరిస్తారా ? లేదా ? చెప్పండి. Do they roll back or not?

( అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- నర్సింహయ్య గారు, మీరు కూర్చోండి. క్లారిఫికేషన్స్ అడిగేప్పుడు నేను మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ ఎన్. నర్సింహయ్య :- ఒక్కసారి మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. వారు అవాస్థవాలు చెపుతున్నారు. ప్రజలను మోసము చేస్తున్నారు. ముఖ్యమైన సమస్యల గురించి నేను చెపుతాను.

(అంతరాయం )

(సి.పి.ఐ. ఎం సభ్యులు వెల్ లోకి వచ్చారు. )

శ్రీ వై.రామకృష్ణుడు :- నిజాలు ముఖ్యమంత్రి గారు చెపుతుంటే The truth is like a fire-ball which cannot be consumed by opposition leaders. రిప్లయి చెపుతుంటే నర్సింహయ్య గారు, తన సహచర సభ్యునితో కలసి వెల్‌లోకి వచ్చి అబ్‌స్ట్రక్ట్ చేయడం బాగాలేదు. I appeal them to resume their seats and allow the Hon'ble Chief Minister to complete his reply.

శ్రీ ఎన్. నర్సింహయ్య :- ముఖ్యమంత్రి గారు సభని మిస్‌లీడ్ చేస్తున్నారు. మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

( అంతరాయం )

(సి.పి.ఐ. ఎం సభ్యులు వెల్ లోకి వచ్చారు. )

శ్రీ వై. రామకృష్ణుడు :- ప్రభుత్వం సమాధానం చెపుతుంటే ఆయన వెల్ లోకి రావడంతో క్రొత్త సాంప్రదాయాన్ని సృష్టిస్తున్నారు. తొలుత రిప్లయి వినండి. తరువాత క్లారిఫికేషన్స్ అడగడానికి సమయం వస్తుంది.

(అంతరాయం )

శ్రీ ఎన్. నర్సింహయ్య :- ముఖ్యమంత్రి గారు హౌజ్‌ని మిస్‌లీడ్ చేస్తున్నారు. ప్రజలను మోసము చేస్తున్నారు. '' పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి '' .

శ్రీ వై. రామకృష్ణుడు :- ఇది మంచి సాంప్రదాయం కాదు. సభా సమయం వృధా ఔతోంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- నేను ప్రతిపక్ష నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతకు ముందు వారు ( కాంగ్రేస్ ) చెప్పినప్పుడల్లా వీరు (సి.పి.ఐ. ఎం) కూర్చొన్నారు. ఇప్పుడూ వీరిని కూర్చోపెట్టాలని కోరుతున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగార్ని ప్రోవోక్ చేయవద్దని ఇంతకు ముందు కూడా రిక్వెస్ట్ చేశాను. సి.పి.ఐ. (ఎం) సభ్యులను రిక్వెస్ట్ చేసేదేమంటే ముఖ్యమంత్రి గారు నేను చెప్పిన సూచన మేరకు ప్రొవోక్ చేయడు, దయచేసి మీరు మీ మీ స్థానాల్లో కూర్చోండి. వారు అడిగినట్లు ఊకదంపుడు ఉపన్యాసాలు కాకుండా పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించుతారా ? లేదా ? చెప్పండి.

( సి.పి.ఐ. ఎం సభ్యులు తమ తమ స్థానాల్లోకి వెళ్లి కూర్చొన్నారు. )

(అంతరాయం)

అధ్యక్షా, సి.పి.ఐ. (ఎం) కూడా జాతీయ పార్టీనే. కాంగ్రేస్ కూడా జాతీయ పార్టీనే. ఒక జాతీయ పార్టీ మరో జాతీయ పార్టీని రిక్వెస్ట్ చేస్తే విన్నది. మీరు (శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు) కోరినట్లు నేను ముందుకు వచ్చి కో-ఆపరేట్ చేశాను. ఇకనైనా మీరు ప్రొవోక్ చేయకండి. పెంచిన విద్యుత్ ఛార్జీలను మీరు తగ్గిస్తారా ? లేదా ? చెప్పండి. ఊకదంపుడు ఉపన్యాసాలు చేయకండి. దయచేసి పాయింటుకి రండి. రాష్ట్ర ప్రజలందరూ ఎదురు చూస్తున్నారు. ఒక అరగంట లేటైతే మరొ నలుగురికి గుండె ఆగిపోవచ్చు. మొన్న ఎల్లందులో జరిగినట్లు. 8 కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి సంబంధించిన సమస్య ఇది. మీరు ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయవద్దు. పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నారా ? లేదా ? చెప్పండి. ఆ తరువాత మీరు ఎన్ని గంటలైనా కావాలంటే మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, మొట్టమొదటి సారిగా ప్రతిపక్షనాయకులకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే నేను వారికి అప్పీల్ చేయగానే వారు వారితో అప్పీల్ చేశారు.

( అంతరాయం)

మీరు రికార్డులను ఒక పర్యాయం పరిశీలించండి. నేను ఎక్కడైనా అసభ్యంగా మాట్లాడడం కానీ, ప్రొవోక్ చేయడం కానీ చేశానా ? తెలుస్తుంది. నేను ఫ్యాక్ట్స్ తో సహా ఏమేమి చేశామో చెపుతున్నాను. ఈ హౌజ్‌లో ఎవర్నీ ప్రొవోక్ చేయాలన్న ఉద్దేశ్యం నాకు లేదు.

( అంతరాయం )

శ్రీ జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి) :-  వారు మళ్లీ ప్రొవోక్ చేస్తున్నారు.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- దివాకరరెడ్డి గారూ, మీరు ఇట్లా మాట్లాడితే ఎట్లా ?  నేనేమీ చెప్పలేను.   ఆయన ఉపన్యాసంలో  ' వరల్డ్ బ్యాంకు జీతగాడు ' అన్నారు.  ఇంకా ఏదేదో మాట్లాడారు.  నేను ప్రొవోక్ కాలేదు.  మేము ప్రొవోక్ అయ్యే సమస్యే లేదు.

డా. పి. శంకరరావు :-  ప్రజలు ఏదైతే చెపుతున్నారో అదే వారు చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :-  ఎవరెవరు జీతగాళ్లో అన్ని విషయాలు చెపుతాను.  మీకు వినేందుకు ఓపిక ఉండాలి. రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ  'ఎవరబ్బసొమ్ము ' అని అన్నారు.  'ఆయన అబ్బ సొమ్మా అని మాట్లాడారు.   నేను అటువంటి మాటలు మాట్లాడలేదే ?  నేను చాలా ఓపికగా ఆరోజు విన్నాను.  నేడు ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం అంతా చూస్తోంది.   రాష్ట్ర జనాభా కోసం  నేను సమాధానం చెపుతున్నాను.  ఇక్కడ న్న 290 మందికో లేక ఈ హౌజ్‌కో కన్‌ఫైన్ కాదని తెలియజేస్తున్నాను.

ఉ. 11.30

నేను ఇంటెన్షనల్‌గా చెపుతున్నాను.  నేను ప్రొవోక్ చేసే సమస్యలేదు.  మీరు చేసినా నేను ప్రొవోక్ చేయవద్దని  మా వాళ్లకు తెలియజేస్తున్నాను.  మొట్టమొదటిసారిగా విజ్ఞప్తి చేస్తున్నాను.  ఫిగర్స్ అన్నీ కూడా  ఏదో నా ఇష్టం వచ్చినట్లు చెప్పడం లేదు. ఆథెన్‌టికేటెడ్‌గా చెపుతున్నాను.   ఆల్ ఇండియా లెవల్‌లో  కాదు.   ఎవరికీ ఎటువంటి అనుమానం అవసరం లేదు. అవసరమయితే మీరు వెరిఫై చేసుకోండి.  నేను  ఈరోజు ఒ క మాట చెప్పాను.  ఈ సంవత్సరం 689 మండలాలలో కరువు వచ్చింది.  ఆ మాట వాస్తవమా కాదా?  రాష్ట్ర మొత్తంలో  ఈ పరిస్థితులు వచ్చాయి.  385 కోట్ల రూపాయలు సబ్సిడీ ఇచ్చాము. కరువు నివారణ పథకాలు  చేపట్టాము.  ఈ  సంవత్సరం  ఫుడ్ గ్రైన్స్  132 లక్షల  మెట్రిక్ టన్నుల ప్రొడ్యూస్ చేశాము. ఈ సంవత్సరం ఎఫ్.సి .ఐ ఇకి 54 లక్షల  మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను మొట్టమొదటిసారిగా  ప్రొక్యూర్ మెంటుకు ఇచ్చాము. ఇప్పటికి 10 లక్షల సర్‌ప్లస్ వుంది , ఆవిధంగా కరువు వున్నా  హైయెస్ట్  ( పొడక్షను  వచ్చింది .   ఆ విషయాన్నే నేను చెపుతున్నాను.  దానికి బాధపడితే నేను ఏమీ చేయలేను.  రాష్ట్రం మొత్తం ప్రొడక్షనులన్నీ లిబరలైజ్ చేశాము.  ఎగుమతులకు పర్మిట్స్ ఇచ్చాము.  ఇన్ని చేసినా సర్‌ప్లస్ వుంది.   కరెంటు సరిగా ఇవ్వకపోయినట్లయితే , పంటలు బాగా వేసుకోగలరా?  నేను ఏమి చెప్పాలో నాకు అర్థం కావడంలేదు.

(అంతరాయం )

ఇంతకు ముందు పంటలు పండలేదు అన్నారు.  ఇప్పుడు పంటలకు గిట్టుబాటు ధరలు లేవు అంటున్నారు.  దీనిని బట్టే అర్థం అవుతోంది   మీలోనే ఎన్నో కన్‌ఫ్యూజన్స్ వున్నాయి.  వాస్తవాలను ఎవరూ దాచలేరు.

(అంతరాయం )

శ్రీ డి .నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటలనే  నేను రిపీట్ చేస్తున్నాను. వారు ఇదే హౌస్‌లో  జ్యోతి బసు గారిని  అనేకసార్లు  తన ఆదర్శంగా  తీసుకున్నారు,  20 సంవత్సరాలు పరిపాలిస్తామన్నారు.  మరి ఇప్పుడు ఈ విధంగా మాట్లాడటం ఏమిటి?   అంటే జ్యోతిబసుగారి పరిపాలన మంచిదికాదనా?  చెప్పమనండి?

(అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు.ః- డిఫరెన్స్ వుంది . వెస్ట్ బెంగాల్‌కి డిఫరెన్స్ వుంది 20 సంవత్సరాలు నేను వుంటాను అన్నమాట వాస్తవం . అయితే అభివృద్ధి చేసి వుంటాను అన్నాను. అభివృద్ధి చేయకుండా అని కాదు. ఈ విషయం చాలా సందర్భాలలో చెప్పాను. ఇప్పుడూ చెపుతున్నాను.

శ్రీ డి. నాగేందర్ ః- జ్యోతిబసును ఆదర్శంగా తీసుకున్నామని అప్పుడన్నారు, ఇప్పుడిలా చెబుతున్నారు. అంటే ఆయన పరిపాలన మంచిదికాదనా? మీ అవకాశాన్ని బట్టి మీరు మార్చుకుంటారా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః- ఈరోజు దేశంలో 1,22,15,136 వ్యవసాయ కనెక్షన్స్ వున్నాయి. అందులో మహారాష్ట్ర 22,08,730 హైయెస్ట్ వుంది. దాని తరువాత 18,84,571 కనెక్షన్స్ ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నాయి. ఇదేకాకుండా మొన్న ఇల్లీగల్ కనెక్షన్స్ 2 లక్షల 86వేలు వచ్చాయి. రెండూ కలిపి చూసినట్లయితే, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ సమానంగా వున్నాయి .

(అంతరాయం )

వారు ప్రొవోక్ చేస్తున్నారు. వారే భరించలేకపోతున్నారు. ఫిగర్స్ చెపితే వినకపోతే ఎలా? ఏమిచేయాలి? మీరు ఇలా భరించలేకపోతే ఎలా?

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ః- రాజశేఖర రెడ్డిగారూ, మీ సభ్యులను మీరు ప్రొవోక్ చేయవద్దని చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు.ః-మీరు ప్రొవోక్‌చేసినా, నేను ప్రొవోక్‌కాను. ఏదైనా చెపితే వినే ఓపిక వుండాలి. ఓపిక లేకపోతే ఎలా?

శ్రీ డిఎస్. రెడ్యానాయక్ః- ముఖ్యమంత్రిగారికి తెలుసు. ఆయన చేస్తున్నది ఆయన ఆత్మకు తెలుసు. ఇక్కడ ముఖ్యమంత్రిగారు అవాస్తవాలు చెపుతున్నారు.

మేడమ్ స్పీకర్ః- రాజశేఖర రెడ్డిగారూ, మీరు మీ సభ్యులను కూర్చోమనండి . ముఖ్యమంత్రి గారిని కంప్లీట్ చేయనీయండి. ఆయన రిప్లయ్ కంప్లీట్ చేసిన తరువాత సభ్యులు ఎవరైనా క్లారిఫికేషన్స్ అడిగేట్లయితే వారికి అవకాశం ఇస్తాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః- అమ్మా, స్పీకరుగారూ, నాగేందర్ చెప్పినట్లు గడచిన 5 సంవత్సరాలలో ఆయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు , పోయినసారి ఈ హౌస్‌లో చాలాసార్లు జ్యోతిబసు గారిని తమ ఆదర్శంగా తీసుకున్నట్లు చెప్పారు. మరి ఇప్పుడు జ్యోతి బసుగారు తమకు దూరం అయ్యారు కాబట్టి ఇష్టం వచ్చినట్లు , ప్రతిరోజూ, ఎక్కడ.పడితే అక్కడ వాళ్లను రెచ్చగొట్టే పద్ధతిలోచెప్పడం బాగుందా? ఈ విధంగా చేయడం రెచ్చగొట్టడం అవునా కాదా? ఆయన ప్రసంగం అంతా సత్యదూరంగా వుంది. ఆయన సత్యదూరమైన విషయాలు మాట్లాడుతున్నారు. చెపుతున్నారు. 3 లక్షల కొత్త కనెక్షన్లకు కరెంటు ఇస్తాము అన్నారు. మరి ఆ 3 లక్షల కొత్తకనెక్షన్లకు పోల్స్, వైర్స్ ఇచ్చారా అని నేను అడుగుతున్నాను, ఈ ఊకదంపుడు

ఉపన్యాసం అవసరం లేదు  A re you rolling back or not? మాకు ఒక్కమాటలో జవాబు చెప్పమనండి. ప్రజల మీద భారం విపరీతంగా వుంది. ఎప్పుడెప్పుడు ముఖ్యమంత్రిగారు విద్యుత్ చార్జీలను తగ్గించామని చెపుతారా? తమ భారాన్ని దించుతారా అని ప్రజలు చూస్తున్నారు. మేము ప్రజల పక్షాన మాట్లాడుతున్నాను. దయచేసి ఊకదంపుడు ఉపన్యాసం చేయకండి.
ఉ.11.40

శ్రీఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను ఒక్క పాయింటు కూడా పవర్ సబ్జెక్టు నుంచి వేరే సబ్జెక్టుకు పోవడం లేదు. అల్ ఇండియా లెవెల్లో ఉన్న వాస్తవాలు చెబుతావుంటే నావి అన్నీ ఊక దంపుడు ఉపన్యాసాలని అంటున్నారు.వారు చెప్పిన పాయింట్సు చాలా బ్రహ్మాండంగా ఉన్నాయని అనే విధంగా మాట్లాడితే నేను సమాధానం చెప్పలేను. ఆంధ్రప్రదేశ్‌లో పవర్ రేటు ఏ విధంగా పెంచవలసి వచ్చిందో ఏవిధంగా జరిగిందో ఆల్ ఇండియా సినేరియా చెప్పి ఏ ఏ రాష్ట్రంలో ఎట్లా ఉన్నదో చెబుతూవుంటే వేరే సభ్యులు మాట్లాడితే ఐ కెన్ అండర్‌స్టాండ్ ప్రతిపక్ష నాయకుడికి ఊక దంపుడు ఉపన్యాసంగా కనపడితే నేను బాధపడతాను ఏమి చెప్పలేను. మీరు ఏది మాట్లాడిన అది మంచి ఉపన్యాసం నేను వాస్తవాలు చెప్పినా ఊక దంపుడు ఉపన్యాసం తప్పితే ఇంకా ఏమి కనబడడంలేదు. రాజశేఖరరెడ్డిగారు రెండున్నర గంటలు మాట్లాడితే నేను ఓపిగ్గా కూర్చొన్నాను . మైసూరారెడ్డిగారు గంటన్నర సేపు మాట్లాడరు ,మీరు ఎన్ని తిట్టినా ఎన్ని మాట్లాడినా నేను గమ్మున కూర్చొన్నాను. మీరు కూడా కనీస మర్యాద పాటించాలి. నేను వాస్తవాలు చెబితే వినకపోతే ఎట్లా? మీరు వినండి, మీరు ఒప్పుకోకపోతే కోర్సు ఆఫ్ యాక్షన్ మీకు వుంది.

(కాంగ్రేస్ సభ్యుడి నుం చి అంతరాయం)

ఆగవయ్యా,నీవు కూర్చొవయ్యా, తగ్గించమని ఊరకే మాట్లాడకు, నీకు ఒక్కడికే పెరిగినట్టు, మాకు ఎవరికి లేనట్టు.

డా.ఎం .వి.మైసూరారెడ్డి: అధ్యక్షా, మీరు ప్రశాంతంగా మాట్లాడమంటే మాట్లాడుతాను లేకపోతే నేను లేచి మాట్లాడను. మీరు శాసన సభాపతిగా ప్రశాంతమూర్తులులాగా ఉండాలి కాని మేము లేస్తేనే మమ్ము**లను** చూడకూడదు అన్నట్టుగా కోపగించుకొంటే ఎట్లా? మేము చెప్పవలసిన విషయాలు చెప్పేదానికి లేదా? ముఖ్యమంత్రిగా ఉండి శాసన సభ నడుపుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. ప్రొవోక్ చేయకుండా వాస్తవాలు చెబుతూ ప్రశాంతంగా నడుపుకోవలసిన బాధ్యత వారికి వుంది.సభ్యుడు లేచి అడిగితే సమాధానం చెప్పవలసిన బాధ్యత వారికి ఉంది. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన మాటలు రికార్డులో చూడండి. కూర్చొమ్మని బెదిరిస్తారా అండీ, శాసనసభ్యుడని బెదిరిస్తా రా? ఇది సమర్ధించవలసిన విషయం కాదు. న్యాయమైన విషయం కాదు. వారు మాట్లాడుతూ కూర్చొవయ్యా అన్నారు. రికార్డు చూడండి. అది సభా సాంప్రదాయమా మీరు ఒకమారు చూడండి. మీరు ఉగ్రనరసింహమూర్తి అవతారం ఎత్తితే మేము ఏమి చేయలేము . స్పీకర్‌గారు మీకు ఒక నమస్కారం .

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, వ్యవసాయంలో ఏఏ రాష్ట్రంలో ఏ విధంగా ఇస్తున్నారో అన్నీ ఫిగర్సు చెబుతున్నాను. 1,22,15,136 కనక్షన్సులో మహరాష్ట్రలో 22,08,738 ఆంధ్రప్రదేశ్‌లో 18,84,571 అన్‌ఆథరైజ్డు కనక్షన్స్ రెండు లక్షల 86వేలు రెండు కలుపు కొంటే మహరాష్ట్ర ఎన్ని ఇస్తున్నదో మనం అన్నీ ఇస్తూ వస్తున్నాము. కర్నాటకలో 11,41,524, కేరళలో 3,53,405, మధ్యప్రదేశ్‌లో 12,74,873, రాజస్థాన్‌లో 5,90,119, పశ్చిమ బెంగాల్‌లో 1,07,238 కనక్షన్సు ఉన్నాయి. ఒక్కొక జిల్లాలో లక్షా 73 వేలు, 75 వేల కనక్షన్సు ఉన్నాయి. నేను చెప్పిన ఫిగర్సుకి ఐ స్టాండు బై ఇట్ . మీదగ్గర కరెక్టు ఫిగర్సు వుంటే కరక్టు చేయండి కాని ఫిగర్సు వాస్తవం కాదని చెప్పడం కరెక్టు కాదు. నేను చెప్పిన ఫిగర్సు గవర్నమెంటు ఆఫ్ ఇండియా పబ్లికేషన్సు తప్ప నేను చేసిన క్రియేషన్ కాని కల్పితం కాని కాదు అని చెప్పి మీకు తెలియచేసుకొంటున్నాను.

(అంతరాయం)

శ్రీ జె.సి దివాకరరెడ్డి: అధ్యక్షా, ఎడారులు, అడవులు ఉన్న రాష్ట్రాలలోని పవర్ గురించి చెప్పడం ఏమి న్యాయం?

శ్రీఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రాజస్థాన్, మధ్య ప్రదేశ్,కర్నాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు కాదు . ఆంధ్రప్రదేశ్ మాత్రమే రా ష్ట్రం ,ఏమి మాట్లాడుతారు మీరు? ఏమన్నా చెబితే బాధపడతారు. పార్లమెంటరీ సాంప్రదాయం అంటే అడ్డం పడడం కాదు. మంచి పార్లమెంటేరియన్ కావాలంటే ఇంకా ప్రిపేర్ అయి రండి మాతప్పులు చెప్పండి కరెక్టు చేసుకోడానికి సిద్ధంగా ఉనవ్నాము. కాని చెప్పిన ఫిగర్సు అన్నిటికి అడ్డుపడి పోవడం పార్లమెంటరీ సాంప్రదాయం కాదు. ఈ రోజు జనరేషన్ కెపాసిటీ గురించి 1951 నుంచి 1982 వరకు కాంగ్రేసు గవర్నమెంటులో 2,706 మెగావాట్లు ఉత్పత్తి జరిగితే 1983 నుంచి 1989వరకు తెలుగుదేశం ప్రభుత్వంలో 1274 మెగావాట్లు స్టేటు సెక్టారులో, సెంట్రల్ సెక్టారులో 577 మెగావాట్లు. 1989 నుంచి1994 వరకు కాంగ్రేస్ హయాంలో 9వేల 6 మెగావాట్లు స్టేటు సెక్టారులో, 320 మెగావాట్లు సెంట్రల్ సెక్టారులో, 1994 నుంచి 2000 వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో 1943.4 మెగావాట్లు స్టేటు సెక్టారులో 575 మెగావాట్లు సెంట్రల్ సెక్టారులో ప్రొడ్యూస్ చేయడం జరిగింది. మొత్తం అన్నీ రాష్ట్రాలలో విలేజస్ ఎలక్ట్రిఫికేన్ చూస్తే ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో అన్నీ గ్రామాలకు పవర్ ఇవ్వగలిగాము. బీహార్‌లో చూస్తే 19,668, మధ్యప్రదేశ్‌లో 3,267, రాజస్థాన్‌లో 2,952, పశ్చిమ బెంగాల్‌లో 8,508 గ్రామాలకు పవర్ లేని పరిస్థితి వుంది. ఇవి కూడ గవర్నమెంటు ఆఫ్ ఇండియా పబ్లికేషన్సు తప్ప నావి కావని చెప్పి మీకు తెలియచేసుకొంటున్నాను. రాష్ట్రం మొత్తంలో కన్జ్యూమర్సు అన్నీ కేటగిరిస్ కలుపుకొని రెండు వేల సంవత్సరానికి కోటి 10 లక్షల 86 వేలు , ఇవి కాకుండా 19 లక్షలు డొమెస్టిక్ కనక్షన్స్ రెగ్యులరైజేషన్‌కు వచ్చాయి. అగ్రికల్చర్ అయితే రెండు లక్షల 86వేలు కనక్షన్సు. ఇవి అన్నీ చూస్తే కోటి 36 లక్షలు డొమెస్టిక్ మిగిలినటువంటి కనక్షన్సు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోనే రిఫార్మ్స్ తీసుకోలేదు . పవర్ సెక్టారులో రిఫామ్స్ ప్రపంచం అంతా తీసుకొన్నారు. కన్జ్యూమర్సుకు సక్రమంగా పవర్ ఇవ్వాలంటే రిఫామ్స్ తప్ప వేరే మార్గంలేదని ఉద్దేశ్యంతో డెవలప్డ్ కంట్రీస్, డెవలప్‌యింగ్ కంట్రీస్ కడకు ఇండియాలో అన్నీ రాష్ట్రాలలో తీసుకోవడం జరిగింది. యునైటెడ్ స్టేట్సులో పవర్ సెక్టారులో ప్రయివేటైజేషన్ ఎప్పుడో తీసుకొన్నారు. యు .కె.లో 10 సంవత్సరాలకు మునుపే స్ట్రీమ్‌లైన్ చేశారు. పేద దేశాలైన కొలంబియా,పెరు,అర్జింటైనా,చిలి ఇలాంటి దేశాలన్ని కూడా పవర్ రిఫామ్స్‌కు వెళ్లారు.

(అంతరాయం)

ఇంకా చాలా ఉన్నాయి ఏదీ వదిలి పెట్టడంలేదు, మీరు తొందరపడితే ఎట్లా

ఉ.11.50

అధ్యక్షా, చైనాలో అయితే చాలా స్పష్టంగా Through twenty years of reform and opening the electricity industry of China has carried out reforms in its power sector Sedjeo and also Viceprint of China State Power Corporation. The reform has pushed forward the development of the industry. China has recently formed a structure in which a company generates the power while the government manages the power grid. ఆవిధంగా పవర్‌గ్రిడ్ మాత్రమే వారు మేనేజ్ చేసి ముందుకువెళుతున్నారు. In West Bengal, the measure initiated by the West Bengal State Electricity Board and the West Bengal Power Development Corporation, includes seeking the help of the Power Finance Corporation to chose a consultant and identify and evaluate the West Bengal State Electricity Board assets, issuing circular to 38000 employees on re-organisation in the power sector and amending the SEB rules to make voluntary reforms easier. SEB communication dated May 22, is being seen by its employees as a pre-curser to the announcement of VRS. It may be mentioned that with regard to two other recommendations, setting up of rural electrification outfit and constituting State Regulatory Commission.....రీసెంట్లీ వెస్ట్‌బెంగాల్‌నుండి ఇక్కడకు వచ్చి స్టడీచేసి వెళ్లారు.

శ్రీ ఎన్. నరసింహయ్య: మన సంగతేందో చెప్పండి..............

(అంతరాయం)

డా. పి. శంకరరావు: రిఫామ్స్ అంటే రేట్లు పెంచడమో, తగ్గించడమో చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మీకు పాయింట్ పాయింట్‌కు సమాధానం వస్తుంది, తరువాత మాట్లాడవచ్చు, ముందు కూర్చోండి.

శ్రీ ఎన్. నరసింహయ్య: బెంగాల్ మనకంటే బాగానే ఉంది, ముందు మన సంగతి చెప్పండి.

( అంతరాయం )

శ్రీ సి. ముత్యంరెడ్డి(దొమ్మట): ఏమి చేశారో చెప్పండి. ********[1]

శ్రీ ఎన్. నరసింహయ్య: అధ్యక్షా,........

(అంతరాయం)

డా. పి. శంకరరావు: మెంబర్‌ను త్రెటెన్ చేయటం ఏమిటి అధ్యక్షా? పవర్ రిఫామ్స్ విషయంలో క్లారిఫికేషన్ అడుగుతున్నాము. విద్యుత్ ఛార్జీలు పెంచుతారో, తగ్గిస్తారో చెప్పమనండి. అంతేగాని మెంబర్స్‌ను త్రెటెన్ చేయటం ఎందుకు అధ్యక్షా? రిఫామ్స్ అంటే రేట్లు పెంచటమో, తగ్గించటమో ముందు చెప్పమనండి.

మేడమ్ స్పీకర్: ముత్యంరెడ్డిగారు మాట్లాడింది రికార్డ్స్‌లోకి వెళ్లకుండా నేను ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్: మేడం,...........

(అంతరాయం)

SRI N. CHANDRABABU NAIDU: I am appealing to all the Members to observe restraint. I am appealing to them also.

శ్రీ ఎన్. నరసింహయ్య: దయచేసి అధికారపక్షాన్ని కంట్రోల్‌చేయండి. సభ్యులు మాట్లాడుతుంటే వెనుకనుండి ఎవరుపడితే వారు మాట్లాడుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఈరోజున దేశంలో 1996 అక్టోబర్ మరియు డిసెంబర్‌లలో ...........

---

[1] Expunged as ordered by the chair.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిరి): అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబిమిషన్.

MADAM SPEAKER: I am not allowing Raghuveera Reddygaru. I don`t allow anybody. Let him complete reply.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఎన్నిసార్లు ఇంటరప్షన్స్ కలిగిస్తారు? ఒకసారి, రెండుసార్లయితే పరవాలేదు. నన్ను కంప్లీట్ చేయనీయండి.

SRI N.NARSIMHAIAH: Madam Speaker, please come to our rescue. The ruling party members are personally attacking me. This attack is not only on me, but, on the entire House. It is an insult to this august institution. I request you to kindly direct Sri C. Mutyam Reddy to apologise me. Until, he apologises, I will not leave the podium.

( ఈ సందర్భంగా శ్రీ ఎన్. నరసింహయ్య, శ్రీ ఎస్. రాజయ్య శ్రీ జి నరసయ్యలు పోడియంవద్దకు వచ్చి బైఠాయించారు.)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఇది చాలా దారుణం, ఈవిధంగా హౌస్‌లో ప్రవర్తించటం కరెక్ట్ కాదు.

శ్రీ ఎన్. నరసింహయ్య: అధికారపక్ష సభ్యులు వెనుకనుండి మాట్లాడుతున్నారు........

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ముత్యంరెడ్డిగారు మాట్లాడిన మాటలు రికార్డ్స్‌లోకి వెళ్లకుండా నేను ఆల్‌రెడీ ఎక్స్‌పంజ్ చేశాను. మీరు వెళ్లి కూర్చోండి. ముఖ్యమంత్రిగారూ, మీరు మాట్లాడండి.

డా. పి. శంకర్‌రావు: పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ మేడం.

శ్రీ ఎన్. నరసింహయ్య: అధికారపక్ష సభ్యులనైతే మాట్లాడటానికి ఎలౌ చేస్తున్నారు, ఇది చాలా అన్యాయం. మా గొంతు నొక్కేయటం తప్ప మరొకటి కాదు.

మేడమ్ స్పీకర్: మీరు వెళ్లి కూర్చోండి.

శ్రీ ఎన్. నరసింహయ్య: మీరిట్లా కోప్పడితే నేనేమి చేయలేను. అధ్యక్షులవారికి నేనేమి చెప్పకూడదా?

MADAM SPEAKER: I don`t allow anybody. Let him complete the reply first.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి: ఒక సబ్‌మిషన్ మేడం.

MADAM SPEAKER: Please resume your seats.

**( ఈ సందర్భంగా పోడియంవద్ద బైఠాయించిన శ్రీ ఎన్. నరసింహయ్య, శ్రీ ఎస్. రాజయ్య మరియు శ్రీ జి. నరసయ్యలు నుండి ''పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి'', ''సభను తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం నశించాలి'' మరియు ''We want roll back''అని నినాదాలు )**

MADAM SPEAKER: Please resume your seats.

శ్రీ డి. నాగేందర్: ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిమీద మాకు చిన్న క్లారిఫికేషన్ కావాలి.

మేడమ్ స్పీకర్: రిప్లై పూర్తిచేయనీయండి. రిప్లై పూర్తి అయిన తరువాత క్లారిఫికేషన్స్ అడగండి. Let him complete the reply

SRI J.C. DIWAKARA REDDY: Let the House be in order Madam.

MADAM SPEAKER: I am requesting all the members to cooperate with the Chair.

శ్రీ ఎన్. నరసింహయ్య: అధికారపక్ష సభ్యులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.

(అంతరాయం)

MADAM SPEAKER: Please resume your seats.

శ్రీ డి. నాగేందర్: ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత నాకు మాట్లాడటానికి అవకాశం ఇస్తారా?

మేడమ్ స్పీకర్: ముఖ్యమంత్రిగారి రిప్లై పూర్తికానీయండి.

Sri J.C. DIWAKARA REDDY: One submission to put the House in order Madam.

మేడమ్ స్పీకర్: మీరందరూ ఆర్డర్‌లో ఉంటే హౌస్ ఆర్డర్‌లో ఉంటుంది. Please cooperate with the Chair.

మ 12.00

(సి.పి.ఎం మరియు సి.పి.ఎంఎల్ సభ్యులు – ''పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి'', ''తప్పుగా మాట్లాడిన అధికార పార్టీ సభ్యులపై చర్యలు తీసుకోవాలి అని నినాదాలు చేస్తూ పోడియం వద్ద కూర్చున్నారు)

మేడమ్ స్పీకర్:– లెట్ ది సి.ఎం .కంప్లీట్ హిజ్ రిప్లై, దయచేసి మీ సీట్లకెళ్లి కూర్చోండి.

డాక్టర్ వై .ఎస్.రాజశేఖర్‌రెడ్డిః- అధ్యక్షా, సభ ఆర్డర్‌లో నడవడం లేదు, ప్రభుత్వం ఏమాత్రం కోఆపరేట్ చేయడం లేదు, కారణ మేమిటి? నర్సింహయ్యగారిని అధికార పార్టీ సభ్యులు ఆవిధంగా అంటుంటే ...

(అంతరాయం)

(పోడియం ముందున్న సిపిఎం మరియు సిపిఎంఎల్ సభ్యులు – పక్షపాతవైఖరి నశించాలి అని నినాదాలు చేశారు)

ఆవిధంగా అన్యాయంగా అధికారపార్టీ సభ్యులు ఇతర సభ్యులను అంటుంటే, హౌస్‌ను ఆర్డర్‌లో నడపడంలో తమకెటువంటి బాధ్యత లేదని ప్రభుత్వం అనుకుంటోంది . నర్సింహయ్యగారిని ****** అని ముత్యంరెడ్డిగారంటే, దాన్ని మీరు సహిస్తే...

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్యః- అవును, నన్ను ముత్యంరెడ్డిగారు ********* కూర్చోమన్నారు.

డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిః- అధికార పార్టీ సభ్యులు ముత్యంరెడ్డిగారు, నర్సింహయ్యగారిని నోర్మూసుకుని కూర్చోమన్నారు, సభలో ఈవిధంగా జరిగితే ఎలా అధ్యక్షా? ఇప్పటికే ఈ సభలో ఆవేశకావేశాలు ఎక్కువయ్యాయి. ఈ సభాసమయం చాలా వృధా అయింది, ఒకేఒక మాట అడుగుతాను, దయచేసి చెప్పమనండి, పెంచిన ధరలు తగ్గిస్తారా? లేదా? అదేవిధంగా ముత్యంరెడ్డిగారు మాట్లాడిన దానిమీద మీరేమి చేయబోతున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ముత్యంరెడ్డిగారు, నర్సింహులుగారిని నోర్మూసుకుని కూర్చోమనడం ఏమిటి? సభను హుందాగా నడపవలసిన బాధ్యత మీమీద ఉందా? లేదా? అధికార పార్టీకి కూడా ఉందా, లేదా? ఊరకే ముఖ్యమంత్రిగారు ఏవో దేశాల్లో జరుగుతున్న రీఫార్మ్స్ గురించి చెబుతున్నారు, రేట్లు పెరుగుతున్నది ఈరాష్ట్రంలో, చైనా అని మరొకటి అని మీరు ఏవో చెబుతున్నారు, రేట్లు తగ్గించండి, పెంచిన రేట్లు తగ్గిస్తే సమస్యే లేదు కదా .

మేడమ్ స్పీకర్ః- ముత్యంరెడ్డిగారూ, మీరు మాట్లాడండి .

శ్రీ డి .నాగేందర్ః- ముత్యంరెడ్డిగారికి అవకాశం ఇస్తే మాకు కూడా ఇవ్వాలి. ఆయనకు ఏవిధంగా అవకాశం ఇస్తారు?

మేడమ్ స్పీకర్ః- దయచేసి కూర్చోండి, నేను మిగతావారిని ఎవరినీ ఎలౌ చేయడం లేదు, సభలో ఎవరైనా అసభ్యంగా మాట్లాడినట్లయితే వాటిని రికార్డులనుంచి తొలగించడం జరుగుతుంది. నేను రికార్డులను వెరిఫై చేసి, ఒక వేళ ముత్యం రెడ్డిగారు అన్‌పార్లమెంటరీ లాంగ్వేజి యూజ్ చేసినట్లయితే, దాన్ని రికార్డులనుంచి తొలగించడం జరుగుతుంది. ఐ డోంట్ ఎలౌ ఎనీబడీ .

శ్రీ ఎన్. నర్సింహయ్యః- (పోడియం వద్దకు వచ్చి) ముత్యంరెడ్డిగారు అన్‌కండిషనల్‌గా అపాలజీ చెప్పాలి, సభకు క్షమాపణ చెప్పాలి. ఈసమస్యను పరిష్కరించవలసిన అవసరం ఉంది. అదేవిధంగా ధరలు తగ్గిస్తారా లేదా అంటే, ముఖ్యమంత్రిగారు బెంగాల్ గురించి చెబుతున్నారు, ధరలు పెరిగింది ఆంధ్రదేశంలో.

మేడమ్ స్పీకర్ః- దయచేసి మీ సీట్లకెళ్లి కూర్చోండి, నేను రికార్డులు వెరిఫై చేసి, ఏదైనా అన్‌పార్లమెంటరీ లాంగ్వేజి ఉంటే వాటిని ఎక్స్‌పంజ్ చేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య:-(పోడియం వద్ద నుండి) అధికారపక్ష సభ్యులు ప్రజలచే ఎన్నుకోబడిన మమ్ములను అవమానం చేస్తున్నారు, ఆవిధంగా చేస్తూ, ఈ సభనే అవమానపరుస్తున్నారు.

మేడమ్ స్పీకర్:- నేను రికార్డులను వెరిఫై చేస్తానని చెప్పాను కదా, దయచేసి మీసీట్లకెళ్లి కూర్చోండి.

(గౌరవ సభాపతి ఆదేశాల మేరకు సిపిఎం మరియు సిపిఎంఎల్ సభ్యులు పోడియం వదలి తమతమ సీట్లకెళ్లి కూర్చున్నారు)

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఎంతో ఆతురతతో, వేడివేడిగా జరుగుతున్న చర్చలను, ఆందోళన చెందుతున్న ఆంధ్రరాష్ట్ర ప్రజలను పట్టించుకోకుండా ముఖ్యమంత్రిగారు బయటి రాష్ట్రాల గురించి చెప్పడం అన్యాయం . అదేవిధంగా ఈసభలో అధికారపక్ష సభ్యుల ప్రవర్తనను చూస్తుంటే, సభను అవమానపరిచేవిధంగా, రాష్ట్ర ప్రజలను అవమానపరిచే పరిస్థితి వుంది, దీన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను. ఈ సభకు మేము అన్ని రకాలుగా సహకరిస్తున్నాం, సభను గౌరవిస్తున్నాం . అయితే ముఖ్యమంత్రిగారు ఎక్కడెక్కడికో వెళ్లి, బెంగాల్, కేరళ గురించి చెబుతూ, యిక్కడ ఆత్మహత్యలు చేసుకుంటున్న విద్యుత్ వినియోగదారుల గురించి ఏమి చేస్తారో చెప్పాలి. అంతేగాకుండా అనవసరమైన ఉపన్యాసాలు వద్దని కోరుతున్నాను.

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, పవర్ రీఫార్మ్స్‌ను ఒక నేషనల్ ఎజెండాగా తీసుకోవడం, పవర్ సెక్టార్ రీఫార్మ్స్‌ను గ్లోబల్ ఫినామినాగా తీసుకుని,నేషనల్ కాన్‌సెన్సెస్ తో డిబేట్ చేయడం జరుగుతోంది. డిమాండ్ బాగా పెరిగి సప్లై తగ్గిపోతోంది, దీన్ని ఏవిధంగా స్ట్రీమ్‌లైన్ చేయాలనిచెప్పి, ఆరోజు 1996 లో అక్టోబర్, డిసెంబరు మాసాలలో రెండుసార్లు, ఛీఫ్ మినిష్టర్స్ కాన్ఫరెన్స్‌ను ఢిల్లీలో పెట్టడం జరిగింది. ఆ మీటింగులో కూడా రెండు ప్రైవేటు సెక్టార్ల పార్టిసిపేషన్ ఉండాలని అన్నారు, డిస్ట్రిబ్యూషన్‌లో రావాలి, జనరేషన్‌లో అంతకుముందే వచ్చింది . అదేవిధంగా స్టేట్స్‌లలో కూడా రెగ్యులేటరీ కమిషన్స్ ఏర్పాటు చేయాలని, సెంట్రల్‌లో కూడా రెగ్యులేటరీ కమిషన్‌ను పెట్టాలన్నారు . రేషనలైజేషన్ ఆఫ్ టారిఫ్ చేయాలని, ఆవిధంగా ఎప్పటికప్పుడు అగ్రికల్చరల్ టారిఫ్‌తోబాటు అన్ని టారిఫ్‌లను రేషనలైజ్ చేయకపోతే, దేశంలో ఉత్పత్తి తగ్గి ఇబ్బందులు వస్తాయని ఆరోజు అందరూ ఛీఫ్ మినిష్టర్స్, కమ్యూనిస్ట్ ఛీఫ్ మినిష్టర్స్ కూడా ఉన్నారు, అందరూ కలసి డెసిషన్ తీసుకుని, నేషనల్ ఎజెండాను ఫైనలైజ్ చేయడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను.

కాంగ్రెస్ పార్టీ వారైతే విద్యుత్‌కు సంబంధించి ఎలక్షన్ మేనిఫెస్టోలోనే పెట్టారు, 1998 లోక్‌సభ ఎన్నికల్లో చాలా స్పష్టంగా చెప్పారు.

మ.12.10

శ్రీ డి .నాగేందర్: మీ మ్యానిఫెస్టో చదవండి ఒకసారి .

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మీరు విని తరువాత అడగండి . మీకు ఏమి కావాలో మీ వర్షన్‌లో చెప్పండి . వినే ఓపిక లేకపోతే ఎలా? ది కాంగ్రెస్ ఈజ్ కమిటెడ్ టు ది ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ది ...........

డా .ఎమ్ .వి . మైసూరా రెడ్డి: పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ .

శ్రీ ఎన్ .చంద్రబాబు నాయుడుః ప్రతి పాయింట్‌కు డిస్ట్రబ్ చేస్తున్నారు . నాకు ఎంత ఓపిక ఉండాలి . మీరంతా మాట్లాడారు, మేము విన్నాము . నేను మాట్లాడిన తరువాత అడగండి చెబుతాను . ఇలా చేయటం హౌస్‌కు హుందాతనం కూడా కాదు . I am requesting all Members to co-operate. అందరూ కోపరేట్ చేయవలసిందిగా కోరుతున్నాను . నా స్పీచ్ అయ్యాక, మీరు అడగండి , సమాధానం ఇవ్వడానికి రెడీగా ఉన్నాను . అంతేకాని, ప్రతిదానికీ క్లారిఫికేషన్ అని, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని అడ్డు పడడం ఏమి బాగాలేదు .

డా .ఎమ్ .వి .మైసూరారెడ్డిః పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ అడుగుతున్నాను . దీనికి కోపం అయితే ఎలాగండీ? ఆరు సంవత్సరాల నుండి మీరు రూలింగ్‌లో ఉన్నారు . మీరు సమాధానం చెప్పాలి . మేము రూలింగులో లేము . . ...............

(అంతరాయం)

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడుః నేను ఎవరినీ ప్రొవోక్ చేయడం లేదు . నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను . The Congress is committed to the implementation of the common minimum National Action Plan on power. The Congress Government in Orissa has initiated far reaching and radical reforms in the power sector and has won the world wide acclaim. The Congress agreed to work with the State to ensure similar organisational functioning and legal reforms are introduced all over the country. The Congress will work resolutely to build a stable national grid to enable transfer of power from surplus to deficit regions. The Bill on private transmission will be converted into an Act. Distribution of power will be privatised. Independent tariff fixing and regulatory Bodies will be established.

(అంతరాయం)

డా .ఎమ్ .వి .మైసూరా రెడ్డిః అధికారంలోకి వచ్చారు కదా . ...........

శ్రీ డి .నాగేందర్ః అధ్యక్షా,................

శ్రీ ఎన్ .చంద్రబాబు నాయుడుః దయచేసి కోపరేట్ చేయండి . మీరు ఎటూ కోపరేట్ చేయరు . మావాళ్లను అడుగుతున్నాను . ............

(అంతరాయం)

చాలా సంతోషం . బయట ప్రజలందరూ చూస్తున్నారు . సభ నడపడానికే ప్రయత్నం చేస్తాము . అందుకనే ఓపికగా ఉన్నాము . ఉదయం నుంచీ మీరు ఎంత ప్రొవోక్ చేసినా, మీరు ఎంత రెచ్చగొట్టినా, అవసరమైతే మీరు తిట్టినా మేము సభ నడుపుకుంటున్నాము .

డా .ఎమ్ .వి .మైసూరా రెడ్డిః జెమినీ టి .వి .వారికి లైవ్ టెలికాస్ట్‌కు పర్మిషన్ ఇవ్వలేదు , ఎందుకు? .........

(అంతరాయం)

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడుః ఆంధ్రప్రదేశ్ ఒక్కటే ట్రాన్స్‌పరెంట్‌గా అసెంబ్లీ సమావేశాలను లైవ్ టెలీక్యాస్ట్ పెట్టించింది . ఏ రాష్ట్రము అలా చేయలేదు . ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నచోట ఎక్కడా అసెంబ్లీ సమావేశాలను లైవ్ టెలీక్యాస్ట్ పెట్టించలేదు . ఆ ఘనత తెలుగు దేశం ప్రభుత్వానికే దక్కింది . అదే మాదిరిగా స్పీకర్‌గారికి దక్కింది . ప్రభుత్వానికి కూడా కాదు, స్పీకర్‌గారికే దక్కింది .

SRI ASADUDDIN OWAISI: I am on a point of order.

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడుః ఒవైసీ గారు , స్పీకర్‌గారు అని చాలా క్లియర్‌గా చెప్పాను . ఈ ఘనత ఆంధ్రప్రదేశ్ స్పీకర్‌గారికే దక్కింది . ఇంకా డీటెయిల్సుకు పోతే రామకృష్ణుడుగారు స్పీకరుగా ఉన్నప్పుడు చేశారు . ఆ క్రెడిట్ అతనికే దక్కింది . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిఫార్మ్స్ ఇనిషియేట్ చేస్తే, ఇటీవల కర్నాటక ముఖ్యమంత్రిగారు ఈ రిఫార్మ్స్ అన్ని ఫాలో అవుతామని చాలా స్పష్టంగా చెప్పారు .

డా. జి .చిన్నారెడ్డి (వనపర్తి) ః ఎవరిని .........

(అంతరాయం)

శ్రీ ఎన్ .చంద్రబాబు నాయుడుః చిన్నారెడ్డిగారికి వినే ఓపిక లేకపోతే ఎలా? నేను ఏమి చెప్పాలో అర్థం కావటం లేదు . అధ్యక్షా, ఈ రోజు ఇక్కడ మాట్లాడిన నాయకులంతా ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ప్రపంచబ్యాంకు మాట వింటుందని, ఇంకా వారి జీతగాళ్లని కూడా అంటుంటే, వీళ్లంతా అవునని అంటున్నారు .ఇపుడు ఎవరెవరు ప్రపంచబ్యాంకు జీతగాళ్లో చూస్తే ముఖ్యంగా విద్యుత్ రంగాన్ని , విద్యుత్ పంపిణీ ........

(అంతరాయం )

మీకు ఓపిక లేకపోతే ఎలా? వాట్ ఆర్ యు టాకింగ్? వేరే రాష్ట్రాలు ఏమి అవసరం లేదు అంటున్నారు . మీరు వ్రాసి ఇవ్వండి చదివి వినిపిస్తాను . మీరు వెళ్లి మీ రాష్ట్రాల ముఖ్యమంత్రులను అడగండి .

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు పోడియం దగ్గరకు వచ్చారు . )

మేడమ్ స్పీకర్ః లెట్ హిమ్ కంప్లీట్ హిజ్ రిప్లై . ఆయన రిప్లై కంప్లీట్ చేయనివ్వండి . మీరు వెళ్లి కూర్చోండి . దయచేసి వెళ్లి కూర్చోండి .

మ. 12 .20

(అంతరాయం )

శ్రీ వై . రామకృష్ణుడు :- లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడుతున్నప్పుడు ప్రతి నిముషం ఒకరు లేచి అడ్డు పడడం మంచి పద్ధతి కాదు . రిప్లయి ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ అడగండి? ఎన్ని గంటలు అడిగినా అభ్యంతరం లేదు కాని రిప్లయి చెప్పేటప్పుడు ప్రతి నిమిషం అడ్డు పడడం సం ప్రదాయం కాదు . గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాజశేఖరరెడ్డిగారు ఇందులో ఇంటర్‌ఫియర్ కావలసిన అవసరం వుంది. వారి మెంబర్సుకు చెప్పాలి . ఇది న్యాయం కాదు . వారి మెంబర్సును కూర్చోమని చెప్పాలి . రిప్లయి అయిన తరువాత వారికి కావలసిన రీతిలో , కావలసినట్లుగా క్లారిఫికేషన్స్ అడుగవచ్చు . ప్రజాస్వామిక పద్ధతులున్నాయి . అంతేగాని, లీడర్ ఆఫ్ ది హౌసు మాట్లాడుతున్నప్పుడు, రిప్లయి ఇస్తున్నప్పుడు మాకు రిప్లయి వద్దు , కంపారిజన్ వద్దు, హౌసు వద్దు, హౌసు ప్రోసీడింగ్సు వద్దు, ఒకటే, సింగిల్ పాయింటు ఫార్ములా కింద వ్యవహరించి, ఆవిధంగా సస్పెండు చేస్తే బయటకు పోవాలని నడిపిస్తే, ఇక్కడ న్యాయం జరగదు . I appeal to the Leader of the main Opposition to direct the Members belonging to his Party to sit calmly and listen to what the Chief Minister is saying.

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి :- సభను నడిపించుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది . మళ్లీ ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు . అన్నిటికంటె ముందుగా the way the Telugu Desam Members are speaking, the way the Chief Minister is retorting. చీఫ్ మినిష్టరుగారు అంతకు ముందు శ్రీ వెంకటరెడ్డిగారిని పట్టుకుని ' పెద్ద మొనగాడవు లే ' అన్నారు . శ్రీ దివాకర రెడ్డిగారిని పట్టుకుని ' ఊరుకో నీకేం పని లేదు . What are you talking ' అని అన్నారు . ఇదిఏమిటి అధ్యక్షా అసలు? శ్రీ నోముల నర్సింహయ్యను పట్టుకుని .....

(అంతరాయం )

మోర్ డెరొగెటరీగా మాట్లాడడం భావ్యం కాదు . ప్రతి విషయాన్ని నొక్కి పెడుతున్నారు . మా గొంతులను నొక్కి పెడుతున్నారు . ప్రచార సాధనాలను నొక్కివేస్తున్నారు . 9వ తారీఖున జెమ్ని టి.వి. లైవ్ ప్రసారం చేయడానికిసిద్ధంగా వుంటె, వారిని నొక్కి వేశారు . వారికి మైకులు కావలసినపుడు వస్తాయి – మాకు, మేము మాట్లాడినపుడు రావడం లేదు . ఎందుకు ఈ విధంగా జరుగుతుంది? ప్రపంచబ్యాంకు జీతగాడు అన్నందుకు ముఖ్యమంత్రి గారు మనసు చాల నొచ్చుకున్నారు. దయచేసి గమనించండి? మోసపూరితమైన ఎగ్రిమెంటును చేసుకున్నారు . ప్రజలను మోసగించడానికి ప్రజలకు తెలియకుండా ఎగ్రిమెంటు చేసుకున్నారు . ప్రతి సంవత్సరం 15 పర్సెంటు పెంచడానికి అంగీకరించారు .

SRI Y.RAMAKRISHNUDU: I am on a point of order. అధ్యక్షా, సభ సజావుగా జరగాలి . There is a deviation in the proceedings. Let me tell as to what is my point of order. There is a clear cut deviation. Madam Speaker has permitted the Hon'ble Chief Minister to reply to the debate. రిప్లయి ఇచ్చినప్పుడు ప్రతి నిమిషానికి లేచి ప్రతి దానికికూడా సమాధానం కావాలనడం, ఇంకెవరో లేచి దాని మీద అడగడం –– సమాధానం చెప్పడం సంప్రదాయం అసలు ఈ హౌసులో వుందాయని అడుగుతున్నాను .. రిప్లయి చెపుతున్నది ప్రక్కనపెట్టి 5 నిమిషాలకు సమాధానం అడగడం, దాని తరువాత మళ్లీ 5 నిమిషాలకు మళ్లీ అడగడం ఇది సభా సంప్రదాయానికి వ్యతిరేకం .

డా . వై . ఎస్ . రాజశేఖరరెడ్డి :- ఇపుడు, చాలా డెరొగెటరిగా మాట్లాడారు ప్రభుత్వం వైపు సభ్యులు, ముఖ్యమంత్రిగారితో సహా చాలా అన్యాయంగా మాట్లాడారు . మేము అడుగుతున్నది ఏమిటంటె, మిగిలిన అన్ని స్టేట్స్‌లో రిఫామ్స్ చేస్తున్నారు –– దేశంలో చేస్తున్నారు, అదీ యిది అంటున్నారు అక్కడ రేట్లు పెరిగాయా? ఇక్కడ రిఫారమ్స్ అంటూ, రేట్లు పెంచడం కోసం రీఫారమ్స్ తీసుకురావడం జరిగిందా? రీఫారమ్స్ చేసినప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ రేట్లు పెరగవు అని అన్నారా లేదా? మీకు ఓట్లు వేసింది ఈ రాష్ట్ర ప్రజలు, మికు మిగతా రాష్ట్రా ల

వారు వేసారా ఓట్లు ?- మీరు బడ్జెట్ స్పీచ్‌లో చెప్పిన విషయం వాస్తం అవునా కాదా? దీనికి జవాబు చెప్పండి? రేట్లు పెంచడం రిఫామ్సా? రీఫార్మింగ్ ద్వారా రేట్లు తగ్గిస్తామని చెప్పారా లేదా? ఆ ఒక్క మాట చెప్పండి చాలు . అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు దయచేసి, సవ్యంగా చెప్పాలని కోరుచున్నాను . ప్లీజ్... ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు . మీరు పెంచిన ధరలు రోల్ బ్యాక్ చేస్తారా లేదా? ఒక్క మాటతో పూర్తి అవుతుంది . దయచేసి ఇంతకంటె వద్దు . అనవసరమైన రిప్లయి వద్దు . ఆయన మాట్లాడుతూ మెంబర్సును త్రెటెన్ చేయడం తప్పు . త్రెటెన్ చేయవద్దని చెప్పండి? ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు పదివిలో ఉన్నవారు . సభ్యులను త్రెటెన్ చేసే కార్యక్రమానికి, మేము ఏమి చేయాలో మాకు అర్థం కావడం లేదు అధ్యక్షా, ఇది చాలా తప్పు . ముఖ్యమంత్రిగారికి దయచేసి చెప్పండి? Please direct the Chief Minister not to threaten the Members. రెండవ విషయం - ఇది ఎక్కువగా చెప్పకుండా , మాకు , పెంచిన రెట్లను తగ్గిస్తారా లేదా అని ఒక్క మాట చెప్పితే మేము పోతాము .

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు :- ఈ విషయాలన్ని చూసినపుడు పవర్ విషయంలో పదేపదే విజ్ఞప్తి చేస్తున్నాను . రాష్ట్రాలలో ఎట్లా ఉన్నాయి , ఇంకా ఇంప్రూవ్‌మెంటు చేయడానికి ఏ ఏ మార్గాలు ఉన్నాయుని చెప్పడానికి, అన్ని రాష్ట్రాలలో పవర్ గురించి కంపేర్ చేస్తున్నాము అదికూడా వినడానికి ఓపిక లేకుంటె, ఎలా? ఒకే మాట చెప్పండి? రీఫారమ్స్ బాగా చేయండని ఒక ప్రక్క అంటున్నారు . మీరు వినండి? వినకండా చెపుతున్నారు . రెండున్నర గంటలు కూర్చున్నాము . చెప్పింది వినకుంటె ఎట్లా,? దయచేసి వినండని విజ్ఞప్తి చేస్తున్నాను . కర్ణాటక ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, విద్యుత్ రంగాన్ని అభివృద్ధి పరచేందుకు ప్రైవేటీకరించే విషయంలో ప్రపంచ బ్యాంకు నిపుణుల సలహాలను స్వీకరించాలని వారి ప్రభుత్వం భావిస్తున్నదని అన్నారు . ఈ విధంగా కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ ఎస్ .ఎం . కృష్ణ, స్వయంగా ముఖ్యమంత్రుల సమవేశంలో చెప్పారు . విద్యుత్ రంగంలో అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు సలహాలను, సేవలను వినియోగించుకోవాలని, ప్రైవేటికరణ చేయడంలో మంచి ఫలితాలు ఇస్తున్నదని వారు అన్నారు . విద్యా సంస్కరణలను కొనసాగిస్తామని క్లియర్‌గా చెప్పారు . చాలా మంది .......

డా. పి . శంకరరావు :- అక్కడ. రేట్లు పెరిగాయా? ..

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు :- వారు గొడవ చేయాలని చేస్తున్నారు . కర్ణాటక గవర్నమెంటు ఎం. ఓ .యు . మినిస్ట్రీ ఆఫ్ పవర్ - గవర్నమెంటు ఆఫ్ ఇండియా, చాలా క్లియర్‌గా వ్రాసుకున్నారు as to separation of assets and liabilities of KPTCL and VVNL by 30th April, 2000 notification, the effective date of transfer of assets and liabilities by 30th April; identification and separation of distribution functions by 31st March; incorporation of Distribution Companies by 31st December notification, the effective date of transfer and commencement of newly formed Distribution Companies by 31st December; privatisation of Distribution Companies by 31st December, 2001 చాలా క్లియర్‌గా వ్రాసుకొని వరల్డు బ్యాంకు దగ్గర డబ్బులు తీసుకొంటున్నది . గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు ఎం . ఒ . యు . పెట్టరు . మనం ఏది అయితే చే శామో దాని కంటె ఎక్కువ చేయడానికి వారు ముందుకు పోతున్నారు . అదే మాదిరిగా, .....

SRI N. CHANDRABABU NAIDU: Madhya Pradesh Legislature proposes to bring into Electricity Regulatory Commission presently functioning under the Central Law under the ambit of making provisions for selection process and eligibility and qualifications for appointing the Chair Person, Members of the Commission they are going forward with reforms.

మ.12.30

అని చెప్పి వాళ్లు కూడ రీఫామ్స్ పెట్టి ముందుకు పోతున్నారు. మహారాష్ట్ర అయితే మూడు కార్పొరేషన్లుగా విద్యుత్ బోర్డును డివైడ్ చేసుకుంటూ పోయారు. అదే మాదిరిగా మహారాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు చూస్తే the Government which has already made a committment to the World Bank has reiterated its move to expedite power sector reforms with an emphasis on unbundling the privatisation of Distribution Companies అంటే క్లియర్ కట్‌గా మహారాష్ట్ర ప్రభుత్వం కూడ – వరల్డ్ బ్యాంక్‌కు కమిట్ అయ్యాము, మేము రిఫామ్స్ తెస్తాము. దీనిలో మేము వెనుకకు పోము అని క్లియర్‌కట్‌గా చెప్పారు. మధ్యప్రదేశ్‌లో ఇంకో స్టెప్ ముందుకు పోయారు.

(అంతరాయం)

ఛార్జీలు కూడ చెబుతాను. వినే ఓపిక ఉండాలి. In Madhya Pradesh, the Cabinet, on Saturday, gave green signal to a legislation of gradually phasing out power subsidies to agriculture and domestic consumers and restructuring the State Electricity Board అని చెప్పి చాలా క్లియర్‌కట్‌గా ముందుకు పోతున్నారు. ఈవెన్ రాజస్థాన్ ప్రైవేటీకరణ దశలో విద్యుత్ బోర్డు "ఎస్మా" అని కూడ పెట్టి ఎవరైతే ఎంప్లాయీస్ వ్యతిరేకంగా పని చేస్తున్నారో వారి పై ఎస్మా ఉపయోగిస్తామని చెప్పి అక్కడికి కూడ వెళ్లారు.

అయితే ఈ రోజు మనం అందరమూ ఆలోచించవలసింది మన రాష్ట్రంలో ఇవన్నీ చూసినప్పుడు ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో ఏ విధంగా అయితే రెగ్యులేటరీ కమీషన్ తెచ్చామో రీఫామ్స్‌కు పోయామో అదే మాదిరిగా ఈ రోజు 16 రాష్ట్రాలలో ముందుకు పోతున్నారు. ఇది ఒక్క ఆంధ్ర రాష్ట్రమే కాదని తెలియజేసుకుంటున్నాను. ఈ రేట్లు పెరగడానికి కారణం ఒకసారి ఎనలైజ్ చేస్తే హైడ్రోథర్మల్ మిక్స్ ఇంబ్యాలెన్స్ అయింది. ఇందాక రవీంద్రనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ చాలా స్పష్టంగా చెబుతూ దీనిని బ్యాలెన్స్ చేయాలని అన్నారు. బ్యాలెన్స్ చేయడం మన చేతులలో లేదు. ఎందుకు ఈ మాట అంటున్నాను అంటే ఒకప్పుడు హైడల్ ఏదయితే ఉన్నదో దానిని మనం మ్యాక్జిమమ్ ఉపయోగించుకోగలిగాము. చాలా చౌకగా పవర్ వచ్చింది అక్కడ నుంచి థర్మల్‌కి వెళ్లాము. థర్మల్ కాస్ట్ పెరిగింది. ఆ విధంగా రేషనలైజేషన్ సమస్యలు వచ్చాయి. ఈ రోజు చూస్తే ఎ.పి లో హైడల్ అండ్ థర్మల్ 1998-99 లో 23.70 శాతం, 16.50 శాతంగా ఉంది. అదే మాదిరిగా కర్నాటకలో చూస్తే 60 శాతం హైడల్, 39 శాతం థర్మల్. మధ్యప్రదేశ్‌లో 13 శాతం హైడల్, 86 శాతం థర్మల్. మహారాష్ట్ర 6.50 హైడల్ 72 శాతం థర్మల్ . రాజస్థాన్ 16 శాతం హైడల్, 84 శాతం థర్మల్. వెస్ట్‌బెంగాల్ 2.30 హైడల్ , థర్మల్ 66.50 శాతం . ఇవన్నీ ఎందుకంటే ఎక్కడైతే థర్మల్ ఎక్కువ వాడకం ఉన్నదో అక్కడ కాస్ట్ ఎక్కువ ఉంది. అక్కడ ఇబ్బందులు వస్తున్నాయి. ఈ విధంగా ఓవర్ ఎ పీరియడ్ ఆఫ్ టైం హైడల్ అండ్ థర్మల్ ఇంబ్యాలెన్సెస్ ఉన్నాయి అని తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా రాష్ట్రాలకు రాష్ట్రాలకు డిఫరెన్సెస్ వస్తున్నాయి. అదే మాదిరిగా కేరళ చూస్తే 95.8 శాతం హైడల్, ఓన్లీ 3.60 శాతం థర్మల్. అంతే కాకుండా దీని వల్ల రాష్ట్రాలలో -----

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః స్టేట్ టు స్టేట్ ఎందుకు చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఎందుకు ప్రొవోక్ చేస్తున్నారు? ఒక వైపు స్టేట్ టు స్టేట్ డిఫరెన్సెస్ చూపిస్తున్నారు. ఇంకో వైపు కంపారిజన్ చూపిస్తున్నారు. ఇది ఎక్కడి న్యాయం?

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః స్టేట్ టు స్టేట్ ఎందుకు చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఎందుకు ప్రొవోక్ చేస్తున్నారు? ఒక వైపు స్టేట్ టు స్టేట్ డిఫరెన్సెస్ చూపిస్తున్నారు. ఇంకో వైపు కంపారిజన్ చూపిస్తున్నారు. ఇది ఎక్కడి న్యాయం?

(అధికారపక్షం నుండి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః వారిని ఏమైనా మాట్లాడనివ్వండి. మీరు గమ్మున ఉండండి. అధ్యక్షా, వారేమి మాట్లాడుతున్నారు? ఇది కూడా ప్రొవొకేషనా?

మేడమ్ స్పీకర్ః లెట్ హిమ్ కంప్లీట్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః కొంచెం ఓపికగా వినండి. ఏ ఏ రాష్ట్రాలలో రేట్లు ఎలా పెంచారో ఆ రేట్లు కూడ వస్తాయి. అందుకనే చెబుతున్నాను. అదే మాదిరిగా అగ్రికల్చర్, ఇండస్ట్రీస్ చూస్తే ఎ.పి లో అగ్రికల్చర్ 36 శాతం, 28 శాతం ఇండస్ట్రీస్. కర్నాటకలో 49 శాతం అగ్రికల్చర్, 69 శాతం ఇండస్ట్రీస్. ఎం .పి లో 39 – 19. మహారాష్ట్ర 32 – 33. వెస్ట్ బెంగాల్ 16 – 25 శాతం . కేరళలో 4 శాతం అగ్రికల్చర్, 35 శాతం ఇండస్ట్రీస్. ఈ విధంగా థర్మల్ హైడల్ మిక్స్ కాని, ఇండస్ట్రియల్ అండ్ అగ్రికల్చర్ కాని దీని వల్ల మనకు తక్కువ ఆదాయం వస్తున్నది. ఇలాంటి ఇబ్బందులు ఉన్నాయని కూడ మీకు తెలియజేసుకుంటున్నాను. అదే కాకుండా ఈ రోజు చూసినప్పుడు ---

డాక్టర్ జి. చిన్నారెడ్డిః ఎవరు తయారు చేశారు? హైటెక్ సిటీలో తయారయిందా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః రేట్లు ఇవన్నీ కూడ ఇంతకు ముందు చాలా మంది మాట్లాడుతూ చెప్పారు. దీని వల్ల మనం చూసినప్పుడు ఎ.పి లో హైడల్ అండ్ థర్మల్ మిక్స్ చూస్తే 1994-95 లో 34 – 66 శాతం ఉంటే 2000-2001 లో 18 – 82 వచ్చింది. హైడల్ మిక్స్ మీరు చూసినప్పుడు 34 శాతం 194-95 లో ఉంటే అది 18 శాతం తగ్గింది. అదే థర్మల్‌కు వచ్చి 66 నుంచి 82 శాతానికి పెరిగింది. దీని వల్ల కాస్ట్ కూడ బాగా పెరిగింది.

అదే మాదిరిగా ఈ రోజు అగ్రికల్చర్ విషయంలో కూడ నేను ఇంతకు ముందే సబ్సిడీస్ అవన్నీ చెప్పాను. అదే మాదిరిగా రెయిజింగ్ కాస్ట్ ఆఫ్ థర్మల్ పవర్ కూడ 28 శాతం కోల్ కాస్ట్, 18 శాతం రైల్వే ఛార్జెస్ కాని ఇవన్నీ గడచిన 5 సంవత్సరాలలో పెరిగాయని తెలియజేసుకుంటున్నాను. ఇది కాకుండా పర్ క్యాపిటా కన్జంప్షన్ ఇంతకు ముందే చెప్పాను. ఏ విధంగా పెరిగిందో ఆంధ్ర రాష్ట్రంలో మీరు చూశారని చెప్పి కూడ మీకు తెలియజేసుకుంటున్నాను.. అదే కాకుండా ఈ రోజు చూస్తే మొత్తం రెగ్యులేటరీ కమీషన్ ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ఏ విధంగా చేయాలి అనుకున్నప్పుడు మొత్తం రెవిన్యూ రిక్వైర్‌మెంట్ వచ్చి ఎ.పి.ఎస్.ఇ.బి ఇచ్చింది కాకుండా రు.8,366 కోట్లుగా డెఫిసిట్ వస్తుంది అనుకోవడం జరిగింది. రెవిన్యూ ఎట్ ప్రెజెంట్ టారిఫ్ రు.5,480 కోట్లు. అదే మాదిరిగా ఎస్టిమేటెడ్ డెఫిసిట్ వచ్చి రు. 2915 కోట్లు వస్తుంది అనుకోవడం జరిగింది. దీని పైన ఈ రోజు రాష్ట్రంలో చూస్తే ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ ఇన్‌టెల్ ఎఫిషియన్సీ క్రింద రు.500 కోట్లు. అదే మాదిరిగా ట్యారిఫ్ రివిజన్ క్రింద రు.792 కోట్లు అడిషనల్‌గా సబ్సిడీ ఇచ్చిన తరువాత. ఇవన్నీ చూసిన తరువాత గవర్నమెంట్ సబ్సిడీ రు.1626 కోట్లకు పెరిగింది. ఆ విధంగా మనం చూస్తే రు.1626 కోట్లు ఇక్కడ ఇవ్వడమే కాకుండా ఆన్ గోయింగ్ వర్క్స్ కాని డెట్ సర్వీసింగ్ కాని, ఇంటరెస్టు పేమెంట్ కాని రు.738 కోట్లు మేము ఇస్తున్నామని కూడ తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా ఈ రోజు రేట్లు అన్ని కూడ చాలా క్లియర్‌కట్‌గా మీకు అందరికీ తెలుసు. నేను ఎక్కువగా అక్కడికి పోవడం లేదు. ఒకసారి వేరే రాష్ట్రాలతో పోల్చి చూస్తే 0.50 యూనిట్స్‌కు 62 శాతం కన్స్యూమర్స్ ఉన్నారు. ఇందులో 52 లక్షల మంది జీరో నుంచి 50 యూనిట్ల వరకు వాడతారు. ఈ రేట్లు ఒకసారి చూస్తే ఎ.పి మొత్తం 135 పైసలు కాకుండా మినిమమ్ ఛార్జెస్ అన్ని కలుపుకుంటే 141 పైసలు 50 యూనిట్ల వరకు ఉంది కర్నాటకలో 16ం పైసలు, ఎం .పి లో 157 పైసలు, పంజాబ్ 156 పైసలు, యు.పి లో 239 పైసలు, రాజస్థాన్‌లో 210 పైసలు, ఒరిస్సాలో 165 పైసలు, గుజరాత్‌లో 252పైసలు, హర్యానాలో 235 పైసలు, వెస్ట్‌బెంగాల్‌లో 158 పైసలు, మహారాష్ట్రలో 200 పైసలు, అస్సాం 165 పైసలు ఉంది. ఈ రోజు ఎ.పి లో మనం అన్ని కలుపుకుని చూస్తే ఇది మనకంటే

ఎక్కువ ఇచ్చే రాష్ట్రాలు ఈనాడు ఉన్నాయి. ఈ విధంగా 62 శాతం 52 లక్షల మందికి వర్తిస్తుంది. మనం తక్కువగా ఉన్నామని మీకు తెలియజేసుకుంటున్నాను.

అదే మాదిరిగా 60 శాతం కన్స్యూమర్స్ ఎవరైతే ఉన్నారో 30 లక్షల మంది 37 యూనిట్స్ వాడుతున్నారు. వారికి ఒక్క పైసా కూడ పెరగలేదు. ఆ రు. 50 లే పే చేస్తున్నారు. 50 నుంచి 100 యూనిట్ల వరకు వాడే వారు 22 శాతం ఉన్నారు. ఇది కూడ చూస్తే ఎ.పి లో 221 పైసలు ఉంటే రాజస్థాన్‌లో 243 పైసలు, గుజరాత్‌లో 293 పైసలు, హర్యానాలో 270 పైసలు, మహారాష్ట్రలో 232 పైసలు ఉంది. ఆ విధంగా చూసినప్పుడు మనకు ఈ రోజు 18 లక్షల మంది ఉన్నారు. నాలుగు రాష్ట్రాలు మన పైన ఉన్నాయి. మనం తరువాత వచ్చాము.

అదే మాదిరిగా ఈ రోజు రాష్ట్రంలో 100 నుంచి 200 యూనిట్ల వరకు చూస్తే 11శాతం, 10 లక్షల మంది ఉన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో 261 పైసలు ఉంది. గుజరాత్‌లో 310 పైసలు ఉంది. హర్యానాలో 297 పైసలు ఉంది. మహారాష్ట్రలో 284 పైసలు ఉంది..

మ.12.40

అదే మాదిరిగా ఈ రోజు 200 నుంచి 300 యూనిట్ల వరకు వాడకం 3 శాతం ఉన్నది. మూడు లక్షల మంది అలా వాడుకుంటున్న వారు వున్నారు. ఈ రోజు గుజరాత్‌లో రు. 3-70 పైసలు వున్నది.

( ప్రతి పక్షం నుంచి అంతరాయం)

ఇది సభా సాంప్రదాయం కాదు. నేను ఆ ఫిగర్స్ అందరి ముందు పెడుతున్నాను. ఇది ఓపన్ డాక్యుమెంట్. నేను అందరికి ఇస్తాను. కావాలంటే వెరిఫై చేసుకోండి.

డా. పి. శంకరరావు:- రేట్ల విషయం చెబుతారని ప్రజలందరు ఆతురతతో వున్నారు. దాని విషయం చెప్పమనండి .

శ్రీ ఎన్. నరసింహయ్య:- వాస్తవాలు చెప్పమనండి. తక్కువ వున్న రాష్ట్రాల విషయం చెప్పమనండి.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి:- మనకంటే తక్కువ వున్న రాష్ట్రాల విషయం చెప్పమనండి.

మేడమ్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారి రిప్లయ్ పూర్తి కానియ్యండి. తరువాత క్లారిఫికేషన్స్ అడగవచ్చు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వారు ఇచ్చిన సమాచారం అంతా నేను ఎంతో ఓపికగా విన్నాను. మరి నేను చెప్పేది కూడా వినమనండి. తరువాత క్లారిఫికేషన్స్‌కు తమరు అనుమతి ఇచ్చారు. నేను ఇప్పుడు ఆన్సర్ చేస్తున్నాను.

డా. పి. శంకరరావు:- ఈ కథ అంతా విన్నాము. ఇప్పుడు ప్రజలు దీనిని వినడానికి తయారుగా లేరు.

(ప్రతిపక్షం నుంచి అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఇది సభా సాంప్రదాయం కాదు. ఎప్పుడయినా ఒక పద్ధతి అనేది వుంటుంది. ఇలా చేయడం మంచిది కాదు.

శ్రీ డి. నాగేందర్:- తక్కువ రాష్ట్రాలు కంపేర్ చేసి చెబితే బాగుంటుంది.

మేడమ్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారి జవాబు అయిన తరువాత క్లారిఫికేషన్స్ అడగడానికి సమయం ఇస్తాను. అప్పుడు అడగండి.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి:- మాకు మైక్ ఇవ్వండి .

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నేను పూర్తి చేసిన తరువాత మాట్లాడమనండి.

మేడం స్పీకర్:- దివాకరరెడ్డిగారు మీకు సమయం ఇస్తాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- ఇదేమిటమ్మా. సభ్యుల హక్కులను పరిరక్షించడానికి తమరు వుండి కూడా మైకు ఇవ్వరు.

మేడమ్ స్పీకర్:- వారు రిప్లయ్ పూర్తి చేయవలసిన అవసరం వున్నదా, లేదా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఈ విధంగా ఒత్తిడి తీసుకురావడం మంచిది కాదు. నేను వారు చెప్పినదంతా విన్నాను. నేను చెప్పేనది కూడా విన్న తరువాత ఫిగర్స్ ఇస్తాను . కావాలంటే కంపేర్ చేసుకోమనండి. ఇంత అన్‌రూల్డ్‌గా అసెంబ్లీలో నడుచుకోవడం అనేది పద్ధతి కాదు.

(ప్రతిపక్షం నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారి సమాధానం కానియ్యండి. నేను ఇప్పుడు ఎవ్వరిని మాట్లాడడానికి ఎలౌ చేయను. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు::- ఇదే గాకుండా 400 యూనిట్లు వాడకంలో మనకంటే కూడా గుజరాత్ ఎక్కువ వున్నది . అదే మాదిరిగా 400 లేదా 500 యూనిట్లు వాడే దానిలో మనం 1 శాతంలో వున్నాము.ఇందులో కూడా మనకంటే కూడా గుజరాత్ కానీ వెస్ట్ బెంగాల్ కానీ ఎక్కువగా వున్నవి.

( ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులందరు వారి స్థానాలను వదలి పోడియం దగ్గరకు వచ్చారు. ''వుయ్ డిమాండ్ రోల్ బ్యాక్ అని నినాదాలు'')

మేడమ్ స్పీకర్:- ఇది సాంప్రదాయం కాదు. ఉదయం నుంచీ ఇదే జరుగుతున్నది. నేను వారు ఎప్పుడు అడిగినా అవకాశం ఇస్తున్నాను. వారి రిప్లయ్ పూర్తి కానివ్వండి.

( ''ప్రతిపక్ష పార్టీకి అవకాశం ఇవ్వాలి''. '' మా గొంతులు నొక్కవద్దు'', '' ప్రజాస్వామ్యాన్ని కాపాడండి'', '' వుయ్ డిమాండ్ రోల్ బ్యాక్'' అని పోడియం వద్ద వున్న కాంగ్రెస్ పార్టీ సభ్యుల నించి నినాదాలు )

మేడమ్ స్పీకర్:- చా లా సార్లు అవకాశం ఇచ్చాను. ముఖ్యమంత్రిగారిని పూర్తి చేయనియ్యండి. వారు పూర్తి చేసిన తరువాత మీకు క్లారిఫికేషన్స్‌కు సమయం ఇస్తాను.

(పోడియం దగ్గర వున్న గౌరవ ప్రతిపక్ష సభ్యులు తమ చేతిలోని కాగితాలు చింపి గాలిలోకి విసిరివెయ్యడం జరిగింది)

(''పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉప సంహరించుకోవాలి''. ''వుయ్ డిమాండ్ రోల్ బ్యాక్'. ''ప్రతిపక్షాల గొంతులు నొక్కవద్దు. అవాస్తవాలు చెప్పవద్దు'' అనే నినాదాలు)

ముఖ్యమంత్రిగారి రిప్లయ్ పూర్తి కానియ్యండి. క్లారిఫికేషన్స్‌కు సమయం ఇస్తాను.

మ.12. 50

ముఖ్యమంత్రి గారిని రిప్లయ్ యివ్వనీయండి .

( కంటిన్యుయస్ ఇంటరప్షన్స్ )

లెట్ హిం కంప్లీట్ హిజ్ రిప్లయ్ .

( ''వుయ్ వాంట్ రోల్ బ్యాక్'' అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

ఈ రకంగా మధ్యలో యింటరప్ట్ చేయడం భావ్యం కాదు . ముఖ్యమంత్రి గారి రిప్లయ్ అయిన తరువాత అవకాశం యిస్తాను . లెట్ హిం కంప్లీట్ హిజ్ రిప్లయ్ . తరువాత క్లారిఫికేషన్స్ అడుగవచ్చు .

( ఇంటరప్షన్స్ )

సభ్యుల హక్కులను కాపాడడానికే వున్నాను . ముందు ముఖ్యమంత్రి గారి రిప్లయ్ పూర్తి కానీయండి .

( కాంగ్రెస్ సభ్యులు పోడియంలో మెట్ల మీద , క్రింద కూర్చున్నారు )

('' వుయ్ వాంట్ రోల్ బ్యాక్' , ''పెరిగిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి'' అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

SRI Y.RAMAKRISHNUDU: Madam Speaker, through you I would like to appeal to the Leader of the Opposition to ask his members to resume their seats. పవర్ విషయంలో మూడవ రోజు డిస్కషన్ జరుగుతోంది. చిట్టచివరగా ముఖ్యమంత్రిగారు రిప్లయ్ యిస్తారు. రిప్లయ్ తరువాత క్లారిఫికేషన్స్, డిమాండ్స్ వుంటాయి అధ్యక్షా . అంతే తప్ప

రిప్లయ్ మధ్యలో లేచి క్లారిఫికేషన్స్ అడగడం, డిమాండ్ చేయడం మంచి పద్ధతి కాదు . రిప్లయ్ అయి న తరువాత డిమాండ్స్ అడగమనండి . అన్నిటికి సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది . Therefore, I appeal to the Leader of the main opposition to ask his members to resume their seats.

మేడం స్పీకర్ : ప్లీజ్, ప్లీజ్, దయచేసి కూర్చోండి .

డా. వై. యస్ . రాజశేఖర రెడ్డి: లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగారు చాలా బాగా మాట్లాడారు . చాలా హుందాగానే మాట్లాడారు. ప్రొవొకేషన్ ఎక్కడ వచ్చిందంటే ఛీఫ్ మినిష్టర్ గారు మాట్లాడినప్పుడు తప్పుడు సమాచారం సభకు యిస్తున్నారు. సత్యదూరమైన విషయాలు చెబుతున్నారు. వంద యూనిట్స్ విద్యుచ్ఛక్తికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో 215 పైసలు వుంటే (యూనిట్‌కు ), కేరళ, పంజాబ్, పశ్చిమబెంగాల్, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, పంజాబ్ మొదలైన రాష్ట్రాలలో మన కంటే తక్కువ వుంది . ఒక్క హర్యానాలో మటుకు మనకంటే ఎక్కువవుంది . మిగిలిన పన్నెండు రాష్ట్రాలలో , మన రాష్ట్రం కంటే పెద్ద రాష్ట్రాలు అయినప్పటికీ అక్కడ తక్కువ రేటు వుంది . 300, 400 యూనిట్స్ విషయంలో అవసరమైతే తప్పుడు సమాచారం అయినా హౌస్‌కు యిచ్చి ఏదో ఒకవిధంగా పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించకుండా వుండడం కోసం, జస్టిఫికేషన్ చేయడం కోసం వారు ప్రయత్నిస్తున్నారు . ఇది తప్పు . కాబట్టి ఒక్క మాటలో పెరిగిన విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తారో లేదో చెప్పమనండి . మన రాష్ట్రానికి సంబంధించి వెనక్కి తీసుకుంటారా , లేదా? ప్రజలకు యిచ్చిన వాగ్దానం నిలబెట్టుకుంటారా , లేదా? ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ బిల్ పాస్ అయినప్పుడు యిచ్చిన మాట, బడ్జెట్ స్పీచ్‌లో యిచ్చిన మాట నిలబెట్టుకుంటారా, లేదా? ఆమేరకు చెప్పమని చెప్పండి . పెంచిన విద్యుత్ ఛార్జీల తగ్గుదల కోసం ఎనిమిది కోట్ల ఆంధ్ర ప్రజలు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు . కొంచెం ఆలస్యం చేసినా, ఒక్క నిముషంలో గుండే ఆగిపోయే ప్రమాదం వుంది . ఎన్నో ఆత్మహత్యలు జరుగుతున్నాయి . కనబడడం లేదా? దయచేసి ఆ మేరకు చెప్పమని చెప్పండి. ఆత్మహత్యలను గురించి కంపేర్ చేయమనండి . ఇతర రాష్ట్రాలలో ఎన్ని జరిగాయి, ఇక్కడ ఎన్ని జరిగాయనేది చెప్పమనండి .

( కాంగ్రెస్ సభ్యుల నుండి 'షేమ్, షేమ్' అనే మాటలు)

వ్యవసాయదారులు ఎన్నెన్నో రకాల యిబ్బందులు పడుతున్నారు.. ఈ రాష్ట్రానికి సంబంధించిన వ్యవసాయదారుల యిబ్బందులను గురించి చెప్పమనండి . గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఎలా ఛిన్నాభిన్నం అయిందో చెప్పమనండి . ఏదో ఒక తప్పుడు సమాచారం యిచ్చి అయినా తన ఆర్గ్యూమెంట్స్ జస్టిఫై చేసుకోవడానికి వారు ప్రయత్నిస్తున్నారు తప్ప మరొకటి కాదు . రోల్ బ్యాక్ చేసుకోవడానికి విల్లింగ్‌గా వున్నారో, లేదో ఒక్కమాటలో చెప్పమనండి .

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: ఈరోజు ఈ ప్రక్క బెంచెస్ వారు ఎలావున్నారో, వారు ఎలా వున్నారో ప్రజలు వాచ్ చేస్తున్నారు .

(ఇంటరప్షన్స్ )

ప్రతిపక్ష నాయకుడు ఒక మాట అన్నాడు అధ్యక్షా . రోల్ బ్యాక్ చేస్తారా, లేదా ఒక్క మాటలో చెప్పమని వారన్నారు . మొదటి రోజు మాట్లాడినప్పుడే ఒక్క మాట చెప్పి కూర్చొనివుంటే బాగుండేది . ఆరోజు రెండున్నర గంటల సేపు ఉపన్యాసం యిచ్చారు . ఎన్నో విషయాలు చెప్పారు . ఈ రోజు మీరు భయపడిపోతున్నారు. నేను వాస్తవాలు చెబుతూ వుంటే, వాస్తవాలు ప్రజలకు పోతాయనే భయంతో మీరు లేచి ఆందోళన చేస్తున్నారు. భయపడి, అడ్డంపడిపోయి, రౌడీయిజంతో మాట్లాడుతున్నారు .

ఇంత రౌడీయిజం చేయడం, బ్లాక్ మెయిల్ చేయడం కరెక్టు కాదు . ప్రజలు వాచ్ చేస్తున్నారు. నేను ప్రతిపక్ష నాయకునికి అప్పీలు చేస్తున్నాను . నా తరఫున తప్పు వుంటే తరువాత రెయిజ్ చేయండి . ఎన్ని గంటలయినా నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నాను . కానీ కావాలని అడ్డం పడి, మజిల్ పవర్ ఉపయోగించి చేయాలంటే ప్రజలు క్షమించరు . నేను ఓపిగ్గా అపీల్ చేస్తున్నాను. డెమోక్రాటిక్‌గా వ్యవహరించి ప్రజాస్వామ్యం నిలబెట్టుకోవాలి . ఆ రకంగా ప్రజాస్వామ్య యుతంగా నడుపుకోవడం కోసం అపోజిషన్ పార్టీ లీడర్‌ను, మిగిలిన ఫ్లోర్ లీడర్స్‌ను సహకరించవలసిందిగా కోరుతున్నాను.

( ఇంటరప్షన్స్ )

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: నిన్నజరిగిన బిఎసి మీటింగ్‌లో ఒక నిర్ణయం తీసుకున్నాము . ముఖ్యమంత్రి గారు రిప్లయ్ యివ్వాలని అనుకున్నాము .

మ.1.00

ఈ ఎలక్ట్రిసిటీ ఛార్జీల విషయంలో ప్రజలందరూ కూడా ఆందోళన చేస్తున్నారు, ఆతృతతో ఉన్నారని అందరమూ మాట్లాడేము. కాబట్టి ముఖ్యమంత్రిగారు చెప్పేక, క్లారిఫికేషన్సు, డీటెయిల్సు అన్నీ కూడా అడగటానికి అవకాశం ఉంది. కాని ముందుగానే, బయట మాట్లాడుకుని, ఏది ఏమయినప్పటికీ ఈ హౌసును నడవనీయవద్దు, స్టాల్ చేయాలని ముందుగానే నిర్ణయం తీసుకుని, స్టాల్ చేయడం -- దీనిని మేము హర్షించలేకపోతున్నాం . కాంగ్రెస్ పార్టీ పెద్ద పార్టీ, ఇంతకు ముందు అధికారంలో వారున్నారు. హౌసు నడుపుకునే పద్ధతి ఒకటి ఉంది. ఆ పద్ధతి ప్రకారం పోవాలి గాని, హౌసును స్టాల్ చేయడం ఒకటే మార్గం కాదని, రాజశేఖరరెడ్డి గారికి మరొకసారి మనవి చేస్తూ, వారి సభ్యులను వెనక్కి పిలుచుకుని, మొత్తం ముఖ్యమంత్రి గారిసమాధానం కోసం వెయిట్ చేయాలని మనవిచేస్తున్నాను. మేము కూడా ధరల గురించి అడుగుతున్నాం . ఈ పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలు, ఎక్కువగా ఉన్నాయని, తగ్గించాలని మా పార్టీ తరఫున కూడా చెప్పాము, సజెషన్సు ఇచ్చాము. మేము అడిగినదానికి ముఖ్యమంత్రిగారిని సమాధానం చెప్పనీయకుండా ఈ విధంగా హౌసును స్టాల్ చేయడం సరైనది కాదు. కాబట్టి ఇక్కడ ఉండే సభ్యులకు, ముఖ్యంగా ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డి గారికి నేను విన్నవించేది, సభ్యులను వెనక్కి పిలిపించుకుని, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పేక మనకుండే పద్ధతుల్లో ఇన్‌ఫర్‌మేషన్ అడగడం గాని, ఎక్స్‌ప్లనేషన్ అడగడం గాని చేసి, తర్వాత ప్రొటెస్టు చేసే పద్ధతులున్నాయి, చేయవచ్చు గాని, ఇలా హౌసును స్టాల్ చేయడం పద్ధతి కాదు. ప్రొద్దున్న కూడా చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఏడు కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు, ఏడువేల కోట్ల రూపాయల బడ్జెటు ఉంది. దీని మీద బిజినెస్ 6 రోజులలో పూర్తి చేసుకోవాలి. ఈరోజు మనం స్టార్టు చేస్తేనే పూర్తి చేసుకోవడం సాధ్యమవుతుంది. కాబట్టి మీ సభ్యులను వెనక్కి పిలిపించుకుని, సభను హుందాగా నడుపుకునేలా మా పార్టీ తరఫున ఇంతకు ముందు అనేకసార్లు చెప్పాం . ఈ హౌసును నడుపుకోడానికి కోడ్ ఆఫ్ కాండక్టు ఉంది. దాని ప్రకారం వెల్‌లో కూర్చోవడం, పోడియం దగ్గరకు పోవడం వంటివి ఎథిక్సుకు విరుద్ధం కాబట్టి, మీరు అధికారంలో ఉండే రాష్ట్రాలలో అసెంబ్లీలలో ...

( కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

ఇలా అరిస్తే లాభం లేదు. దేనికైనా ఒక పద్ధతుంది. ధరలు తగ్గించాలని మేమూ అడుగుతున్నాము. కాని, ఇది సరైన పద్ధతి కాదు. ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డి గారికి చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారు చెప్పేక మనం చేసే ప్రొటెస్టు మనం చేద్దాం . వారేం చెబుతారో చివరి వరకూ విందాం . ముఖ్యమంత్రి గారు తప్పుడు సమాచారం ఇస్తున్నారన్నారు. తప్పుడు సమాచారం ఇస్తే

కమిటీ వేయించమని, సరైనది కాదని చెప్పి, వేరే ఫార్మ్‌లో అడగడానికి అవకాశం ఉంది. హౌసును హుందాగా నడపడానికి వారు సహకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

('' ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం '' అంటూ కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యుల నుండి నినాదాలు )

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, బీజేపీ సభ్యులు ఇంద్రసేనారెడ్డి గారు మాకు విచక్షణ గురించి చాలా చక్కగా చెప్పారు. మొన్న బాల్ థాకరే గారు అరెస్టు అయినపుడు మహారాష్ట్ర శాసనసభలో బీజేపీ సభ్యులు, శివసేన సభ్యులు శాసనసభలో కుర్చీలు, బల్లలు, స్పీకరు ఛెయిర్ కూడా ఎత్తిపడేసి, కొట్టుకున్న సంఘటన జరిగి నెల రోజులు కూడా కాలేదు. ఈ సంఘటన మరచిపోయి బీజేపీ సభ్యులు ఇంద్రసేనారెడ్డి గారు మాట్లాడుతున్నారు. మహారాష్ట్రలో ఒక రూలు, ఆంధ్రప్రదేశ్‌లో ఒక రూలూనా అని అడుగుతున్నాను. కాంగ్రెసు పార్టీకి సంబంధించనవారు మాటాడారు, మేము మాట్లాడలేదని అంటే తప్పు. మేమూ మాట్లాడేము, వారు కూడా 5 గంటలు మాట్లాడేరు. తెలుగుదేశం సభ్యులు కూడా 3 గంటలు మాట్లాడేరు. 3 గంటలు ముఖ్యమంత్రిగారు మాట్లాడేరు. ధరల తగ్గించవలసిన అవసరం గురించి, రాష్ట్రప్రజల ఇబ్బందుల గురించి చెప్పడానికి మా ప్రయత్నం మేము చేస్తూవుంటే ఆయన గారు ఆ విధంగా రేట్సు పెంచవలసిన అవసరం ఏమొచ్చిందో చెబుతూ, అవసరమైతే తప్పుడు లెక్కలు కూడా చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. రేట్సు పెంచడానికి నిర్ణయించుకున్నారా? కాదూ కూడదూ అంటున్నారా చెప్పండి. ఏదో విధంగా భాష్యం, సంజాయిషీ చెప్పుకుంటున్నారా? పెరుగుతున్న ఛార్జీలు తగ్గించబోమని చెబుతున్నారా? చెప్పమనండి. తగ్గిస్తారా లేదా చెప్పండి.

('' ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం '' అంటూ కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యుల నుండి నినాదాలు )

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఈ చర్చ మీద చాలాసార్లు స్పష్టంగా చెప్పాను. ఏ పరిస్థితులలో పెంచవలసి వచ్చిందో, వేరే రాష్ట్రాలలో ఏ విధంగా ఉన్నాయో, మన ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో మొత్తం అన్నీ చెప్పేక అడిగితే బాగుంటుంది. ఫిగర్సు తప్పు అంటున్నారు. ఒక్క విషయం . అవసరమైతే ఈరోజు ఈ రోజు అసెంబ్లీ సమావేశాలు వాయిదా వేసి, అందరు ఎమ్మెల్యేలు ఐదారు రాష్ట్రాలు తిరగండి. అవాస్తవాలు అయితే మళ్లీ రండి, ఇక్కడే మాట్లాడుకుందాము. ఈరోజు మీ భయం ఏమిటంటే, వాస్తవాలు బయటకు వస్తే ప్రజలు నమ్మరనే భయంతో, అడుగడుగునా అడ్డుపడుతున్నారు. ప్రతివారూ ప్రతిపక్షనాయకులకు అపీల్ చేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిగా, మీరు మాట్లాడినపుడు తెలుగుదేశం పక్షం వారు కూర్చున్నారు. మీరిపుడు ఒక నూతన సాంప్రదాయాన్ని క్రియేట్ చేస్తున్నారు. పోడియం వద్ద వారి సభ్యులు కూర్చున్నపుడు ప్రతిపక్ష నాయకులు మాట్లాడటం ఫస్టు టైం చరిత్రలో జరుగుతోంది . కావాలని ఒక ఇన్‌డిసిప్లిన్‌ను క్రియేట్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. అందుకు తెలుగుదేశం ప్రభుత్వం సిద్ధంగా లేదు. సభ్యులను కంట్రోల్‌లోనూ, క్రమశిక్షణలోనూ పెట్టుకుని సభను హుందాగా నడుపుకుందామని ప్రతి పక్షనాయకులను కోరుతున్నాను. ఫిగర్సు తప్పయితే కౌంటర్ చేయండి. ఎన్ని గంటలయినా సమాధాం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. నేను చెప్పిన ఫిగర్సుకి స్టాండు అవుతున్నానని తెలియజేసుకుంటున్నాను.

MADAM SPEAKER: I request the members please to resume their seats.

{Interruptions}

I don't allow anybody.

శ్రీ ఎన్ . నరసింహయ్య :- గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పుడే వాయిదా వేయమంటున్నారు సభని. 80 రోజుల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు ఆందోళన చేస్తున్నారు. రెండు వేల మంది లాఠీ ఛార్జీలకు గురయ్యారు. 105 లాఠీ ఛార్జీలు చేశారు. మమ్మల్ని రక్షించమని వెంటపడుతూ ఉంటే ఇదే చెబుతున్నారు. పక్కవాడు తొడ కోసుకుంటూంటే, మెడ కోసుకోమంటున్నారు. ప్రజలు క్షమించరు.

మ . 1 10

అందుకోసమని ముఖ్యమంత్రి గారితో మనవి చేసేది ఏమటంటే, లక్షలాదిమంది వద్దు అంటున్నారు . కావాలంటే పేపర్లు చూడండి . ఎలక్ట్రిసిటీ వారి లెక్కల ప్రకారం ఎంతమందికి ప్రయోజనం కలుగుతుందో చెప్పండి .

మేడం స్పీకర్ : సభ ఆర్డరులో లేనందున మీరేదయినా సూచనలు ఇస్తారని భావిస్తే మీరు స్పీచెస్ ఇస్తే ఎలా ? సభ ఆర్డరులో పెట్టడానికి మీరంతా సహకరించాలి . సభను ఆర్డరులో పెట్టడానికి మీ సలహాలు సూచనలు ఇవ్వాలి .

( ప్రతిపక్ష సభ్యులంతా రోల్‌బ్యాక్ చేయాలని నినాదాలు చేయసాగారు )

I request all of you to resume your seats. దయచేసి సభ్యులంతా తమ స్థానాలలో కూర్చోవలసిందిగా కోరుతున్నాను . రాజశేఖర రెడ్డిగారూ, దయచేసి మీ సభ్యులను తమ స్థానాలలో కూర్చోమనండి .

శ్రీ వై. రామకృష్ణుడు : గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడే ముందు వారి సభ్యులను సీట్లలో కూర్చోమని చెబితే సందర్భంగా వుంటుంది . కనీసం ఈ సంప్రదాయమయినా పాటిస్తే బాగుంటుంది .
వారి సభ్యులు వెల్‌లో వుండగా వారు సీట్లలో కూర్చొని మాట్లాడడం సమంజసం కాదు .

మేడం స్పీకర్ : సభను ఆర్డర్‌లోపెట్టడానికి నోముల నర్సింహయ్య గారికి, ఇంద్రసేనా రెడ్డి గారికి అవకాశం ఇవ్వడం జరిగింది . సభ ఆర్డర్‌లో రావడానికి వారి సభ్యులు వారి స్థానాలలో కూర్చోమని వారు చెప్పడంలేదు . సభ ఆర్డరులో వుండాలి . సభ్యులను వారి వారి స్థానాలలో కూర్చోవలసిందిగా కోరుతున్నాము.

( ప్రతిపక్ష స్యలు రోల్‌బ్యాక్ చేయాలని నినాదాలు చేయసాగారు )

I once again request all of you to resume your respective seats. గౌరవసభ్యులు తమ స్థానాలలో కూర్చోవలసిందిగా కోరుతున్నాము .

SRI ASADUDDIN OWAISI ; Madam Speaker, what is happening over here ? Ultimately, where we are going ? Please adjourn the House and sort out this matter in your chamber.

మేడం స్పీకర్ : దయచేసి సభ్యులు తమ తమ స్థానాలలో కూర్చోవలసిందిగా కోరుతున్నాము . దయచేసి కూర్చోండి .

SRI Y. RAMAKRISHNUDU : Madam, through you, I once again appeal to the Hon'ble Members who are sitting in the well to leave the same and resume their respective seats. They are aware of the fact that we have to transact lot of business. Moreover, we have to start our Budget Debate which will continue for 6 days. పోయినసారి బిఏసిలో కూడా గౌరవసభ్యులు రాజశేఖర రెడ్డిగారు చెప్పారు ట్రేడిషనల్‌గా, ఫార్మల్‌గా బడ్జెట్‌మిద స్పీచ్ ప్రారంభించాలని చెప్పారు . అంతా ఇంకొక విషయం కూడా గమనించాల్సిన అవసరం ఉంది . గత శాసనసభ లో జనార్ధన రెడ్డిగారి నాయకత్వంలో ఇలాగే చేసి ఎలక్షన్‌లో చాలామంది గెలవలేదు. . కనీసం అదయినా గుర్తు పెట్టుకోవడంలేదు.. రాజశేఖర రెడ్డిగారి నాయకత్వాన్ని ప్రజలు వాచ్ చేస్తున్నారు . మనం సంప్రదాయాల ప్రకారం పోతే ప్రజలు అప్రిషియేట్ చేస్తారు . లేకపోతే ప్రజల ఆగ్రహానికి బలవ్వాల్సి వస్తుంది .

మేడం స్పీకర్ : దయచేసి మీ మీ స్థానాలలో కూర్చోండి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఒవైసీగారు అపీల్ చేశారు సభ లో ఏమి జరుగుతుందనేది అందరూ గమనిస్తున్నారు నాగేందర్‌గారు చాలా ఉత్సాహంగా వున్నారు ఈ హౌ స్ ఎడ్జర్న్ కావాలని వారు కోరుకొంటున్నారు . నిన్న 3 గంటలు హౌస్‌ను స్టాల్ చేయడం జరిగింది ఈరోజు నాలుగు గంటలు చేశారు కోపరేట్ చేస్తే ఇంతవరకు సమాధానం కూడా ఇచ్చేవాడిని . దాని తరువాత క్లారిఫికేషన్లు అడిగితే సమాధానం ఇచ్చేవాడిని . ఇది కాక హౌస్‌ను స్టాల్ చేయాలనే ఏకైక లక్ష్యంతో ఈ విధంగా చేయడం పద్ధతి కాదు . ఇదం తా చూస్తే వీరికి సమస్యపైన శ్రద్ధ లేదు, ఇంటరెస్ట్ లేదు అనేది తెలుస్తోంది నాలుగు రోజులనుండి ఎంతమంది ఇక్కడ వున్నారో చూస్తే అర్థం అవుతోంది లీడర్ ఆఫ్ ది హౌస్‌ను సమాధానం ఇవ్వనివ్వండి . మీరు ప్రశ్నలు అడగండి . ప్రజలు అర్థం చేసుకొంటారు . ప్రజలు ఏ నిర్ణయానికి వస్తారో వారికే వదులుదాము.. అసెంబీలో బ్యాడ్ సంప్రదాయాన్ని, ఎప్పుడూ లేని సంప్రదాయాన్ని క్రియేట్ చేసి ఏ అసెంబ్లీలో జరగనివిధంగా , ఎందుకుకు పెంచవలసివచ్చిందో రీజన్స్ చెప్పినా ఎవరూ వినే పరిస్థితి లేదు .

మ.1.30

శ్రీ వై. రామకృష్ణుడు : ఒకే ఒక్క పాయింట్ పట్టుకొని ఇలా చేయడం సబబు కాదు. అయినా కూడా గౌరవనీయులైన శాసనసభ్యులందరినీ తమ తమ స్థానాలను చేరుకోవలసిందిగా కోరుతున్నాను.

: అంతరాయం :

( శ్రీ ఎన్. రఘువీరారెడి వెల్‌లో కూర్చొని '' మాది ఓన్లీ సింగిల్ పాయింటే. ప్రధాన ప్రతిపక్షంగా అడగవలసిన భాద్యత మాకు'' ఉందిఅని అనసాగరు:

: అంతరాయం :

మేడం స్పీకర్: ముఖ్యమంత్రిగారి రిప్లయి అయిన తరువాత మీరు క్లారిఫికేషన్ అడగాలి. దయచేసి ఛైర్‌తో కోఆపరేట్ చేయండి. దయచేసి అందరూ మీ మీ స్థానాలలో కూర్చోండి.

: అంతరాయం :

శ్రీ వై. రామకృష్ణుడు ః  అక్కడుండే గౌరవ సభ్యులందరినీ మరొక్కసారి రిక్వెస్ట్ చేస్తున్నాను.  వారంతా వారి సీట్లలో కూర్చున్న తరువాత రిప్లయి అవుతుంది.  ఆ తరువాత వారికి కావలసిన డిమాండ్ చేయమనండి.
We have no objection to continue the reply even for two or three hours.  We are prepared to sit till the reply is completed and clarifications sought. రిప్లయి పూర్తి అయిన తరువాత క్లారిఫికేషన్ అడగమనండి. చెబుతారు.

(" తమరు డైరెక్షన్ ఇవ్వండి, రోల్ బ్యాక్ అవ్వమనండి"అని వెల్ వద్దనున్న కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులంతా అనసాగారు ః

మేడం స్పీకర్ః  ముఖ్యమంత్రిగారి రిప్లయి పూర్తి అయిన తరువాత క్లారిఫికేషన్స్ అడగండి. తప్పకుండా చెబుతారు. Please resume your seats. Let him give his reply.

ః వెల్, పోడియం వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులందరూ రోల్ బ్యాక్ చేస్తారా లేదా చెప్పమనండి అని అనసాగారుః

దయచేసి మీరందరూ మీ మీ స్థానాలలో కూర్చోండి. క్లారిఫికేషన్స్ అడగవచ్చు.  కాని ముందు రిప్లయి వచ్చిన తరువాత అడగండి.  మీ మీ సీట్లకు వెళ్లండి.  ముఖ్యమంత్రిగారి రిప్లయి పూర్తి అయిన తరువాత మీరు క్లారిఫికేషన్స్ అడగండి.  మీకు అవకాశం ఇస్తాను.  మీ మీ స్థానాలకు వెళ్లండి...

( INTERRUPTIONS )

SRI ASADUDDIN OWAISI: Madam Speaker,  It has been a parliamentary practice which is even now followed in the Loksabha where in this type of situations arise the House will be adjourned and all the Floor Leaders will be called to resolve the issue. I am sure, my learned good friend can also quote from Kaul and Shakdhar. It is a healthy practice. Kindly adjourn the House and call the leaders of all parties.

( INTERRUPTIONS )

Kindly look into the matter and adjourn the House.

MADAM SPEAKER: Let the Chief Minister finish his reply.

( INTERRUPTIONS )

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, where are we going? And in which direction we are going?  The people are watching us. Kindly look into the matter and adjourn the House.

( at this juncture, the Hon'ble Members standing in the well of the House shouted slogans " We want roll back ". )

MADAM SPEAKER: I am requesting the Members to resume their seats and allow the Chief Minister to continue his reply.

(REPEATED INTERRUPTIONS )

The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e., 17th August, 2000.

(Then the House adjourned at 1.37 p.m., to meet again at 8.30 a.m., on 17th August, 2000. )